# విషయ సూచిక

1. సృష్టి (Creation)

2. పాపములో పడిపోవుట (The Fall into sin)

3. కయీను మరియు హెబెలు

4. నోవహు

5. అబ్రహామునకు పిలుపు

6. ఇస్సాకు జననము

7. అబ్రహాము యొక్క విశ్వాసము పరీక్షింపబడుట

8. యాకోబు మరియు ఏశావు వాగ్ధానము మరియు నిబంధన

9. యేసేపు ఐగుప్తునకు అమ్మబడుట

10. యేసేపు తన సోదరులకు బయలు పరచుకొనుట

11. మోషేకు పిలుపు

12. ఐగుప్తు నుండి నిర్గమనము

13. ఎర్ర సముద్రమును దాటుట

14. పది ఆజ్ఞలు - బంగారు దూడ.

# 1. సృష్టి

## ఆది 1, 2 : 1 - 3, 7, 18, 21-25

1) ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను.

2) భూమి నిరాకారముగాను శూన్యముగాను ఉండెను చీకటి అగాధ జలము పైన కమ్మియుండెను. దేవుని ఆత్మ జలములపైన అల్లాడు చుండెను.

3) దేవుడు - వెలుగు కమ్మని పలుకగా వెలుగు కలిగెను!

4) వెలుగు మంచిదైనట్టు దేవుడు చూచెను, దేవుడు వెలుగును చీకటిని వేరుపరచెను!

5) దేవుడు వెలుగునకు పగలనియు చీకటికి రాత్రి అనియు పేరు పెట్టెను. అస్తమయమును ఉదయమును కలుగగా ఒక దినమాయెను.

6) మరియు దేవుడు-జలముల మధ్య నొక విశాలము కలిగి ఆ జలములను ఈ జలములను వేరు పరచునుగాకని పలికెను!

7) దేవుడు ఆ విశాలము చేసి విశాలము క్రింది జలములను విశాలము మీది జలములను వేరుపరపగా ప్రకారమాయెను.

8) దేవుడు ఆ విశాలమునకు ఆకాశమని పేరు పెట్టెను అస్తమయమును ఉదయమును కలుగగా రెండవ దినమాయెను.

9) దేవుడు ఆకాశము క్రిందనున్న జలము ఒకచోటనే కూర్చబడి ఆరిన నేల కనబడును గాకని పలుకగా ఆ ప్రకారమాయెను.

10) దేవుడు ఆరిన నేలకు భూమి అని పేరు పెట్టెను, జలరాశికి ఆయన సముద్రములని పేరు పెట్టెను, అది మంచిదని దేవుడు చూచెను.

11) దేవుడు -గడ్డిని విత్తనములిచ్చు చెట్లను భూమి మీద తమ తమ జాతి ప్రకారము తమలో విత్తనములు గల ఫలమిచ్చు ఫల వృక్షములను భూమి మొలిపించుగాకని పలుకగా ఆ ప్రకారమాయెను.

12) భూమి గడ్డిని తమతమత జాతి ప్రకారము తమలో విత్తనములు గల ఫల వృక్షములను మొలిపింపగా అది మంచిదని దేవుడు చూచెను.

13) అస్తమయమును ఉదయమును కలుగగా మూడవ దినమాయెను.

14) దేవుడు - పగటిని రాత్రిని వేరుపరచునట్లు ఆకాశవిశాలమందు జ్యోతులు కలుగును గాకనియు, అవి సూచనలను కాలములను దిన సంవత్సరములను సూచించుటకై యుండుగాకనియు.

15) భూమి మీద వెలుగిచ్చుటకు అవి ఆకాశ విశామందు జ్యోతులై యుండుగాకనియు; పలికెను, ఆ ప్రకారమాయెను.

16) దేవుడు ఆ రెండు గొప్ప జ్యోతులను, అనగా పగటిని ఏలుటకు పెద్ద జ్యోతిని రాత్రిని ఏలుటకు చిన్న జ్యోతిని నక్షత్రములను చేసెను.

17) భూమి మీద వెలుగిచ్చుటకును పగటిని రాత్రిని ఏలుటకును వెలుగును చీకటిని వేరు

18) పరచుటకును దేవుడు ఆకాశ విశాలమందు వాటి నుంచెను; అది మంచిదని దేవుడు చూచెను.

19) అస్తమయమును ఉదయమును కలుగగా నాలుగవ దినమాయెను.

20) దేవుడు - జీవము కలిగి చలించు వాటిని జలములు సమృద్ధిగా పుట్టించును గాకనియు, పక్షులు భూమి పైని ఆకాశ విశాలములో ఎగురును గాకనియు పలికెను.

21) దేవుడు జలములలో వాటి వాటి జాతి ప్రకారము జలములు సమృద్ధిగా పుట్టించిన మహా మత్స్యములను జీవము కలిగి చలించు వాటి నన్నిటిని దాని దాని జాతి ప్రకారము రెక్కలు గల ప్రతి పక్షిని సృజించెను అది మంచిదని దేవుడు చూచెను.

22) దేవుడు - మీరు ఫలించి అభివృద్ధి పొంది సముద్ర జలములలో నిండి యుండుడనియు పక్షులు భూమి మీద విస్తరించును గాకనియు, వాటిని ఆశీర్వదించెను!

23) అస్తమయము ఉదయమును కలుగగా అయిదవ దినమాయెను.

24) దేవుడు-వాటి వాటి జాతి ప్రకారము జీవము గల వాటిని, అనగా వాటి వాటి జాతి ప్రకారము పశువులను పురుగులను అడవి జంతువులను భూమి పుట్టించుగాకని పలికెను ఆ ప్రకారమాయెను.

25) దేవుడు ఆయా జాతుల ప్రకారము అడవి జంతువులను, ఆయా జాతుల ప్రకారము పశువులను ఆయా జాతుల ప్రకారము నేలను ప్రాకు ప్రతి పురుగును చేసెను. అది మంచిదని దేవుడు చూచెను

26) దేవుడు - మన స్వరూప మందు మన పోలికె చొప్పున నరులను చేయుదము వారు సముద్రపు చేపలను ఆకాశ పక్షులను పశువులను సమస్త భూమిని భూమి మీద ప్రాకు ప్రతి జంతువును ఏలుదురు గాక అనియు పలికెను

27) దేవుడు తన స్వరూపమందునరుని సృజించెను దేవుడు స్వరూపమందు వాని సృజించెను స్త్రీని గాను పురుషుని గాను వారిని సృజించెను

28) దేవుడు వారిని ఆశీర్వదించెను ఎట్లనగా - మీరు ఫలించి అభివృద్ధి పొంది విస్తరించి భూమిని నిండించి దానిని లోపరచుకొనుడి, సముద్రపు చేపలను ఆకాశ పక్షులను భూమి మీద, ప్రాకుప్రతి జీవిని ఏలుడని దేవుడు వారితో చెప్పెను.

**<u>ఆదికాండము - 2</u>**

1) ఆకాశమును భూమియు వాటిలోనున్న సమస్త సమూహమును సంపూర్తి చేయబడెను

2) దేవుడు తాను చేసిన తన పని యేడవది సముల్కోగా సంపూర్తి చేసి, తాను చేసిన తన పనియంతటి నుండి యేడవ దినమున విశ్రమించెను

3) కాబట్టి దేవుడు ఆ యేడవ దినమును ఆశీర్వదించి పరిశుద్ధపరచెను ఏలయనగా దానిలో దేవుడు తాను చేసినట్టియు, సృజించి నట్టియు తన పని అంతటి నుండి విశ్రమించెను.

7) దేవుడైన యెహోవా నేలమంటితో నరుని నిర్మించి వాని నాసికారంధ్రములలో జీవవాయువును ఊదగా నరుడు జీవాత్మఆయెను!

18) మరియు దేవుడై యెహోవా - నరుడు ఒంటరిగా నుండుట మంచిది కాదు; వానికి సాటియైన సహాయమును వానికొరకు చేయుదుననుకొనెను!

21) అప్పుడు దేవుడైన యెహోవా ఆదామునకు గాఢనిద్ర కలుగజేసి అతడు నిద్రించినప్పుడు అతని ప్రక్క టెముకలలో ఒక దానిని తీసి ఆ చోటును మాంసముతోపూడ్చి వేసెను!

22) తరువాత దేవుడైన యెహోవా తాను ఆదాము నుండి తీసిన ప్రక్కటెముకను స్త్రీనిగా నిర్మించి ఆమెను ఆదాము నొద్దకు తీసికొనివచ్చెను.

23) అప్పుడు ఆదాము ఇట్లనెను - నా యెముకలలో ఒక యెముక నా మాంసములో మాంసము ఇది నరునిలో నుండి తీయబడెను గనుక నారి అనబడును.

24) కాబట్టి పురుషుడు తన తండ్రిని తన తల్లిని విడిచి తన భార్యను హత్తుకొనును; వారు ఏక శరీరమై యుందురు.

25) అప్పుడు ఆదామును అతని భార్యయు వారిద్దరు దిగంబరులుగా నుండిరి; అయితే వారు సిగ్గు ఎరుగక యుండిరి!

## 1. సృష్టి
## ఆది 1, 2 : 1 - 3, 7, 18, 21-25
## ధ్యానాంశపు ప్రశ్నావళి

**పరిచయం :-** (INTRODUCTION)

దేవుడు, ఆయన ఒక్కడే పరమ శ్రేష్టుడై యుండి, 6000 సం॥లకు పూర్వము విశ్వమంతటిని మరియు లోకమును అందలి సమస్థమును సృజించిన సృష్టికర్తయై యున్నాడు. మన చుట్టూ వున్న ప్రతి దానిని అనగా జంతువులు, మొక్కలు, చెట్లు, ప్రజలు మరియు గ్రహాలన్నిటిన్నింటిని, ఆయన లేకుండా ఏదియు లేదని దేవుడే తనకు తాను తన వాక్కుచేత సమస్థమును సృజింపబడియున్నది. యోహాను 1:14 చెప్పచున్నది. ఆ వాక్యము క్రీస్తు అని, ఆరు దినములలో లోకమును అందులోని సమస్థమును సృజించిన తరువాత చూచినప్పడు చాలా మంచిదిగా ఉండెదని ప్రకటించాడు. ఈ సృష్టి అంతటిని బట్టి మానవ జాతి దేవునితో సత్సంబందము వలన దేవునికి మహిమ రావలెననిడిది దేవుని యొక్క ఉద్దేశ్యమై యున్నది.

**గురి, ఆశయాలు :-** (GOALS)

**జ్ఞానము :-** (KNOWLEDGE)

మనము సృష్టిలోని బాగమని గ్రహించాలి.

దేవుని యొక్క గొప్పతనాన్ని మరియు సృష్టి అంతటిపైన ఆయన యొక్క శక్తిని గ్రహించుట

తన సృష్టి అంతటి పట్ల దేవుడు తగు జాగ్రత్త కలిగి యున్నాడని అది చాలా మంచిదని ఎరుగుట

**తీరు విదము :-**(ATTITUDE)

దేవుని పోలికలో ఆయన సారూప్యములో సృజింపబడియున్నామని ఎరిగి దాని కనుగుణంగా జీవితాలను మార్చుకొని దానాని సార్థకము చేసుకొనుట.

దేవుడు శక్తి వంతుడని నమ్ముట

**కార్యాలు :-**(ACTIONS)

దేవుని పోలికలో సృజింపబడడాన్ని బట్టి ఈ సృష్టి అంతటిని సంరక్షించే పని యొక్క బాధ్యతను పొందియున్నామని దాని కొరకై ప్రయాసపడుట.

సర్వశక్తిమంతుడైన దేవునికి మహిమ, ఘనతను తేవలెనని తెలుసుకొనుట

**జ్ఞాపకముంచుకోవలసిన వాక్యబాగాలు :-**

కీర్తనలు 33ఫ6 "యెహోవా వాక్కు చేత ఆకాశములు కలిగెను ఆయన నోటి ఊపిరి చేత వాటి సర్వసమూహము కలిగెను.

యోహాను 1:1-3 " ఆది యందు వాక్యముండెను, వాక్యము దేవుని యొద్ద ఉండెను, వాక్యము దేవుడై యుండెను. ఆయన ఆదియందు దేవుని యొద్ద ఉండెను. సమస్థమును ఆయన మూలముగా కలిగెను. కలిగియున్నదేదియు ఆయన లేకుండ కలగలేదు."

**<u>ద్యానము కొరకైన లేఖన బాగాలు :-</u>**

నిర్గమ 20:8-11, యోబు 38 :1-7,

కీర్తన 8:3-9, 19:1-6, 33:6, 90:1-4, 104:14-21,

యోహాను 1:1-3, హెబ్రీ 11:3

**<u>పాఠము నందలి ప్రశ్నలు :-</u>**

1. బైబిలు యొక్క మొదటి మాటలు మనకు ఏమి తెలియజేయుచున్నాయి?
   (ఆది 1:1) (ఆది యందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను)
2. సృష్టి యొక్క ప్రారంభములో ఉనికిని కలిగి యున్నదెవరని మనము కనుగొనగలము;?
   (ఆది 1:1-2) (దేవుడొక్కడే)
3. భూమి నిరాకారంగాను శూన్యముగా ఉన్నప్పడు అగాద జలములపై అల్లాడుచున్నదెవరు?
   (ఆది 1:1-2) (ఆత్మ దేవుడు)
4. దేవుడు మొదటి రోజు ఏమి సృజించాడు?
   (ఆది 1:3-5)
5. ప్రతి దానిని కూడా దేవుడు ఎలాగు సృజించాడు?
   (ఆది 1:3, 6, 9, 14, 20, 24)
6. రోజులలో దేవుడు సృజించాడని మనకు ఎలాగు తెలియును, ఎక్కువ కాలము తీసుకొనకుండా?
   (ఆది 1:5, 13, 19, 23, 31)
7. సృష్టి దినాలలో ఒక్కొక్క దినాన దేవుడు ఏమి సృజించాడు?
   1) ఆది 1:3, 2) ఆది 1:6, 3) ఆది 1:9, 4) ఆది 1:14, 5) ఆది 1:20, 6) ఆది 1:24,
   7) ఆది 1:26,
8. మానవ జాతి సృష్టికి మరియు దేవుడు ఉనికి లోనికి తెచ్చిన ఇతర సృష్టికి గల మద్య వ్యత్యాసము ఏమిటి?
   (ఆది 1:26)
9. మన పోలిక చొప్పన నరులను చేయుదమని చెప్పడములోని భాగవర్ధితమైన విషయమేమిటి?
   (ఆది 1:26) (దేవుడు త్రిత్వము తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ)
   (యోహాను 1:1-3 చూడండి)
10. ఒక్కొక్క దినాన దేవుడు తన పనిజరిగించిన తరువాత దానిని దేవుడు ఎలాగు చూచెను లేదా ఈ దేవునికి ఎలాగు కనబడింది?
    (ఆది 1:4, 12, 18, 21, 25, 31 మంచిదిగా)
11. నరులను సృజించిన తరువాత దేవుడు వారికి ఏమని సూచించాడు?
    (ఆది 1:28)

12. సమస్థమును సృజించిన తరువాత, ఏడవ దినాన దేవుడు ఏమాచేశాడు?
    (ఆది 2:2)
13. ఏడవ దినమును గూర్చి దేవుడు ఏమని చెప్పాడు?
    (ఆది 2:3)
13. ఏడవ దినమును గూర్చి దేవుడు ఏమని చెప్పాడు?
    (ఆది 2:3)
14. దేవుడు ఎలాగు మానవుని సృజించాడు?
    (ఆది 2:7)
15. ఆదాము జీవితములోనికి స్త్రీని తీసుకొని వచ్చినది ఎవరు?
    (ఆది 2:21-22)
16. తన భర్త పట్ల హవ్వ యొక్క విధ ఏమిటి?
    (ఆది 2:18)
17. పురుషుడు మరియు స్త్రీ ఒకే శరీరము గనుక వారిని గూర్చి ఇవ్వబడిన ఆజ్ఞ ఏమిటి?
    (ఆది 2:24)
18. దేవుడు ఆదాము, హవ్వలను సృజించినపుడు వారెట్టి కల్మషము లేని వారని మనకు ఎలా తెలియును?
    (ఆది 2:25)

<u>చర్చనీయాంశాలు</u>

1. ఆది యందు దేవుడు మానవ జాతిని సృజించడము నుండి దేవుని యొక్క గుణమును గూర్చి మనము ఏమి నేర్చుకొనగలము?
    (ఆది 1:1)
2. ఆయన మాట వలన ప్రతిది ఉనికి లోనికి రావడమును బట్టి దేవుని యొక్క శక్తిని గురించి మనము ఏమి చూడగలము?
    (ఆది 1:3, 6, 9, 14, 20, 24)
3. ఆదాము, హవ్వలు దేవుని పోలికలో సృజింపబడడమును బట్టి మనము గ్రహించునది ఏమిటి?
    (ఆది 1:26) (ఎఫెసీ 4:22-24)
4. యేసు సృష్టికార్యములో పాల్గొనడము మరియు ఆయన పోలికను మనము పొందడములోని వ్యత్యాసము ఏమిటి?
    (ఆది 1:26)
5. దేవుని పోలికలో సృజించబడియున్నామని మానవులు ఎరుగుదురా, అలాగైతే మానవ జీవిత నైతిక విలువలు మరియు నమ్మకాలు ఏమిటి?
    (ఆది 1:26)
6. తాను సృజించిన దానం తటితిని దేవుడు మంచిదిగా ఉందని అనడములో మనము నేర్చుకొనవలసిన వ్యక్తిగత పాఠము ఏమిటి?
    (ఆది 1:4, 10, 12, 18, 21, 25, 31)

7. తన సృష్టి అంతయు మంచిది అనడములో మనము కనుగొనే దేవుని గుణము యొక్క ప్రోత్సాహము ఏమిటి?

   (ఆది 1:4, 10, 12, 18, 21, 25, 31)

8. దేవుని యొక్క సృష్టిని మరియు భూమిని స్వాధీన పరుచుకొందురు అనడములో గత భావము యేమిటి?

   (ఆది 1:28, కీర్తనలు 8:6-8 చూడండి)

9. ఏడవ దినాన్ని పరిశుద్ధంగా ఎందుకు దేవుడు ఎంచాడు?

   (ఆది 2:2-3)

10. విస్తరించుటకు మరియు ఫలవంతంగా ఉండుటకు సక్రమంగా మరియు బైబిలు పరంగా ఎలాగు మనము దేవుని ఆజ్ఞకు లోబడగలము?

    (ఆది 1:28)

11. భర్తపట్ల భార్య యొక్క విధి ఏమిటి?

    (ఆది 2 18, ఎఫెసీ 4:9-12)

12. ఆదాము, హవ్వలు సృజించబడినపుడు వారు నిర్దోషులని మనము గుర్తించినపుడు, దేవుని యొక్క సృష్టి నిబంధనను గూర్చి మనము ఏమి చేర్చుకొనగలము?

    (ఆది 2-25)

## 2. పాపములోనికి పడిపోవుట
## (ఆది 2:8-10, 16-17 మరియు 3:1-23)

**ఆదికాండము 2**

8. దేవుడైన యెహోవా తూర్పున ఏదెనులో ఒక తోట వేసి తాను నిర్మించిన నరుని దానిలో వుంచెను.
9. మరియు దేవుడైన యెహోవా చూపునకు రమ్యమైనదియు ఆహారమునకు మంచిదియునైన ప్రతి వృక్షమును ఆ తోట మద్యను జీవ వృక్షమును, మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్షమును నేల నుండి మొలిపించెను.
10. మరియు ఆ తోటను తడుపుటకు ఏదెనును నుండి ఒక నది బయలుదేవి అక్కడ నుండి చీలిపోయి నాలుగు శాఖలాయెను.
16. మరియు దేవుడైన యెహోవా - ఈ తోటలో నున్న ప్రతి వృక్ష ఫలములను నీవు నిరభ్యంతరముగా తినవచ్చును.
17. అయితే మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్ష ఫలములను తినకూడదు, నీవు వాటిని తిను దినమున నిశ్చయముగా చచ్చెదవని నరుని కాజ్ఞాపించెను.

**ఆదికాండము 3**

1. దేవుడైన యెహోవా చేసిన సమస్త భూ జంతువులలో సర్పము యుక్తి గలదై యుండెను అది ఆ స్త్రీతో - ఇది నిజమా ఈ తోట చెట్లలో దేవి ఫలముల నైనను మీరు తినకూడదని దేవుడు చెప్పెనా? అని అడిగెను.
2. అందుకు స్త్రీ - ఈ తోట చెట్ల ఫలములను మేము తినవచ్చును.
3. అయితే తోట మద్యనున్న చెట్టు ఫలములను గూర్చి దేవుడు - మీరు చావకుండునట్లు వాటిని తినకూడదనియు, వాటిని ముట్టకూడదనియు సర్పముతో అనెను.
4. అందుకు సర్పము - మీరు చావనే చావరు.
5. ఏలయనగా మీరు వాటిని తిను దినమున మీ కన్నులు తెరవబడునవియు, మీరు మంచి చెడ్డలను ఎరిగిన వారై దేవతలవలె ఉందురనియూ దేవునికి తెలియునని స్త్రీతో చెప్పగా.
6. స్త్రీ ఆ వృక్షమునకు మంచిదియు కన్నులకు అందమైనదియు వివేకమిచ్చురమ్యమైనదియునై యుండుట చూచినప్పుడు ఆమె దాని ఫలములలో కొన్ని తీసికొని తిని తనతో పాటు తన భర్తనకు ఇచ్చెను. అతడు కూడా తినెను.
7. అప్పుడు వారిద్దరి కన్నులు తెరవబడెను వారు తాము దిగంబరులమని తెలిసికొని అంజూరపు ఆకులు కుట్టి తమకు కచ్చడములను చేసికొనిరి.
8. చల్లపూటను ఆదామును అతని భార్యము తోటలో సంచరించుచున్న దేవుడైన యెహోవా సర్పమునువిని దేవుడైన యోహూవా ఎదుటికి రాకుండా తోట చెట్ల మద్యను దాగుకొనగా
9. దేవుడైన యెహూవా ఆదామును పిలిచి - నీవు ఎక్కడ వున్నావనెను.

10. అందుకతడు - నేను తోటలో నీ స్వరము వినినప్పుడు దిగంబరినిగా నుంటిని గనుక భయపడి దాగుకొంటిననెను.
11. అందుకాయన - నీవు దిగంబరివని నీకు తెలిపిన వాడెవడు ? నీవు తినకూడదని నేను నీ కాజ్ఞామించిన వృక్ష ఫలములు తింటివా ? అని అడిగెను.
12. అందుకు ఆదాము - నాతో నుండుటకు నీవు నాకిచ్చిన ఈ స్త్రీ యే ఆ వృక్షములు కొన్ని నాకియ్యగా నేను తింటినెను.
13. అప్పుడు దేవుడైన యెహోవా స్త్రీతో - నీవు చేసినది యేమిటని అడుగగా స్త్రీ - సర్పమునన్ను మోసపుచ్చినందున తింటిననెను
14. అందుకు దేవుడైన యెహోవా సర్పముతో నీవు దీని చేసి నందున పశువులన్నిటిలోను. భూ జంతువులన్నిటి తోను నీవు శపించబడినదానవై నీ కడుపుతో ప్రాకుచు నీవు బ్రతుకు దినములన్నియు మన్ను తిందువు.
15. మరియు నీకును స్త్రీకిని నీ సంతానమునకు ఆమె సంతానమునకును వైరము కలుగజేసెదను అది నిన్ను తలమీద కొట్టును. నీవు దానిని మడిమె మీద కొట్టుదువని చెప్పెను.
16. ఆయన స్త్రీతో నీ ప్రయాసమును నీ గర్భవేదనను నేను మిక్కిలి హెచ్చించెదను, వేదనతో పిల్లలను కందువు, నీ భర్త యెడల నీకు వాంఛ కలుగును, అతడు నిన్ను ఏలునని చెప్పెను.
17. ఆయన ఆదాముతో - నీవు నీ భార్య మాట విని - తినవద్దనినేను నీ కాజ్ఞాపించిన వృక్ష ఫలములు తింటివి, గనుక నా నిమిత్తము నేల శపింపబడియున్నది. ప్రయాసముతోనే నీవు బ్రదుకు దినములన్నియు దాని పంట తిందువు.
18. అది ముండ్ల తుప్పలను గచ్చపొదలను నీకు మొలిపించును, పొలములోని పంట తిందువు.
19. నీవు నేలకు తిరిగి చేరు వరకు నీ ముఖపు చెమట కార్చి ఆహారము తిందువు, ఏలయనగా నేల నుండి నీవు తీయయడితివి, నీవు మన్నే గనుక తిరిగి మన్నై పోదువని చెప్పెను.
20. ఆదాము తన భార్యకు హవ్వ అని పేరు పెట్టెను. ఏలయనగా ఆమె జీవము గల ప్రతి దానికిని తల్లి!
21. దేవుడై యెహోవా ఆదామునకును అతని భార్యకును చర్మపు చొక్కాయిలను చేయించి వారికి తొడిగించెను.
22. అప్పుడు దేవుడైన యెహోవా - ఇదిగో మంచి చెడ్డలను ఎరుగునట్లు, ఆదాము మనలో ఒకని వంటి వాడాయెను. కాబట్టి అతడు ఒక వేళ తన చెయ్యి చాచి జీవ వృక్ష ఫలమును కూడా తీసికొనితిని నిరంతరము జీవించునేమో అని.
23. దేవుడైన యెహూవా అతడు ఏ నేల నుండి తీయబడెనో దాని సేద్యపరచుటకు ఏదెను తోటలో నుండి అతని పంపివేసెను.

## 2. పాపములోనికి పడి పోవుట
## (ఆది 2 ; 8-10, 16-17 మరియు 3 ; 1-23)
## ధ్యానాంశపు - ప్రశ్నావళి

**పరిచయం :** (INTRODUCTION):-దేవుడు ఏదేను తోట మధ్యలో మంచి చెడుల తెలివి నిచ్చు ఒక ప్రత్యేకమైన వృక్షమును మొలిపించెను. ఆ తోటలోని చెట్ల ఫలాలన్నింటిలోను ఈ వృక్ష ఫలాల మాత్రమే తినడానికి నిషేదించబడినవి. ఆ తోటలోని చెట్ల ఫలములన్నింటిని నిరభ్యంతరముగా తినవచ్చును అయితే మీరు చావకుండునట్లు మంచి చెడల నిచ్చు వృక్షఫలములు తినకూడదని, వాటిని తిను దినమున నిశ్చయముగా మీరు చచ్చెదరని స్పష్టమైన ఆజ్ఞ వారికి ఇయ్యబడెను. ఆదాము, హవ్వలు పాపము లేని వారైనప్పటికిని, ఇప్పుడు వారు నిర్ణయము తీసుకొనవలసి వుంది దేవని ఆజ్ఞకు లోబడి నిషిద్ధమైన ఫలాలు తినక పోవడమా లేక ఆజ్ఞ మీది నిషిద్ధ ఫలాలు తిని పాపములో పడిపోవడమా అనేది. అయితే వారు దేవుని ఆజ్ఞను అతిక్రమించి తినకూడని ఫలాలు తిని పాపములో పడిపోయిరి తద్వార మరణమనే శిక్షకు గురైరి. "మరియు నీకును స్త్రీకిని నీ సంతానమునకు ఆమె సంతానమునకును వైరము కలుగ జేసెదను అది నిన్ను తల మీద కొట్టును నీవు దాని మడిమ మీద కొట్టుదువని చెప్పెను". " దేవుడైన యెహోవా ఆదామునకు అతని భార్యకును చర్మపు చొక్కాయిలను చేయించి వారికి తొడింగెను".

**గురి, ఆశయాలు :** (GOALS):-

**జ్ఞానము :** (KNOWLEDGE) :- దేవునికి అవిదేయువైనపుడు దాని ఫలితంగా పాపము మరియు పాపమునకు శిక్ష అని అర్ధము చేసుకొనుట.

దేవుని అనుచరులకు వ్యతిరేకంగా అపవాది పోరాటము చేయునని గ్రహించుట

మన మంచి కొరకు దేవుడు ఆజ్ఞలను జారీ చేస్తాడని ఎరుగుట.

**తీరు, విధము :** (ATTITUDE):- పాపము యొక్క ఫలితము అంతము అని గుర్తించుట.

మన జీవితాలలో పాపమునకై పశ్చాతాప పడుట.

పాపమును పరిహరించగల యెస్సయా యందు విశ్వాస ముంచుట.

**కార్యాలు :** (ACTIONS):- పాపము నుండి దేవుని వైపు ఆయన వాగ్ధానాల వైపు తిరుగుట.

అపవాది మరియు దాని యొక్క పనులు, మార్గమునకు వ్యతిరేకంగా పోరాటము చేసి సాతానుపై యేసు శక్తియందు విజయమును పొందుట.

**జ్ఞాపకముంచుకోవలసిన వాక్య భాగాలు :-** రోమా 6 : 23 " ఏలయనగా పాపము వలన వచ్చు జీతము మరణము అయితే దేవుని కృపావరము మన ప్రభువైన క్రీస్తు యేసు నందు నిత్య జీవము".
1 కొరింధీ 10:13 " సాధారణముగా మనుష్యులకు కలుగు శోధన తప్ప మరి ఏదియు మీకు సంభవింపలేదు. దేవుడు నమ్మదగినవాడు, మీరు సంహింపగలిగినంత కంటే ఎక్కువగా ఆయన మిమ్మును శోధింపబడునియ్యడు అంతే కాదు, సహింపగలుగుటకు ఆయన శోధనతో కూడా తప్పించుకొను మార్గము కలుగ జేయును".

<u>**ధ్యానము కొరకైన లేఖన భాగాలు :-**</u> నిర్గమ 34 : 6-7, యిర్మీ 17:9-10, మత్తయి 4 : 1-11, లూకా 4 : 1-13, 1 కొరింథీ 10 : 13, రోమా 3 : 10-12, రోమా 3 : 22-23, 5 :12-21, 1 తిమోతి 1 : 15-17, యాకోబు 1 : 13-15, 1 యోహాను 2 : 15-17

<u>**పాఠము నందలి ప్రశ్నలు :-**</u>

1. ఆదాము, హవ్వలు నిశించియున్న ఏదేను తోటను సృజించినదెవరు ?
   (ఆది 2 :8 దేవుడైన యెహోవా )
2. ఆదాము హవ్వలకు ఏదేను తోటలో దేవుడు వేటిని ఇచ్చాడు? (ఆది 2 :9, 16)
3. దేవుడు ఆదాము హవ్వలకు ఏదేను తోటలో ఇచ్చిన ఒకే ఒక హద్దు ఏమిటి ?
   (ఆది 2 : 16-17)
4. దేవుని ఆజ్ఞకు లోబడక నిషిద్ధమైన ఫలాలు తినినప్పుడు ఏమవుతారని దేవుడు చెప్పాడు ?
   (ఆది 2 : 17) (తిను దినమున నిశ్చయముగా చనిపోవుదురు)
5. దేవుడు సృజించి ఇతర జంతువులకు మరియు సర్పమునకు మధ్య గల వ్యత్యాసము ఏమిటి ?
   (ఆది 3 : 1)
6. స్త్రీతో సర్పము మాట్లాడునప్పుడే వ్యక్తపరచిన విషయమేమిటి ?
   (ఆది 3 :1 ) (ఇది నిజమా?)
7. స్త్రీతో సర్పము మాట్లాడునపుడు కనబరచిన వైఖరి ఏమిటి ?
   (ఆది 3 :1) (యుక్తి)
8. ఆ స్త్రీ సర్పముతో మాట్లాడేటప్పుడు ఆదనంగా జోడించి చెప్పినది ఏమిటి ?
   (ఆది 2 : 16-17, 3 : 3) (ముట్టకూడదని)
9. నిషిద్ధ ఫలాలు తినినప్పుడు ఏమి జరుగుతుందనే విషయాన్ని ఆ స్త్రీ జ్ఞాపకముంచుకొన్నది ?
   (ఆది 3 : 3 ) (చనిపోవుదుమని)
10. ఆ స్త్రీ చెప్పిన దానికి వెంటనే సర్పము చూపిన ప్రతి స్పందన ఏమిటి ?
    (ఆది 3 :4 )
11. ఫలాలు తినడానికి స్త్రీని సర్పము ఏ విధంగా శోధించింది ?
    (ఆది 3 :5 )
12. సర్పము యొక్క వత్తిడికి ఆ స్త్రీ యొక్క చివరి స్పందన ఏమిటి ?
    (ఆది 3 :6 )
13. స్త్రీకి మరియు సర్పమునకు సంభాషణ జరుగుచున్నపుడు ఆదాము ఎక్కడ వున్నాడు, మరియు ఆ శోధనకు అతని స్పందన ఏమిటి ?
    (ఆది 3 :6)
14. ఆదాము, హవ్వలు చేసిన పనికి వచ్చిన అత్యవసర ఫలితము ఏమిటి ?
    (ఆది 3 : 7-10)
15. ఆదాము, హవ్వలు భయపడి దాగుకొన్నప్పుడు దేవుని యొక్క స్పందన ఏమిటి ?
    (ఆది 3 : 9)

16. వారి యొక్క అవిధేయతను గూర్చి దేవుడు అడిగిన ప్రశ్నకు ఆదాము, హవ్వల యొక్క స్పందన ఏమిటి ?

    (ఆది 3 : 11-13)

17. వారి యొక్క పాపమునకు ఫలితంగా ఒక్కొక్కరికి దేవుడు విధించిన శిక్ష ఏమిటి ?

    (ఆది 3 : 14-17)

18. శిక్ష యొక్క దేవుని ప్రకటనలోని ప్రవచనములో మనము కనుగొనే నిరీక్షణ ఏమిటి ?

    (ఆది 3 :15)

19. ఆదాము, హవ్వల దిగంభదత్వమునకు దేవుడు ఏమి తయారు చేయించెను ?

    (ఆది 3 : 21)

20. వారు పాపము చేసి ఏదేను తోటలో వున్నప్పుడు ఆదాము హవ్వలతో దేవుడు ఏమి చెప్పాడు ?

    (ఆది 3 :22-23)

<u>**చర్చనియాంశాలు :-**</u>

1. ఆదాము, హవ్వలు కొరకు దేవుడు ఏదేను తోటలో చెట్లను సృజించడమును గురించి మనము నేర్చుకొనునది ఏమిటి ?

    (ఆది 2 : 8-9)

2. ఈ పాఠము నందు మన జీవితాలకు కావలసినవి దేవుడు సమకూర్చిన దానిని గూర్చి మనకు కలుగు బోధ ఏమిటి ?

    (ఆది 2 : 16-17)

3. సర్పము ఎవరు ?

    (ఆది 3 :1) (ప్రకటన 12 :9, 20 :2)

4. అపవాది యొక్క గుర్తింపునకు మరియు స్వభావమును మనము ఎలా యోచించగలము ?

    (ఆది 3 : 1-4, యోహాను 8 : 44)

5. ఆదాము, హవ్వలను శోధించిన విధమును పోల్చుకొని నేటి దినాల్లో అపవాది యొక్క శోధన ఎలాగుంటుంది ?

    (ఆది 3 :1, 4 )

6. ఏ విధమైన శోదనలను ప్రజలు ఎదుర్కొందురు ?

    (ఆది 3 : 1-6) (1 యోహాను 2 : 16)

7. శోధన గురించి మనకు ఏమి బయలు పడుచున్నది ?

    (ఆది ఆ : 6 ) ( ప్రకటన 3 : 10-12)

8. ఒక వ్యక్తి శోధనలో పడినప్పుడు ఏ విధమైన వైఖరిని ప్రభువు కనబరుచును ?

    (ఆది 3 : 8-13)

9. మనము కూడా శోధనపై పోరాటము చేయుచున్నట్లుగా ఆదాము హవ్వలు ఏమి చేసి యుండిరి? (ఆది 2 :16, మత్తయి 4 : 1-11), 1 కొరింటీ 10 : 13, ఎఫెసీ 6 : 10-18, 1 పేతురు 5 : 8-9)

10. ఎందుకు ఆదాము హవ్వలు దేవుని స్వరము వినగానే పారిపోయి దాగుకొన్నారు ?

(ఆది 3 :7)

11. ఆదాము, హవ్వలను దేవుడు పిలుచు చుండుటను బట్టి, ఆయన యొక్క గుణమును గూర్చి మనము నేర్చుకొనేది ఏమిటి ?

(ఆది 3 : 9)

12. ఆదాము, హవ్వలకు దేవుడు చర్మపు చొక్కాయిలను తొడిగించడము యొక్క ఆంతర్యము ఏమిటి? యేసు మన కొరకు చేయు దానిని గొర్చి ఎలాగు ఇది గుర్తు చేయుచున్నది ?

(ఆది 3 : 21)

13. ఆదాము, హవ్వలను ఎందుకు దేవుడు ఏదేను తోటలో నుండి వెళ్ళగొట్టాడు ?

(నిర్గమ 34 : 6 -7 చూడండి )

14. మనము పాపము చేసినపుడు దేవుని యొక్క స్పందన ఏమిటి ? ఎందుకు దేవుడు పాపములకు దూరంగా వుండడానికి క్రమ శిక్షణనిస్తున్నాడు ?

(హెబ్రీ 12 : 5-11)

15. మనలను పాపము నుండి విమోచించడానికి దేవుని యొక్క ప్రణాళిక ఏమిటి ?

(రోమా 5 : 18-19, యోహాను 3 : 16-18)

16. ఈ పాఠ్య భాగములో అది నిన్ను తలమీద కొట్టును, నీవు దాని మడిమ మీద కొట్టుదువనే ప్రవచనము యొక్క అర్ధమేమిటి ?

(ఆది 3 : 15 )

## 3. కయీను మరియు హెబేలు, ఆది 4 : 1-16

**ఆది కాండము 4**

1. ఆదాము తన భార్యయైన హవ్వను కూడినప్పుడు ఆమె గర్భవతియై కయీనును కని - యెహోవా దయ వలన నేనొక మనుష్యుని సంపాదించుకొన్నాననెను.
2. తరువాత ఆమె అతని తమ్ముడగు హేబెలును కనెను. హేబెలు గొర్రెల కాపరి. కయూను భూమిని సేద్యపరచువాడు.
3. కొంత కాలమైన తరువాత కయీను పొలము పంటలో కొంత యెహోవాకు అర్పణగా తెచ్చెను.
4. హేబెలు కూడా తన మందలో తొలుచూలున పుట్టిన వాటిలో క్రొవ్విన వాటిని కొన్ని తెచ్చెను. యెహోవా హేబెలును అతని యర్పణను లక్ష్యపెట్టెను.
5. కయీనును అతని యర్పణను ఆయన లక్ష్య పెట్టలేదు. కాబట్టి కయీనుకు మిక్కిలి కోపము వచ్చి అతడు తన ముఖము చిన్న బుచ్చుకొనగా
6. యెహెూవా కయీనుతో - నీకు కోపమేల ? ముఖము చిన్న బుచ్చుకొని యున్నావేమి?
7. నీవు సంత్క్రియ చేసిన యెడల తలనెత్తుకొనవా ? సత్క్రియ చేయని యెడల వాకిట పాపము పొంచియుండును ; నీ యెడల దానికి వాంఛ కలుగును నీవు దానిని ఏలుదువనెను.
8. కయీను తన తమ్ముడైన హేబెలుతో మాటలాడెను. వారు పొలములో వున్నప్పుడు కయీను తన తమ్ముడైన హేబెలు మీద పడి అతనిని చంపెను.
9. యెహెూవా - నీ తమ్ముడైన హేబెలు ఎక్కడనున్నాడని కయీను నడుగగా అతడు - నే నెరుగును; నా తమ్మునికి నేను కావలివాడనా అనెను.
10. అప్పుడాయన - నీవు చేసిన పని ఏమిటి ? నీ తమ్ముని రక్తము యొక్క స్వరము నేలలో నుండి నాకు మొర పెట్టుచున్నది.
11. కావున నీ తమ్ముని రక్తమును నీ చేతిలో నుండి పుచ్చుకొనుటకు నోరు తెరచిన యీ నేలమీద వుండుకుండ ; నీవు నశింపబడిన వాడవు.
12. నీవు నేలను సేద్య పరచుచున్నప్పుడు అది తన సారమును ఇక మీదట నీ కియ్యదు ; నీవు భూమి మీద దిగులు పడుచు దేశ దిమ్మరివై యుందువనెను.
13. అందుకు కయీను - నా దోష శిక్ష నేను భరింపలేనంత గొప్పది.
14. నేడు ఈ ప్రదేశము నుండి నన్ను వెళ్లగొట్టితివి ; నీ సన్నిధికి రాకుండ వెలివేయబడి, దిగులు పడుచు భూమి మీద దేశదిమ్మరివై యుందును. కావున నన్ను కనుగొనువాడెవడో వాడు నన్ను చంపునని యెహెూవాతో అనెను.
15. అందుకు యెహెూవా అతనితో - కాబట్టి యెవడైనను కయీనును చంపిన యెడల వానికి ప్రతి దండన యేడంతలు కలుగుననెను. మరియు ఎవడైనను కయీనును కనుగొని అతనిని చంపక యుండునట్లు యెహెూవా అతనికి ఒక గురుతు వేసెను.
16. అప్పుడు కయీను యెహెూవా సన్నిధిలో నుండి బయలుదేరి వెళ్లి ఏదెనుకు తూర్పు దిక్కున నోదు దేశములోకాపురముండెను.

## 3. కయీను మరియు హేబేలు

## (ఆది కాండం 4 : 1-16)

## ధ్యానాంశపు - ప్రశ్నావళి

**పరిచయం :** (INTRODUCTION) :- ఆదాము హవ్వల కుమారులైన కయీను మరియు హేబేలు వారి వారి హృదయములోని తీరును బట్టి దేవుని కొరకు అర్పణలు తెచ్చియుండిరి. కయీను తన పొలము పంటలోకొంత భాగమును, అతని తమ్ముడైన హేబేలు తన మందలోని తొలి చూలు గొర్రె పిల్లను దేవునికి అర్పణగా అర్పించిరి. దేవుడైన యెహోవా హేబేలును అతని అర్పణను లక్ష్య పెట్టాడు. కానీ కయీను అర్పణను లక్ష పెట్టలేదు. హేబేలు యొక్క అర్పణను దేవుడు లక్ష్య పెట్టినందుకు కయీను హేబేలుపై కోపపడెను. దేవుడు కయీనును హెచ్చరించాడు మరియు తనకు అంగీకారమైన దానిని చేయడానికి ఆహ్వానించాడు. కానీ కయీను దేవుని మాట వినలేదు మరియు తన తమ్మునిపై పగబట్టి అతనిని చంపివేశాడు. కయీను తన కివ్వబడిన స్వేచ్ఛను దుర్వినియోగము చేసుకొని గొప్ప పాపమునకు వడిగట్టెను. దేవుడు తన అద్వితీయ కుమారుని ద్వారా కయీను చేసిన పాపమునకు వెల చెల్లించడానికి అదే విధముగా మనందరి పాపమునకు వెల చెల్లించడానికి దేవుడు అనుమతిని ఇచ్చాడు. ఈ ఆనందములో హేబేలు వలె మరము దేవునికి లోబడి ఆయనకు మహిమ పరచవలయును.

**గురి, ఆశయాలు :** (GOALS) :-

**జ్ఞానము :** (KNOWLEDGE) :- మనము శాపము క్రింద వున్నాము ఎందుకనగా పాపమును బట్టి అని, పశ్చాతపము పొందని పాపము స్వభావము వలన దేవుని శిక్షకు గురి అవుతారని అర్థము చేసుకొనుట.

పాపులమైన మన పట్ల దేవుడు కరుణ గలవాడై యున్నాడని తెలసుకొనుట.

పాప ప్రాయశ్చిత్తార్థమై దేవుని అద్వితీయ కుమారుడు అర్పణ చెల్లించాడని ఎరుగుట.

**తీరు, విధము :** (ATTITUDE) :- దేవుడు ఘనతా మహిమ ప్రభావము పొంద అర్హుడుని నమ్ముట మరియు మహిమ ఘనతను చెల్లించుట.

ప్రజలందరు దేవుని పోలిక అని ఎంచి అందరిని గౌరవించుట.

**కార్యాలు :** (ACTIONS) :-

పరిశుద్ధత్మా మనలను దోషిగా చూపించినపుడు పాపమునకు పశ్చాతాపము పడుట, పాపమును హృదయములో దాచుకొనక విడిచి పెట్టవలెను.

దేవుడు మనకు దయచేసిన ప్రతి దానిని బట్టి ఆయనను ఘనపరచవలెను.

**జ్ఞాపకముంచు కొనవలసిన వాక్య బాగాలు :**- సమూ 15 :22 "అందుకు సమూంకులు - తాను సెలవిచ్చిన ఆజ్ఞను ఒకడు గై కొనుటకు వలన యెహోవా సంతోషించునట్లు, ఒకడు దహన బలులను, బలులను అర్పించుట వలన ఆయన సంతోషించునా? ఆలోచించుము, బలులు అర్పించుటకంటే ఆజ్ఞను గై కొనుటయు, పొట్టేళ్ళ క్రొవ్వును అర్పించుట కంటే మాట వినుటయు శ్రేష్టము".

**ద్యానము కొరకైన లేఖన బాగాలు**:- ఆది 1:26-27, 9:6, మలాకీ 1:6-9, 3:8-10, లూకా 21:1-4, గలతీ 5:16-17, హెబ్రి 11:4, -- యోహాను 3:12.

**పాఠము నందు ప్రశ్నలు**:-

1. హవ్వ తన కుమారుడైన కయీనునకు జన్మ నివ్వడానికి దోహదపడినది ఎవరు ?
   (ఆది 4:1)
2. కయీను మరియు హేబేలు ల యొక్క / వివిద రకాలైన బాధ్యతలు ఏమిటి?
   (ఆది 4:2)
3. కయీను అర్పణ కంటే హేబేలు యొక్క అర్పణలోని ప్రత్యేకత లేక అంతర్భావం ఏమిటి?
   (ఆది 4:3-4)
4. హేబేలు తెచ్చిన అర్పణను దేవుడెలాగు చూచెను?
   (ఆది 4:4)
5. కయీను అర్పణను దేవుడు అలక్ష్యము చేసినపుడు కయీను ఎలాగు స్పందించాను?
   (ఆది 4:5)
6. కయీనుకు దేవుని పిలుపు ఏమిటి ?
   (ఆది 4:7)
7. దేవుని చేత పాపము ఎలాగు వివరించబడింది?
   (ఆది 4:7)
8. కయీను యొక్క పాపమును బట్టి ఏమి జరుగుతుందని దేవుడు హెచ్చరించాడు?
   (ఆది 4:7)
9. హేబేలు పొలములో వున్నప్పడు అతని పట్ల కయీను యొక్క ప్రణాళిక ఏమిటి?
   (ఆది 4:8)
10. నీతమ్ముడైన హేబేలు ఎక్కడ అని దేవుడు కయీనును అడిగినపుడు అతడు ఎలాగు పాపమును చేసెను?
    (ఆది 4:9)
11. కయీను తన తమ్ముడైన హేబేలును చంపినందుకు ఎలాంటి శిక్షను పొందాడు?
    (ఆది 4:11-12,14)
12. కయీను తన శిక్షను గురించి ఏమన్నాడు?
    (ఆది 4:13)
13. కయీను యొక్క పాపమును బట్టి దేవుడు శిక్ష విధించినప్పటికి, ఆయన ఎలాగు అతనిని సంరక్షించెను?
    (ఆది 4:15)

**చర్చనీయాంశాలు :-**

1. సృషిలోని మన ప్రతి ఒక్కరి పట్ల దేవుని యొక్క నియమము ఏమిటి?
   (ఆది 4:1)
2. దేవునికి చెల్లించే అర్పణను గురించిన ప్రాముఖ్యత ఏమిటి?
   (ఆది 4:3-4)
3. దేవుడు తన అర్పణను అలక్ష్యము చేసిన సంధర్భములో కయీను తన తమ్మునిపై కోపపడము జరగడములో దేవుని యొక్క గుణమును గూర్చి మనము నేర్చుకొనేది ఏమిటి?
   (ఆది 4:7)
4. దేవుడు కయీనుకు హెచ్చరిక నుండి పాపమును గురించి మనము నేర్చుకొనునది ఏమిటి?
   (ఆది 4:7)
5. మన పాపములకు యజమాని అనగా అర్థము ఏమిటి?
   (ఆది 4:7)
6. పాపమునకు ప్రాయశ్చిత్తము పొందడము వెంటనే అవసరము ఎందుకని?
   (ఆది 4:6-10)
7. దేవుడు మన దోషమును ఎత్తిచూపినపుడు, ఎందుకని పశ్చాత్తాపము ప్రాముఖ్యమై యున్నది?
   (1 యోహాను 1:5-9)
8. నేను నా తమ్మునికి కావలి వాడనా అని అని ఎందుకు కయీను దేవున్ని అన్నాడు?
   (ఆది 4:9, మత్తయి 7:12)
9. మన జీవితములో పాపమునకు దేవుని యొక్క స్పందన ఏమిటి?
   (ఆది 4:11-13)
10. మన పాపములకు వచ్చే శిక్ష ఏమిటి?
    (ఆది 4:11-14)
11. ఈ పాఠములోని కయీను మరియు హేబేలు కధ నుండి దేవుని యొక్క కృపా సహితమైన గుణమును గురించి మనము నేర్చుకొనేది ఏమిటి?
    (ఆది 4:15)
12. మన పాప ప్రాయశ్చితార్థము మందలోని తొలిచూలుగా దేవుడిచ్చిన దేమిటి?

## 4. నోవహు ఆది 6-9

**ఆదికాండము 6**

5. నరుల చెడుతనము భూమి మీద గొప్పదనియు వారి హృదయము యొక్క తలంపులలోని ఊహంతయు ఎల్లప్పుడు కేవలము చెడ్డదనియు యెహోవా చూచి.

6. తాను భూమి మీద నరులను చేసినందుకు యెహోవా సంతాపము నొంది తన హృదయములో నొచ్చుకొనెను.

7. అప్పడు యెహోవా - నేను సృజించిన నరులను నరులతోకూడా జంతువులును, పురుగులను ఆకాశ పక్ష్యాదులును భూమి మీద నుండకుండ తుడిచి వేయుదును; ఏలయనగా నేను వారిని సృష్టించినందుకు సంతాపము నొందియున్నాననెను.

8. అయితే నోవహు యెహోవా దృష్టియందు కృప పొందినవాడాయెను.

9. నోవహు వంశావళి యిదే నోవహు నీతిపరుడును తన తరములో నిందారహితుడనై యుండెను నోవహు దేవునితో కూడా నడచినవాడు.

10. షేము, హాము, యాపెతను ముగ్గురు కుమారులను నోవహు కనెను.

13. దేవుడు నోవహుతో - సమస్త శరీరుల మూలముగా భూమి బలత్కారముతో నిండియున్నది గనుక నా సన్నిధిని వారి అంతయు వచ్చియున్నది; ఇదిగో వారిని భూమితో కూడా నాశనము చేయుదును.

15. నీవు దాని చేయవలసిన విధమిది; ఆఓడ మూడు వందల మూరల పొడుగును ఏబది మూరల వెడల్పును ముప్పది మూరల యెత్తును గలదై యుండవలెను.

16. ఆ ఓడకు కిటికీ చేసి పైనుండి మూరెడు క్రిందికి వాని ముగించవలెను; ఓడ తలుపు దాని ప్రక్కను ఉంచవలెను; క్రింది అంతస్థు రెండవ అంతస్థు మూడవ అంతస్తు గలదిగా దాని చేయవలెను.

17. ఇదిగో నేనే జీవ వాయువు గల సమస్త శరీరులను ఆకాశము క్రింద నుండ కుండ నాశనము చేయుటకు భూమి మీదికి జల ప్రవాహము రప్పించుచున్నాను, లోక మందున్న సమస్తమును చని పోవును;

18. అయితే నీతో నా నిబంధన స్థిరపరచుదును; నీవును నీతో కూడా నీ కుమారులును నీ భార్యయు నీ కోడండ్రును ఆ ఓడలో ప్రవేశింపవలెను.

21. మరియు తినుటకు నానా విధములైన ఆహారపదార్థములను కూర్చుకొని నీ దగ్గర ఉంచు కొనుము అవి నీకును వాటికిని ఆహారమగునని చెప్పెను;

**ఆదికాండము : 7**

1. యెహోవా - ఈ తరమువారిలో నీవే నా యెదుట నీతి మంతుడనై యుండుట చూచితిని గనుక నీవును నీ యింటి వారును ఓడలో ప్రవేశించుడి.

4. ఎందుకనగా ఇంకను ఏడు దినములకు నేను నలుబది పగళ్లును నలుబది రాత్రులును భూమి మీద వర్షము కురిపించి, నేను చేసిన సమస్త జీవరాశులను భూమి మీద ఉండకుండ తుడిచివేయుదునని నోవహుతో చెప్పెను.

5. తనకు యెహోవా ఆజ్ఞాపించిన ప్రకారము నోహహు యావత్తు చెసెను.

7. అప్పడు నోవహును అతనితో కూడా అతని కుమారులును అతని భార్యయు అతని కోడండ్రును ఆ ప్రవాహజలములను తప్పించు కొనుటకై ఆ ఓడలో ప్రవేశించిరి.

12. నలుబది పగళ్లును నలుబది రాత్రులును ప్రచండ వర్షము భూమి మీద కురిసెను.

17. ఆ జలప్రవాహము నలుబది దినములు భూమి మీద నుండగా జలములు విస్తరించి ఓడను తేలచేసినందున అది భూమి మీద నుండి పైకి తేచెను.

21. అప్పడు పక్షలేమి పశువులేమి మృగము లేమి భూమి మీద ప్రాకు పురుగులేమి భూమి మీద సంచరించు సమస్త శరీరులేమి సమస్త నరులేమి చచ్చిపోయిరి.

23. నరులతో కూడా పశువులును పురుగులును ఆకాశ పక్షులును నేలమీద నున్న జీవరాసులన్నియు తుడిచివేయబడెను. అవి భూమిమీద నుండకుండా తుడిచివేయబడెను. నోవహును అతనితో కూడా ఆ ఓడలో నున్నవియు మాత్రము మిగిలియుండెను.

**ఆదికాండము : 8**

3. అప్పడు నీళ్లు భూమి మిద నుండి క్రమ క్రమముగా తీసి పోవుచుండెను నూట ఏబది దినములైన తరువాత నీళ్ళు తగ్గిపోగా!

4. ఏడవ నెల పదియేడవ దినమున ఓడ అరారాతు కొండమీద నిలిచెను.

6. నలుబది దినములైన తరువాత నోవహు తాను చేసిన ఓడకిటికి తీసి!

10. అతడు మరి యేడుదినములు తాళి మరల ఆ నల్ల పావురమును ఓడలో నుండి వెలుపలికి విడిచెను.

12. అతడింక మరి యేడు దినములు తాళి ఆ పావురమును వెలుపలికి విడిచెను. ఆ తరువాత అది అతనియొద్దకు తిరిగి రాలేదు.

14. రెండవ నెల యిరువది యేడవ దినమున భూమిఎండి యుండెను.

15. అప్పడు దేవుడు - నీవును నీతో కూడా నీ భార్యయు

16. నీ కుమారులును నీ కోడండ్రును ఓడలో నుండి బయటికి రండి.

17. పక్షులు పశువులు భూమి మీద ప్రాకు ప్రతి జాతి పురుగులు మొదలైన సమస్త శరీరులతో నీతో కూడా నున్న ప్రతి జంతువును వెంటబెట్టుకొని వెలుపలికి రావలెను. అవి భూమి మీద బహుగా విస్తరించి భూమి మీద ఫలించి అభివృద్ధి పొందవలెనని నోవహుతో చెప్పెను.

20. అప్పడు నోవహు యెహోవాకు బలిపీఠము కట్టి పవిత్ర పశువులన్నింటిలోను పవిత్ర పక్షులన్నిటిలోను కొన్ని తీసికొని ఆ పీఠము మీద దహనబలి అర్పించెను.

21. అప్పడు యెహోవా ఇంపయిన సువాసన నాఘ్రాణించి. ఇక మిదట నరులనుబట్టి భూమిని మరల శపించను, ఎందుకనగా నరుల హృదయాలోచన వారి బాల్యము నుండి చెడ్డది. నేనిప్పడు చేసిన ప్రకారముగా ఇకను సమాస్త జీవులను సంహరింపను.

**ఆదికాండము : 9**

13. మేఘములో నా ధనుస్సును ఉంచితిని, అది నాకును భూమికిని మధ్య నిబంధనకు గురుతుగా నుండును.

7. మిరు ఫలించి అభివృద్ధి నొందుడి, మీరు భూమి మీద సమృద్ధిగా సంతానము కని విస్తరించుడని వారితో చెప్పెను.

## 4. నోవహు (ఆదికాండం 6:9 అధ్యాయాలు)

## ధ్యానాంశపు - ప్రశ్నావళి

**పరిచయం :** (INTRODUCTION) :- లోకము సృజింపబడిన నాటి నుండి అనేక తరాలు గతించి పోయాయి మరియు ప్రజలు పాపమును విడచి దేవుని ప్రేమ వైపునకు తిరగని కఠినమైన హృదయాలను కలిగియున్నారు. ప్రజలు మారు మనస్సుతో పొందుతారేమోనని సహనముతో కనిపెట్టాడు. ఏమైనప్పటికీ ప్రజలు వారి యొక్క చెడు మార్గములోనే కొనసాగు చుండిరి. నోవహు మరియు ఆయన కుటుంబ సభ్యులు 8 మంది మాత్రమే దేవుని ప్రేమించుచు ఆయనకు లోబడియుండిరి. మానవుల చెదు తనము ఫలితంగా ప్రపంచమంతటిని అందలి సమస్థమును నోవహు కుటుంబమును మినహా నాశనము చేయుటకు దేవుడు గొప్ప జల ప్రళయమును పంపెను.విశ్వాసములో దేవుని వాక్యమును ఆదారము చేసుకొని నోవహు అతని కుమారుల నిమిత్త ఓడి సద్దపరచబడెను వారు నీతి మంతులైనందు వలన విశ్వాసము వలన అందులో చేర్చబడిరి.ఓడలో దేవుడు వారిని క్షేమంగా భద్రపరిచెను ఎందుకనగా ఆయన కృపాకనికరములు గలవాడు. జల ప్రళయము తరువాత నోవహు అతని కుటుంభీకులు మాత్రమే భూమిపై నుండిరి.

**గురి, ఆశయాలు :** (GOALS) :-

**జ్ఞానము :** (KNOWLEDGE) :- దేవుని వాక్యమందలి విశ్వాసము వలన నీతి మంతులగుదుమని గ్రహించుట మరియు యేసు ఒక్కడే రక్షించగల సమర్థుడని గ్రహించుట.

మన పాపములకు పశ్చాతాపము పొందుటకు తగిన సమయమును అనుగ్రహించి సహనము కలిగియున్న కృపాకరము గల దేవుడని తెలుసుకొనుట.

పాపమును విడిచి పెట్టకపోతే దేవుని యొక్క తీర్పులో భాగంగా కఠిన శిక్షకు గురి అగుదుమని గుర్తించుట.

**తీరు, విధము :** (ATTITUDE) :-

పాప దోషమునకు నివృతికి దేవుని కృప అవసరమైయున్నది.

అపవాది నుండి విడిపించుటకు దేవుడు నమ్మదగినవాడు, సమర్థుడని నమ్ముట.

గొప్ప కార్యముల చేయగల దేవుని యందు విశ్వాసముంచుట.

**కార్యాలు :** (ACTIONS) :-

విశ్వాసము వలన దేవుని వాక్యమునకు విధేయులగుట మరియు విశ్వసము వలన జీవించుట.

**జ్ఞాపకముంచుకొనవలసిన వాక్య భాగాలు :-**

యెహెజ్కేలు 18 :32 "మరణము నొందువాడు మరణము నొందుటను బట్టి నేను సంతోషించు వాడను కాను. కావున మీరు మనస్సు త్రిప్పుకొనుడి అప్పుడు మీరు బ్రదుకుదురు. ఇదే ప్రభువగు యెహోవా వాక్కు"

2 పేతురు 3 : 9 "కొందరు ఆలస్యమని యెంచుకొనుచున్నట్లు ప్రభువు తన వాగ్ధానము గూర్చి ఆలస్యము చేయువాడు కాడు గాని యెవడును నశింపవలెనని యిచ్ఛయింపక, అందరు మారు మనస్సు పొందవలెనని కోరుచూ, మీ యెడల దీర్ఘశాంతము గలవాడై యున్నాడు".

**<u>ధ్యానము కొరకైన లేఖన భాగాలు :-</u>**

కీర్తనలు 34 : 15, 45 :7, యిర్మియా 11 : 11, 32 : 19, ఆమోసు 3 : 7,
మత్తయి 24 : 37-39, లూకా 17 : 26, 1 దెస్స 5 : 9, 1 తిమోతి 1 : 15-17,
హెబ్రి 11 : 7, 1 పేతురు 3 : 20, 2 పేతురు 2 : 5, 3 : 6-7.

**<u>పాఠమునందలి ప్రశ్నలు :-</u>**

1. భూమిపై నున్న ప్రజలలో దేవుడు ఏమి చూశాడు మరియు ఆయన ఎలా అభిప్రాయ పడ్డాడు?
   (ఆది 6 : 5-8)
2. ప్రజల యొక్క పాపమునకు వ్యతిరేకంగా దేవుని యొక్క తీర్పు ఏమిటి ?
   (ఆది 6 : 5-8)
3. దేవుని యొక్క కన్నులకు నోవహు మాత్రమే యోగ్యుడిగా ఎందుకు కనబడ్డాడు ?
   (ఆది 6 : 9-10)
4. దేవుని నోవహునకు ఏమి బయలు పరిచాడు ? ఎందువలన ?
   (ఆది 6 : 13-19)
5. జలప్రళయము నుండి రక్షింపబడుటకు నోవహు మరియు ఆయన కుటుంబం కొరకు ఏమి చేయమని దేవుడు నోవహునకు చెప్పాడు ?
   (ఆది 6 : 13-19)
6. ఓడ ఎంత పెద్దదిగా నిర్మించబడినది ?
   (ఆది 6 : 14-16)
7. దేవుడు ఆజ్ఞాపించినట్టుగా నోవహు చేసియున్నాడా ?
   (ఆది 6 : 19 అవును)
8. నోవహునకు ఎంతమంది కుమారులు ?
   (ఆది 6 : 9-10)
9. ఎందుకు దేవుడు నోవహునకు తన ఓడలోనికి ప్రతిజాతి జంతువులు, పక్షులు ఆడ, మగ వాటిని తెమ్మని చెప్పాడు?
   (ఆది 6 : 18)
10. ఎంతకాలము వరకు వర్షము కురియునని దేవుడు చెప్పాడు ?
    (ఆది 7 : 4)
11. ఓడ యొక్క తలుపు మూసివేసినది ఎవరు ?
    (ఆది 7 : 7)
12. వర్షము ఆగిపోయిన తరువాత ఏమి జరిగింది ?
    (ఆదికాండము 7వ అధ్యాయం)
13. నీరు ఇంకి పోయినట్లుగా నోవహు ఎలాగు తెలుసుకున్నాడు ?
    (ఆదికాండము 8వ అధ్యాయం)
14. ఓడలో నుండి బయటకు వచ్చినప్పుడు నోవహు ఏమిచేశాడు ?
    (ఆది 8 : 20)

15. జలప్రళయం తరువాత దేవుడు నోవహుతోను అతని కుమారులతోను ఎలాంటి సంబంధాన్ని కలిగి యున్నాడు ?
    (ఆది 9 : 7)
16. దేవుడు నోవహుతోను అతని కుమారులతోను చేసిన వాగ్ధానమేమిటి ?
    (ఆది 9 : 7, 11)
17. దేవుడు తన వాగ్ధానమునకు గురుతుగా/నోవహునకు చేపించినది ఏమిటి ?
    (ఆది 9 : 13)

**<u>చర్చనీయాంశాలు :</u>**

1. మానవుల పాపపు హృదయాలను చూచినపుడు దేవుడు ఏమి కనుగొన్నాడు ?
    (ఆది 6 : 5-6)
2. దుష్టత్వమునకు దేవుని యొక్క స్పందనను గూర్చి ఈ పాఠము నుండి మనము ఏమి నేర్చుకొనగలము?
    (ఆది 6 : 5-8, 2 పేతురు 3 : 3-7)
3. దేవుడు మాన వైపు చూచినపుడు దేవుని కనుల యెదుట మనలను నీతి మంతులుగా చేయునది ఏమిటి ?
    (ఆది 6 :9-10)        (హెబ్రి 11 : 7)
4. దేవునితో నడవడమనగా అర్ధమేమిటి ?
    (ఆది 6 :9)
5. జలప్రళయము నుండి నోవహును అతని కుటుంబాన్ని దేవుడు రక్షించుటను బట్టి దేవుని యొక్క గుణమును గూర్చి మనము ఏమి నేర్చుకొనగలము ?
    (ఆది 6 : 13-19)
6. దేవుడు తన నమ్మకత్వాన్ని చూపుటకు నీ జీవితము నుండి కొన్ని ఉదాహరణలు ఏమిటి ?
7. విశ్వసులకు యేసు ఏ విధమైన ఓడగా వున్నాడు ?
    (2 పేతురు 3 : 20 -21)
8. సంఘ స్థాపనకు దేవుడను గ్రహించిన ఓడ ఏమిటి ?
    (మత్తయి 28 : 19 - 20)
9. దేవునికి నోవహు యొక్కదేవతా స్థంభము యొక్క సమాంతరత ఏమిటి ?
    (ఆది 8:20)
10. ఇంద్రదనుస్సు మనకు ఇచ్చే అర్ధమేమిటి ?
    (ఆది 9 : 13)
11. జీవితములోని ప్రళయములు నుండి దేవుడు సంరక్షించినపుడు మనము కలిగియుండ గలిగే స్పందన ఏమిటి ?

## 5. అబ్రహాము పిలుపు ఆది 12 : 1-8, 15 : 1-6

**ఆది కాండము 12**

1. యెహూవా - నీవు లేచి నీ దేశము నుండియు నీ బంధువుల యొద్ద నుండియు నీ తండ్రి ఇంటి నుండియు బయలు దేరి నేను నీకు చూపించు దేశమునకు వెళ్లుము.
2. నిన్ను గొప్ప జనముగా చేసి నిన్ను ఆశీర్వదించి నీ నామమును గొప్ప చేయుమను నీవు ఆశీర్వాదముగా నుందువు.
3. నిన్ను ఆశీర్వదించు వారిని ఆశీర్వదించెదను ; నిన్ను దూషించువాని శపించెదను ; భూమి యొక్క సమస్త వంశములన్నియు నీయందు ఆశీర్వదించబడునని అబ్రాముతో అనగా
4. యెహూవా అతనితో చెప్పిన ప్రకారము అబ్రాము వెళ్లెను. లోతు అతనితో కూడా వెళ్లెను. అబ్రాము హారాను నుండి బయలుదేరినప్పుడు డెబ్బదియైదేండ్ల యీడు గలవాడు.
5. అబ్రాము తన భార్యయయిన శారయిని తన సహూదరుని కుమారుడయిన లోతును, హారానులోతానును వారును. ఆర్జించిన యావదాస్తిని వారు సంపాదించిన సమస్తమైన వారిని తీసికొని కనాను దేశమును వెళ్లుటకు బయలుదేరి కనాను దేశమునకు వచ్చిరి.
6. అప్పుడు అబ్రాము షెకెము నందలి ఒక స్థలము దాక ఆ దేశ సంచారము చేసి మోరే దగ్గర నున్న సింధూర వృక్షము నొద్దకు చేరెను. అప్పుడు కనానీయులు ఆదేశములో నివసించిరి.
7. యెహూవా అబ్రామునకు ప్రత్యక్షమె - నీ సంతానమునకు ఈ దేశ మిచ్చెదనని చెప్పగా అతడు తనకు ప్రత్యక్షమైన యెహూవాకు ఒక బలిపీఠమును కట్టెను.
8. అక్కడ నుండి అతడు బయలుదేరి బేతేలుకు తూర్పుననున్న కొండకు చేరి పడమటనున్న బేతేలునకును తూర్పుననున్న హాయికిని మధ్యను గుడారము వేసి అక్కడ యెహూవాకు బలిపీఠమును కట్టి యెహోవా నామమున ప్రార్ధన చేసెను.

**ఆదికాండము 15**

1. ఇవి జరిగిన తరువాత యెహూవా వాక్యము అబ్రామునకు దర్శనమందు వచ్చి - అబ్రామా, భయపడకుము నేను నీకు కేడెము, నీ బహుమానము అత్యధికమగునని చెప్పెను.
2. అందుకు అబ్రాము - ప్రభువైన యెహూవా నాకేమి ఇచ్చిననేమి ? నేను సంతానము లేనివాడనై పోవుచున్నాను దమస్కు ఎలీ నా యింటి ఆస్తి కర్తయగును గదా యేజరే
3. మరియు అబ్రాము - ఇదిగో నీవు నాకు సంతానమియ్య లేదు గనుక నా పరివారములో ఒకడు నాకు వారసుడగునని చెప్పగా
4. యెహోవా వాక్యము అతని యొద్దకు వచ్చి - ఇతడు నీకు వారసుడు కాడు, నీ గర్భ వాసమున పుట్టబోవుచున్నవాడు నీకు వారసుడుగునని చెప్పెను.
5. మరియు అయిన వెలుపలికి అతని తీసుకుని వచ్చి - నీవు ఆకాశము వైపు తేరిచూచి నక్షత్రములను లెక్కించుటకు నీ చేతనైతే లెక్కించుమని చెప్పి - నీ సంతానము అలాగవునని చెప్పెను.
6. అతడు యెహోవాను నమ్మెను. ఆయన అది అతనికి నీతిగా ఎంచెను.

## 5. అబ్రహాము యొక్క పిలుపు

## (ఆది కాండం 12 : 1-8, 15 : 1-6)

## ధ్యానాంశపు - ప్రశ్నావళి

**పరిచయం :** (INTRODUCTION) :- నోవహు కాలములో జలప్రళయము జరిగిన అనేక సంవత్సరాల తరువాత ఒక మనుష్యుడుండెను. అతని పేరు అబ్రాము. ఇతను ఊరు అనే పట్టణము నుండి బయలుదేరి హారానులో వుండెను. అబ్రాము మరియు అతని భార్యయైన శారాయి వయస్సు గడిచిన వృద్దులు, వారికి పిల్లలు లేరు ఎందుకనగా శారాయి గొడ్రాలు. ఒక దినాన దేవుడైయైన యెహోవా అబ్రామును పిలిచి నేను సూచించబోవు దేశమునకు వెళ్ళుమని చెప్పెను. ఆ పిలుపు అబ్రాము మరియు ఆయన కుటుంబమునకు నిత్యమైన మార్పుకు నాంది అయింది. దేవుని పిలుపు ద్వారా మెస్సీయా రాకడ యొక్క ప్రణాళికను ఎంతో స్పష్టంగా దేవుడు బయలు పరిచాడు.

**గురి, ఆశయాలు :** (GOALS) :-

**జ్ఞానము :** (KNOWLEDGE) :- అబ్రహాము యొక్క విత్తనమైన యేసు ద్వార దేవుని వాగ్ధానము ప్రజలందరికి ఆశీర్వాదకరంగా యున్నదని గ్రహించుట.

బాధ్యతగా మరియు ఆధిక్యతగా దేవుడు తన వాగ్ధానములను మోయుచున్నాడని గుర్తించుట. మరియు దేవుని వాగ్ధానము ప్రజలందరికీ ఆశీర్వాదకరము.

**తీరు, విధము :** (ATTITUDE) :-

దేవుని వాగ్ధానము ద్వారా ఆయన నిన్ను అర్హునిగా చేయు ఏకైక వ్యక్తి అని నమ్ముట.

దేవుని ప్రణాళిక యందు విశ్వాసముంచుట.

**కార్యాలు :** (ACTIONS) :- ఆయన (దేవుడు) అడిగిన దానికి ఏ విధమైన తిరుగు ప్రశ్నలు వేయకుండ ఆయనకు లోబడి ఆయనను ఆరాదించవలెను.

దేవుడు వెళ్ళమని చెప్పిన స్థలానికి నిస్సందేహంగా వెళ్ళవలెను.

మనము పొందిన ఆశీర్వాదాలను విస్తరింపచేయవలెను.

**జ్ఞాపకముంచుకొనవలసిన వాక్య భాగాలు :-**

నిర్గమ 4 : 12 "కాబట్టి వెళ్ళుము, నేను నీ నోటికి తోడై యుండి, నీవు ఏమి పలక వలసినది నీకు బోధించెదనని అతనితో చెప్పెను".

హెబ్రి 11 : 8 " అబ్రహాము పిలువబడినప్పుడు విశ్వాసమును బట్టి ఆ పిలుపునకు లోబడి తాను స్వాస్థ్యముగా పొందనైయున్న ప్రదేశమునకు బయలు వెళ్ళెను. మరియు ఎక్కడికి వెళ్ళవలెనో అది ఎరుగక బయలు వెళ్ళెను.

**ధ్యానము కొరకైన లేఖన బాగాలు :-**

ఆది 15 : 13-15, 17 : 1-22, యోబు 42 : 1-2,

హెబ్రి 11 : 8-13, రోమా 4 : 1-25.

**పాఠము నందలి ప్రశ్నలు :**

1. అబ్రామును పిలిచినది ఎవ్వరు ?
   (ఆది 12 : 1)
2. అబ్రామునకు దేవుని యొక్క సూచనలు ఏమిటి ?
   (ఆది 12 : 1 )
3. దేనిని విడువమని దేవుడు అబ్రామునకు ఆజ్ఞాపించాడు ?
   (ఆది 12 : 1)
4. అబ్రహాము తానున్న స్థలాన్ని విడచి ఎక్కడికి బయలుదేరాడు ?
   (ఆది 12 : 1 )
5. అబ్రామునకు దేవుడు చేసిన వాగ్ధానము ఏమిటి ?
   (ఆది 12 : 2-3)
6. హారాను నుండి బయలు దేరినపుడు అబ్రాము యొక్క వయస్సు ఎంత ?
   (ఆది 12 : 4 )    (75 సం॥రాలు )
7. అబ్రాముతో పాటు బయలుదేరినది ఎవరు ?
   (ఆది 12 : 4-5)
8. దేవుడు అబ్రామునకు మరల ఎప్పుడు ప్రత్యక్షమయ్యాడు ?
   (ఆది 12 : 6-7, 5)
9. అబ్రాము వెళ్లబోవు దేశమునకు సంబంధించి దేవుడు అబ్రామునకు చేసిన వాగ్దానము ఏమిటి?
   (ఆది 12 : 7)
10. దేవుడు అబ్రాముకు అతని సంతానము ఈ దేశము నిచ్చెదనని వాగ్ధానము చేసిన తరువాత అక్కడ అబ్రహాము ఏమి చేశాడు ?
   (ఆది 12 : 7-8)
11. దర్శనములో దేవుడు అబ్రామునకు చేసిన వాగ్దానము ఏమిటి ?
   (ఆది 15 :1)
12. అబ్రామునకు సంబంధించినది ఏమైయున్నది ?
   (ఆది 15 : 2, 3)
13. తన సంతానపు మందకు బాధ్యత వహించునది ఎవరని అబ్రహాము నమ్మాడు ?
   (ఆది 15 :3)
14. అబ్రహాము యొక్క అనుమానాన్ని తొలగించుటకు మరియు అతని యొక్క వాగ్ధానపు ముద్రగా దేవుడు అబ్రాము ఏమి చెప్పియుండెను ?
   (ఆది 15 :4)
15. దేవుడు అబ్రాము వెలుపటికి తీసుకొని వెళ్లి ఆకాశము వైపు చూపించి తన సంతానము దేనివలె అగునని పోల్చి చెప్పాడు ?
   (ఆది 15 : 5)
16. దేవుడు ఎందువలన అబ్రాము నీతిమంతుడని దేవుడు నిర్ధారించాడు ?
   (ఆది 15 : 6)

**<u>చర్చనీయాంశాలు:</u>**

1. ఈ దినాల్లో ఏ విధంగా దేవుడు మనలను పిలుస్తాడు ?
   (ఆది 12 : 1)
2. దేని కొరకైన దేవుడు మనలను పిలినపుడు తప్పక మన స్పందన ఎలాగు ఉండాలి ?
   (ఆది 12 : 1-4)
3. అబ్రామును హారాను విడిచి రమ్మని పిలిచినట్టుగా, దేనిని విడిచిపెట్టి వచ్చి ఆయనను వెంబడించుమని దేవుడు మనలను పిలుచుచున్నాడు ?
   (ఆది 12 : 1)
4. మనకు ఇవ్వబడిన ఆశీర్వాదము ఏమిటి ? ఆశీర్వాదాలను పొందడానికి మన బాధ్యతలు ఏమిటి?
   (ఆది 12 : 1-3)
5. దేవుడు మనలను పిలిచినపుడు, దేవుడు ఎక్కడికి నడిపిస్తాడో ఎల్లప్పుడు మనకు తెలియునా ?
   (ఆది 12 : 1)
6. దేవుడు మనలను పిలిచినపుడు దేవుడు సిద్దపరిచే వాటిని గూర్చి ఈ పాఠమందు మనము ఏమి నేర్చుకొనగలము ?
   (ఆది 12 : 2-3, 7)
7. దేవుడు అబ్రామును పిలిచిపుడు ఆయన 75 సం॥లు గలవాడు, అబ్రామువలె మనలను ఎన్నుకొనడానికి దేవుడు ఏ అర్హతలు చూస్తాడు ?
   (ఆది 12 : 1-8)
8. దేవుడు తన పని కొరకు తన మహిమార్ధమై ఎవరిని ఏర్పరచుకొన సమర్దుడని సూచించుచున్నది?
   (ఆది 12 :4)
9. దేవుడు మనలను నడిపించునపుడు మనము ఎలాగు స్పందించాలి ?
   (ఆది 12 : 7-8)
10. నేను నీకు కేడెము, నీ బహుమానము అత్యదికమగును అనే మాట యొక్క భావమేమిటి ?
   (ఆది 15 :1)  (2 పేతురు  1: 3, ఫిలిప్పీ 4 : 19)
11. ఎప్పుడు దేవుడు మనలను నీతి మంతులుగా చూడగలడు ?
   (ఆది 15 :6)  (రోమా 4 : 1-5, 18-25, 5:1)
12. విశ్వాసమనగా నేమి ?
   (ఆది 15 :6)  (హెబ్రి 11 :1, 8-10)

## 6. ఇస్సాకు జననము ఆది 16-21.

**ఆదికాండము 16**

1. అబ్రాము భార్యయైన శారయి అతనికి పిల్లలు కనలేదు. ఆమెకు హాగరు అను ఐగుప్తీ యురాలైన దాసి యుండెను.
2. కాగా శారయి - ఇదిగో నేను పిల్లలు కనకుండ యెహోవా చేసియున్నాడు. నీవు దయచేసి నా దాసితో పొమ్ము : ఒక వేళ ఆమె వలన నాకు సంతానము కలుగవచ్చునని అబ్రాముతో చెప్పెను. అబ్రాము శారయి మాట వినెను.
3. కాబట్టి అబ్రాము కనాను దేశములో పదియేండ్లు కాపురమున్న తరువాత అబ్రాము భార్యయైన శారయి తన దాసియైన హాగరను ఐగుప్తీయురాలిని తీసికొని తన పెనిమిటియైన అబ్రామునకు భార్యగా ఉండునట్లు అతనికిచ్చెను.
4. అతడు హాగరుతో పోయినప్పుడు అది గర్భవతి ఆయెను. అది తాను గర్భవతి నైతినని తెలిసికొనినప్పుడు దాని యజమానురాలు దాని దృష్టికి నీచమైనదాయెను.
15. తరువాత హాగరు అబ్రామునకు కుమారుని కనెను. అబ్రాము హాగరు కనిన తన కుమారునికి ఇష్మాయేలను పేరు పెట్టెను.
16. హాగరు అబ్రామునకు ఇష్మాయేలును కనినప్పుడు అబ్రాము ఎనుబదియారు ఏండ్లవాడు.

**ఆదికాండము 17**

1. అబ్రాము తొంబది తొమ్మిది యేండ్ల వాడైనప్పుడు యెహోవా అతనికి ప్రత్యక్షమై నేను సర్వ శక్తి గల దేవుడను ; నా సన్నిధిలో నడుచుచు నిందా రహితుడవైయుండుము.
2. నాకును నీకును మధ్య నా నింబంధనను నియమించి నిన్ను అత్యధికముగా అభివృద్ధి పొందించెదనని అతనితో చెప్పెను.
3. అబ్రాము సాగిలపడియుండగా
4. దేవుడతనితో మాటలాడి - ఇదిగో నేను నియమించిన నా నిబందన నీతో చేసియున్నాను నీవు అనేక జనములకు తండ్రివగుదువు
5. మరియు ఇక మీదట నీ పేరు అబ్రాము అనబడదు ; నిన్ను అనేక జనములకు తండ్రినిగా నియమించితిని గనుక నీ పేరు అబ్రాహాము అనబడును.
8. నీకును నీతరువాత నీ సంతతికినీ నీవు పరదేశీవైయున్న దేశమును అనగా కనానను దేశమంతటిని నిత్య స్వాస్థ్యముగా ఇచ్చి వారికి దేవుడనై యుందునని అతనితో చెప్పెను.
10. నాకును నీకును నీ తరువాత నీ సంతతికినీ మధ్య మీరు గైకొనవలసిన నా నిబంధన యేదనగా - మీలో ప్రతి మగవాడును సున్నతి పొందవలెను.
15. మరియు దేవుడు - నీ భార్యయైన శారయి పేరు శారయి అనవద్దు, ఏలయనగా ఆమె పేరు శారా.
19. దేవుడు- నీ భార్యయైన శారా నిశ్చయముగా నీకు కుమారుని కనును, నీవతనికి ఇస్సాకు అను పేరు పెట్టుదువు ; అతని తరువాత అతని సంతానము కొరకు నిత్య నిబంధనగా నా నిబంధనను అతనితో స్థిర పరచెదను.

**ఆదికాండము 18**

1. మరియు మమ్రే దగ్గరనున్న సింధూరవనములో అబ్రాహాము ఎండవేళ గుడారపు ద్వారమందు కూర్చుని యున్నప్పుడు యెహోవా అతనికి కనబడెను.
2. అతడు కన్నులెత్తి చూచినప్పుడు ముగ్గురు మనుష్యులు అతని యెదుట నిలువబడియుండిరి. అతడు వారిని చూచి గుడారపు వాకిట నుండి వారిని ఎదుర్కొనుటకు పరుగెత్తి నేల మట్టుకు వంగి.
6. అబ్రాహాము గుడారములో నున్న శారా యొద్దకు త్వరగా వెళ్లి - నీవు త్వరపడి మూడు మానికల మెత్తని పిండి తెచ్చి పిసికి రొట్టెలు చేయుమని చెప్పెను.
7. మరియు అబ్రాహాము పశువులు మందకు పరుగెత్తి ఒక మంచి లేత దూడను తెచ్చి ఒక పనివాని కప్పగించెను. వాడు దాని త్వరగా సిద్దపరచెను.
8. తరువాత అతడు వెన్నను పాలను తాను సిద్దము చేయించిన దూడను తెచ్చి వారి యెదుట పెట్టి వారు భోజనము చేయు చుండగా వారి యొద్ద ఆ చెట్టు క్రింద నిలుచుండెను.
9. వారతనితో నీ భార్యయైన శారా ఎక్కడనున్న దని అడుగగా అతడు - అదిగో గుడారములో నున్నదని చెప్పెను.
10. అందుకాయన - మీదటికి ఈ కాలమున నీ యొద్దకు నిశ్చయముగా మరల వచ్చెదను. అప్పుడు నీ భార్యయైన శారాకు ఒక కుమారుడు కలుగునని చెప్పెను. శారా ఆయన వెనుక నుండిన గుడారపు ద్వారమందు వినుచుండెను.
11. అబ్రహామును శారాయును బహుకాలము గడచిన వృద్దులై యుండిరి. స్త్రీ ధర్మము శారాకు నిలిచి పోయెను గనుక
12. శారా - నేను బలము ఉడిగిన దాననైన తరువాత నాకు సుఖము కలుగునా? నా యజమానుడును వృద్దుడై యున్నాడు కదా అని తనలో నవ్వు కొనెను.
13. అంతట యెహోవా అబ్రాహాముతో - వృద్దురాలనైన నేను నిశ్చయముగా ప్రసవించెదనా అని శారా నవ్వనేల ?
14. యెహోవాకు అసాధ్యమైనది ఏదైనానున్నదా ? మీదటికి ఈ కాలమున నిర్ణయ కాలమందు నీ యొద్దకు తిరిగి వచ్చెదను. అప్పుడు శారాకు కుమారుడు కలుగుననెను.
15. శారా భయపడి - నేను నవ్వలేదని చెప్పగా ఆయన - అవును నీవు నవ్వితివనెను.

**ఆదికాండము 21**

1. యెహోవా తాను చెప్పిన ప్రకారము శారాను దర్శించెను. యెహోవా తానిచ్చిన మాట చొప్పున శారాను గూర్చి చేసెను.
2. ఎట్లనగా దేవుడు అబ్రహాముతో చెప్పిన నిర్ణయ కాలములో శారా గర్భవతియై అతని ముసలి తనమందు అతనికి కుమారుని కనెను.
3. అప్పుడు అబ్రాహాము తనకు పుట్టినవాడును తనకు శారా కనిన వాడునైన తన కుమారునికి ఇస్సాకు అని పేరు పెట్టెను.
4. మరియు దేవుడు అబ్రహాముకాజ్ఞాపించిన ప్రకారము అతడు ఎనిమిది దినములవాడైన ఇస్సాకు అను తన కుమారునికి సున్నతి చేసెను.
5. అబ్రాహాము కుమారుడైన ఇస్సాకు అతనికి పుట్టినప్పుడు అతడు నూరేండ్లవాడు.
6. అప్పుడు శారా - దేవుడు నాకు నవ్వు కలుగచేసెను. విను వారెల్ల నా విషయమై నవ్వుదురనెను.
7. మరియు శారా పిల్లలకు స్తన్యమిచ్చునని యెవరు అబ్రాహాముతో చెప్పను అతని ముసలి తనమందు కుమారుని కంటిని గదా ? అనెను.

# 6. ఇస్సాకు జననము
## ( ఆది 16 - 21 అధ్యాయాలు )
## ధ్యానాంశపు - ప్రశ్నావళి

**పరిచయం :** (INTRODUCTION) :- దేవుని పిలుపు మేరకు హారాను ప్రాంతము నుండి బయలు దేరిన సమయములో దేవుడు అబ్రామునకు ప్రత్యక్షమైన తరువాత ఇరువది నాలుగు సంవత్సరాలు గడిచిపోయాయి. ఇప్పుడు దేవుడు అబ్రామును అబ్రహాముగా పేరును మార్చెను. అబ్రహాము అనగా అనేక జనములకు తండ్రి అని అర్ధము. ఆకాశ నక్షత్రముల వలె నీ సంతానమును విస్తరింపజేసెదనని దేవుడు అబ్రహామునకు వాగ్ధానము చేసియుండెను. అబ్రహాము 86 సం॥ల వరకు వాగ్ధానాల నెరవేర్పుకొరకకు వేచియుండెను. అయినను ఆయన భార్యయైన శారాయి ఇంకను గర్భము ధరించలేదు. తదుపరి పదకొండు సం॥ల తరువాత కుమారుడు కలుగుననే వాగ్ధానము పొందెను. ఏమైనప్పటికి దేవుడు తన వాగ్ధానము శారా ద్వారా అబ్రహామునకు నెరవేర్చెను. మరియు స్త్రీ సంతానమును దాస్య విముక్తి చేయు మెస్సీయాగా ఆ వాగ్ధానము నెరవేర్చబడవలసియున్నది.

**గురి, ఆశయాలు :** (GOALS) :-

**జ్ఞానము :** (KNOWLEDGE) :-

దేవుని యొక్క వాగ్ధానము ఎన్నటికినీ నిరర్ధకముకాదు, తన చిత్తానుసారంగా తగిన సమయమందు తప్పక నెరవేర్చబడునని జ్ఞాపకముంచుకొనుట.

మనము ధర్మశాస్త్రమునకు దాసులమైనప్పటికినీ, ఇష్మాయేలు వలె, ఇస్సాకు వలె వాగ్ధానము క్రింద స్వాతంత్ర్యమును గుర్తించుట.

**తీరు, విధము :** (ATTITUDE) :-

ఆయన వాక్యము ద్వారా అనగా యేసునందు ప్రతి వాగ్ధానము నమ్ముట.

దేవుడు నీ పట్ల కలిగియున్న వాగ్ధానాలనెరవేర్పునకై దేవుని యందు విశ్వాసముంచుట.

**కార్యాలు :** (ACTIONS) :-

స్వ మార్గముల వైపు తిరగక దేవుని యొక్క సమకూర్పు కొరకు వేచి యుండుట.

దేవుని వాక్యమును జాగ్రత్తగా వినుట మరియు పూర్ణ హృదయముతో ఆయనను వెంబడించుట.

**జ్ఞాపకముంచుకోవలసిన వాక్య బాగాలు :-**

గలతీ 4 : 31. " కాగా సహోదరులారా, మనము స్వతంత్రురాలి కుమారులము గాని దాసి కుమారులము కాము".

యిర్మియా 17 : 7 "యెహోవాను నమ్ముకొనువాడు ధన్యుడు, యెహోవా వానికి ఆశ్రయముగా నుండును".

మీకా 7 : 7 " అయినను యెహోవా కొరకు నేను ఎదురు చూచెదను, దక్షణ కర్తయగు నా దేవుని కొరకు నేను కనిపెట్టియుందును. నాదేవుడు నా ప్రార్ధన నాలకించును".

**ధ్యానము కొరకైన లేఖన బాగాలు :**

గలతీ 4 : 22-31, సామె 3 : 5-6, యెషయా 40 : 28-31, రోమా 4 : 18-21,
గలతీ 3 : 6-9, హెబ్రీ 11 : 11-13, యాకోబు 1 : 2-4.

**పాఠము నందలి ప్రశ్నలు :**

1. దేవుడు అబ్రహాము, శారాలకు కుమారుని గూర్చిన వాగ్దానము వెంటనే నెరవేర్చాడా ?
   (ఆది 16 : 1 లేదు)
2. పిల్లలు లేనందుకు శారాయి ఎవరిని నిందించింది ?
   (ఆది 16 : 2 )
3. వారి వాగ్ధానమును పొందుకొనడములో ఆలస్యమైనపుడు - అబ్రహాము మరియు శారా చేయడానికి ప్రయత్నించిన పని ఏమిటి ?
   (ఆది 16 : 1-15)
4. ఎంతకాలము వరకు అబ్రహాము, శారా వారా వాగ్ధానపు నెరవేర్పు కొరకు వేచి యుండిరి ?
   (ఆది 16 : 3) (11 సం॥రాలు)
5. అబ్రహాము, శారాల పని ప్రణాళిక యొక్క ఫలితము ఏమిటి ?
   (ఆది 16 : 4, 15)
6. 99 సం॥ల వయస్సులో అబ్రహామునకు ఏమి సంభవించినది :
   (ఆది 17 : 1-10)
7. అబ్రహాముతో దేవుడు ఎలాగు తన నిబంధనను నిశ్చయించెను ?
   (ఆది 17 : 5, 10 )
8. తన ఇంటిలోని మగవారందరి నిమిత్తము అబ్రహామునకు దేవుని యొక్క ఆజ్ఞ ఏమిటి ?
   (ఆది 17 : 10, 21 : 4)
9. అబ్రహాము భార్య యగు శారా గురించి అబ్రహాముకు దేవుడు ఏమని వాగ్ధానము చేసియున్నాడు?
   (ఆది 17 : 16)
10. అబ్రహాము, శారా దేవుని మాట విన్నప్పుడు ఏమి చేసిరి ? ఎందుకు ?
    (ఆది 17 : 17-19, 18 : 1-12)
11. అబ్రహాము, శారాల అపనమ్మకానికి దేవుడు చెప్పినది ఏమిటి ?
    (ఆది 17 : 19, 18 : 13-14)
12. కుమారుని అనుగ్రహించడము గురించి దేవుడు అబ్రహామునకు శారాకు వాగ్ధానమును ఇచ్చియున్నాడా ?
    (ఆది 21 : 1-2) (అవును)
13. కుమారుడు కలిగినపుడు అబ్రహాము, శారాల వయస్సు ఎంత ?
    (ఆది 17 : 17) (అబ్రహాముకు 100 సం॥లు, శారాకు 90 సం॥లు)
14. కుమారునికి, శారా, అబ్రహాము ఏ పేరు పెట్టిరి ?
    (ఆది 21 : 3, 6) (ఇస్సాకు)

**<u>చర్చనీయాంశాలు:</u>**

1. దాసితో అబ్రహాము నిద్రించడము తప్పా? ఒప్పా ? ఎందుకు ?
   (ఆది 16 : 1-4, సామె 3 :5-6)
2. దాసి కుమారునికి స్వతంత్రురాలి కుమారునికి మధ్య గల అర్థము ఏమిటి ?
   (గలతీ 4 : 22-31)
3. కుమారుని వాగ్ధానము నెరవేర్పులో దేవుని వాగ్ధానము యొక్క పాత్ర ఏమిటి ?
   (ఆది 17 : 3-5, 8)
4. దేవుని సమయము కొరకు అబ్రహాము, శారా వేచి యుండడము గురించి ఈ పాఠములో నేర్చుకునే ప్రాముఖ్యమైన విషయము ఏమిటి ?
5. సమయముల కొరకు వేచియుండడము ద్వారా మనలో దేవుడు అభివృద్ధి పరచునది ఏమిటి ?
   (యాకోబు 1 : 2 , 4, 12)
6. ఆయన (దేవుని) కొరకు వేచి యుండడములో మనము అపజయముపాలైనపుడు దేవుడు ఎలాగు స్పందిస్తాడు ?
   (ఆది 17 : 1-10, 18 : 13-15)
7. క్రైస్తవులుగా మనతో దేవుడు చేసిన నిబంధన ఏమిటి ?
   (గలతీ 3 : 26-29, కొలొస్స 2 : 11-12)
8. ఏ విధంగా మనము అబ్రహాము, శారాల వలే అవిశ్వాసముతో మన జీవితాలలో దేవుని మాటను ఎలా అపహాస్యము చేయుచుంటాము?
9. దేవునికి అసాధ్యమైనది ఏదైనా ఉన్నదా ?
   (లేదు) (ఆది 18 : 14)
10. దేవుని వాగ్ధానాలను గురించి మరియు ఆయన నమ్మకత్వాన్ని గూర్చి ఈ పాఠములో మనము ఏమి నేర్చుకొనగలము ?
   (యిర్మియా 17 : 7)

## 7. అబ్రహాము యొక్క విశ్వాసము పరీక్షింపబడుట

## ఆది 22వ అధ్యాయము

**ఆదికాండము 22**

1. ఆ సంగతులు జరిగిన తరువాత దేవుడు అబ్రాహామును పరిశోధించెను ఎట్లనగా ఆయన - అబ్రాహామా, అని పిలువగా అతడు - చిత్తము ప్రభువా అనెను.
2. అప్పుడాయన - నీకు ఒక్కడైయున్న నీ కుమారుని అనగా నీవు ప్రేమించు ఇస్సాకును తీసికొని మోరియా దేశమునకు వెళ్లి అక్కడ నేను నీతో చెప్పబోవు పర్వతములలో ఒకదాని మీద దహన బలిగా అతనినర్పించుమని చెప్పెను.
3. తెల్లవారినప్పుడు అబ్రాహాము లేచి తన గాడిదకు గంతకట్టి తన కుమారుడగు ఇస్సాకును వెంటబెట్టుకుని దహన బలి కొరకు కట్టెలు చీల్చి లేచి దేవుడు తనతో చెప్పిన చోటికి వెళ్లెను.
4. మూడవ నాడు అబ్రాహాము కన్నులెత్తి దూరము నుండి ఆ చోటు చూచి
5. తన పనివారితో - మీరు ఈ గాడిదతో ఇక్కడనే వుండుడి, నేనును ఈ చిన్న వాడును. అక్కడికి వెళ్లి (దేవునికి) మ్రొక్కి మరలా మీ యొద్దకు వచ్చెదమని చెప్పి
6. దహన బలికి కట్టెలు తీసుకొని తన కుమారుడగు ఇస్సాకు మీద పెట్టి తన చేతితో నిప్పును కత్తిని పట్టుకొని పోయెను వారిద్దరు కూడి వెళ్ళు చుండగా
7. ఇస్సాకు తన తండ్రియైన అబ్రాహాముతో - నా తండ్రి అని పిలిచెను. అందుకతడు - ఏమి నా కుమారుడా అనెను అప్పుడతడు - నిప్పును కట్టెలును వున్నవి గాని దహన బలికి గొర్రె పిల్ల ఏది అని అడుగగా
8. అబ్రాహాము - నా కుమారుడా దేవుడే దహన బలికి గొర్రె పిల్లను చూచుకొనునని చెప్పెను.
9. అలాగు వారిద్దరు కూడా వెళ్లి దేవుడు తనతో చెప్పిన చోటికి వచ్చినప్పుడు అబ్రాహాము అక్కడ బలిపీఠమును కట్టి కట్టెలు చక్కగా పేర్చి తన కుమారుడగు ఇస్సాకును బంధించి ఆహా బలి పీఠముపైన కట్టెల మీద వుంచెను.
10. అప్పుడు అబ్రాహాము తన కుమారుని వధించుటకు తన చెయ్యి చాపి కత్తి పట్టుకొనగా
11. యెహోవా దూత పరలోకము నుండి అబ్రాహామా అబ్రాహామా అని అతని పిలిచెను ; అందుకతడు - చిత్తము ప్రభువా అనెను.
12. అప్పుడు ఆయన - ఆ చిన్న వాని మీద చెయ్యి వేయకుము, అతని నేమియు చేయకుము, నీకు ఒక్కడైయున్న నీ కుమారుని నాకియ్య వెనుతీయలేదు గనుక నీవు దేవునికి భయపడువాడనని యిందువలన నాకు కనబడుచున్నదనెను.
13. అప్పుడు అబ్రాహాము కన్నులెత్తి చూడగా పొదలో కొమ్ములు తగులు కొనియున్న ఒక పొట్టేలు వెనుక తట్టున కనబడెను. అబ్రాహాము వెళ్లి ఆ పొట్టేలును పట్టుకొని తన కుమారునికి మారుగా పెట్టి దహనబలిగా అర్పించెను.
14. అబ్రాహాము ఆ చోటికి యెహోవా యీరే అను పేరు పెట్టెను అందుచేత - యెహోవా పర్వతము మీద చూచుకొనును అని నేటి వరకు చెప్పబడును.

15. యెహోవా మాత రెండవ మారు పరలోకము నుండి అబ్రాహమును పిలి యిట్లనెను
16. నీవు నీకు ఒక్కడే అయ్యున్న నీ కుమారుని ఇయ్య వెనుక తీయ్యక ఈ కార్యము చేసినందున
17. నేను నిన్ను ఆశీర్వదించి ఆకాశ నక్షత్రముల వలెను సముద్ర తీర మందలి యిసుకవలెను నీ సంతానమును నిశ్చయముగా విస్తరింప చేసెదను ; నీ సంతతి వారు తమ శత్రువుల గనివి స్వాధీనపరచుకొందురు
18. మరియు నీవు నా మాట వినినందున భూలోకములోని జనములన్నియు నీ సంతానము వలన ఆశీర్వదించబడును నాతోడని ప్రమాణము చేసియున్నానని యెహోవా సెలవిచ్చెననెను.
19. తరువాత అబ్రాహాము తన పనివారి యొద్దకు తిరిగి రాగా వారు లేచి అందరును కలిసి బెయేర్షెబాకు వెళ్లిరి. అబ్రాహాము బెయేర్షెబాలో నివసించెను.

## 7. అబ్రహాము యొక్క విశ్వాసము పరీక్షింపబడుట
## ( ఆదికాండము 22వ అధ్యాయం )
## ధ్యానాంశపు - ప్రశ్నావళి

**పరిచయం :** (INTRODUCTION) :- చివరకు అబ్రహామునకు 100 సం॥ల ప్రాయములో కుమారుడను గ్రహింపబడిన తరువాత భీతి గొలిపే విషయాన్ని దేవుడు అబ్రహాముని కోరాడు. అదేమనగా నీ ఒక్కగానొక్క కుమారుడైన ఇస్సాకును తనకు బలిగా అర్పింపవలెనని. ఇది భయంకరమైన వార్త ఎందుకనగా ఇస్సాకు దేవుని వాగ్ధానానికి వారసుడు అతని ద్వారా దేవుని ఆశీర్వాదము వెల్లడి కావలసి వుంది. అబ్రహాము అతి కష్టమైన సవాలు ఎదుర్కొన్నాడు అదేమనగా దేవునగా దేవుని లోబడడమా, లేక తనకు కలిగిన ఒక్కగానొక్క కుమారుని ప్రేమించడమా, ఏది ఏమైనప్పటికీ దేవునికి లోబడి తాను కోరిన విధంగా చేయడము నిస్సందేహంగా వ్యవహరించాడు. ఇస్సాకు అర్పణ రాబోవు మెస్సీయ యొక్క మరణమునకు ఒక పట్టిక వంటిది.

**గురి, ఆశయాలు :** (GOALS) :-

**జ్ఞానము :** (KNOWLEDGE) :-

అబ్రహాము యొక్క ఒక్కగానొక్క కుమారుని అర్పణనర్పించి మరల తిరిగి పొందాడు, దానికి బదులుగా దేవుడు తన అద్వితీయ కుమారుడైన యేసుక్రీస్తును మర కొరకు అర్పించాడని గుర్తించుట.

మన స్థానములో అర్పింపబడిన గొర్రె పిల్ల యేసు అని గ్రహించుట. దేవుడు ప్రతి అవసరతలను సమకూర్చువాడు.

**తీరు, విధము :** (ATTITUDE) :-

పరిస్థితులు ప్రతి కూలంగా వున్నప్పటికీ దేవుని యందు విశ్వాసముంచుట, మరియు మన హృదయాభిలాషను బట్టి గాక దేవుని చిత్తానికి అనుగుణంగా నడుచుకొనుట.

దేవుడు యేసుక్రీస్తు నందు మన ప్రతి అవసరతను తీర్చేవాడని యెహోవా యీరే అని నమ్ముట.

దేవుడు మన కొరకు తన ప్రియ కుమారుని ఇచ్చియున్నాడని ఎరుగుట.

**కార్యాలు :** (ACTIONS) :-

దేవుడు ఆజ్ఞను ఇచ్చినప్పుడు ఆయన ఏదైనా సమకూర్చగల సమర్ధుడని ఎంచి వెంటనే ఆయన లోబడవలెను.

దేవుని వాక్యమును జాగ్రత్తగా వినవలెను. తద్వారా ఆయన స్వరమును మరియు నడిపింపును గుర్తించగలము.

**జ్ఞాపకముంచుకోవలసిన వాక్య బాగాలు :-**

యోబు 1 : 21 " నేను నా తల్లి గర్భములో నుండి దిగంబరినై వచ్చితిని, దిగంబరినై అక్కడికి తిరిగి వెళ్లెదను, యెహోవా ఇచ్చెను యెహోవా తీసుకొనిపోయెను. యెహోవా నామమునకు స్తుతి కలుగును గాక".

యెషయా 53 : 6 " మనమందరము గొర్రెల వలె త్రోవ తప్పిపోతిమి మనలో ప్రతి వాడును తనకిష్టమైన త్రోవకు తొలిగెను యెహోవా మన యందరి దోషమును అతని మీద మోపెను".

**<u>ధ్యానము కొరకైన లేఖన బాగాలు :</u>**

హెబ్రీ 11 : 17-19, యోబు 1 : 21, రోమా 4 : 17-18,
గలతీ 3 : 6-9, యాకోబు 2 : 21 -23

**<u>పాఠము నందలి ప్రశ్నలు :</u>**

1. అబ్రహామును పరీక్షించిన ఒకే ఒకరు ఎవరు ?
   (ఆది 22 : 1)
2. దేవుడు అబ్రహామునకు ఇచ్చిన ఆజ్ఞ ఏమిటి ?
   (ఆది 22 :2)
3. తన కుమారుని బలి అర్పించు అని దేవుడు కోరినపుడు అబ్రహాము ఏమి చేశాడు ?
   (ఆది 22 :3)
4. అబ్రహాము తాను తన కుమారుడైన ఇస్సాకు మోరియా పర్వతమునకు వెళ్లేటప్పుడు అబ్రహాము తన దాసునికి ఏమి చెప్పాడు ?
   (ఆది 22 : 4)
5. మోరియా పర్వతము పైన బలికి అవసరమైనది ఏమిటి ?
   (ఆది 22 : 6-8) (అగ్ని, కట్టెలు, కత్తి మరియు గొర్రెపిల్ల)
6. మోరియా పర్వతము మీదకు వెళ్లేటప్పుడు అబ్రహాము గొర్రెపిల్లను తీసుకొని వెళ్ళాడా ?
   (ఆది 22 : 8) (లేదు)
7. గొర్రెపిల్లను ఎవరు చూచుకొంటారని అబ్రహాము చెప్పారు ?
   (ఆది 22 : 8)
8. బలి అర్పించడానికి అబ్రహాము, ఇస్సాకు పర్వతమునకు చేరుకోగా జరిగినది ఏమిటి ?
   (ఆది 22 : 9)
9. దేవదూత అబ్రహాము పిలిచినపుడు అబ్రహాము ఏమి చేయుచుండెను ?
   (ఆది 22 : 10-11)
10. దేవదూత అబ్రహాముతో ఏమి చెప్పింది ?
   (ఆది 22 : 12)
11. అబ్రహాము తన ప్రక్కనే దేనిని చూశాడు ?
   (ఆది 22 :13)
12. బలి అర్పణ ముగిసిన తరువాత మోరియా పర్వతమును అబ్రహాము ఏమని పిలిచాడు ?
   (ఆది 22 : 14)
13. దేవదూత రెండవసారి అబ్రహామునకు ఏమి చెప్పింది ?
   (ఆది 22 : 15-18)

**<u>చర్చనీయాంశాలు:</u>**

1. ఎందుకు దేవుడు మనలను పరీక్షిస్తాడు ?

   (ఆది 22 : 1) (యాకోబు 1 : 2-3)

2. దేవుడు అబ్రహముతో తన కుమారుని బలిగా కోరినపుడు ఏ విధంగా అబ్రహము స్పందించాడు?

   (ఆది 22 :1 )

3. దేవుడు తన కొరకు మన నుండి ఏదైనా అడిగినపుడు మన యొక్క సాధ్యమైన బాధ్యతలు ఏమిటి?
4. హెబ్రి 11 : 17-19 చదవండి, దేవుడు వెళ్ళమని చెప్పినపుడు అబ్రహాము ఏమి ఆలోచించాడు?
5. అబ్రహము యొక్క పరీక్షల నుండి దేవుని యొక్క గుణమును గూర్చి మనము నేర్చుకొనేది ఏమిటి?

   (ఆది 22 : 5)

6. కష్టమైన చేయవలసినదిగా దేవుడు ఆజ్ఞాపించినపుడు క్రైస్తవులుగా మనము ఎలా స్పందించుచున్నాము?

   (ఆది 22 : 3)

7. ఇస్సాకు అర్పణ ఎలాగు యేసుక్రీస్తు అర్పణకు ముంగుర్తుగా వున్నది ?
8. బల్యర్పణకు దేవుడు సమకూర్చిన విధమును బట్టి దేవుని గుణమును గూర్చి మనము నేర్చుకొనేది ఏమిటి ?

   (ఆది 22 : 13 )

9. మన పిల్లలను దేవుడు బలికోరతాడా ?

   (యిర్మియా 19 : 4-5) (కోరడు)

## 8. యాకోబు మరియు ఏశావు వాగ్ధానము మరియు నిబంధన

## ఆది 25 : 19-34

**ఆదికాండము 25**

19. అబ్రహాము కుమారుడగు ఇస్సాకు వంశావళియిదే. అబ్రాహాము ఇస్సాకును కనెను.

21. ఇస్సాకు భార్య గొడ్రాలు గనుక అతడు ఆమె విషయమై యెహోవాను వేడుకొనెను. యెహోవా అతని ప్రార్ధన వినెను గనుక అతని భార్యయైన రిబ్కా గర్భవతి ఆయెను.

22. ఆమె గర్భములో శిశువులు ఒకనితో నొకడు పెనుగు లాడిరి గనుక ఆమె - ఈలాగైతే నేను బ్రతుకుట యెందుకని అనుకొని ఈ విషయమై యెహోవాను అడుగ వెళ్లెను అప్పుడు యెహోవా ఆమెతో నిట్లనెను.

23. రెండు జనములు నీ గర్భములో కలవు. రెండు జనపదములు నీ కడుపులో నుండి ప్రత్యేకముగా వచ్చును. ఒక జనపదము కంటే ఒక జనపదము బలిష్టమై యుండును. పెద్దవాడు చిన్న వానికి దాసుడుగును అనెను.

24. ఆమె ప్రసూతి కావలసిన దినములు నిండినప్పుడు ఆమె గర్భమందు కలవారు వుండిరి.

25. మొదటివాడు ఎర్రనివాడుగా బయటికి వచ్చెను. అతని ఒళ్లంతయు రోమ వస్త్రమువలె నుండెను గనుక అతనికి ఏశావు అను పేరు పెట్టిరి.

26. తరువాత అతనికి సహోదరుడు బయటికి వచ్చినప్పుడు అతని చెయ్యి ఏశావు మడిమెను పట్టుకొని యుండెను. గనుక అతనికి యాకోబు అను పేరు పెట్టబడెను. ఆమె వారిని కనినప్పుడు ఇస్సాకు అరువది యేండ్లవాడు.

27. ఆ చిన్నవాడు ఎదిగినప్పుడు ఏశావు వేటాడుట యందు నేర్పరియై అరణ్యవాసిగా నుండెను. యాకోబు సాధువై గుడారాములలో నివసించుచుండెను.

28. ఇస్సాకు ఏశావు తెచ్చిన వేట మాంసమును తినుచుండెను. గనుక అతని ప్రేమించెను. రిబ్కా యాకోబును ప్రేమించెను.

29. ఒకనాడు యాకోబు కలగూరవంటకము వండుకొనుచుండగా ఏశావు అలసినవాడై పొలములో నుండి వచ్చి

30. నేను అలసియున్నాను, ఆ యెర్ర యెర్రగా నున్న దానిలో కొంచెము దయచేసి నాకు పెట్టుమని అడిగెను, అందుచేత అతని పేరు ఎదోము అనబడెను.

31. అందుకు యాకోబు - నీ జ్యేష్ఠత్వము నేడు నాకిమ్మని అడుగగా,

32. ఏశావు - నేను చావబోవుచున్నాను గదా జ్యేష్ఠత్వము నాకెందుకనెను.

33. యాకోబు - నేడు నాతో ప్రమాణము చేయుమనెను. అతడు యాకోబుతో ప్రమాణము చేసి అతనికి జేష్ఠత్వమును అమ్మివేయగా

34. యాకోబు ఆహారమును చిక్కుడు కాయల వంటకమును ఏశావు కిచ్చెను ; అతడు తిని త్రాగి లేచిపోయెను. అట్లు ఏశావు తన జేష్ఠత్వమును తృణీకరించెను.

## 8. యాకోబు మరియు ఏశావు
## వాగ్ధానము మరియు నిబంధన
## (ఆదికాండము 25 : 19-34)
## ధ్యానాంశపు - ప్రశ్నావళి

**పరిచయం :** (INTRODUCTION) :- అబ్రహాము మృతినొందాడు అతని సాస్థ్యము అతని కుమారుడైన ఇస్సాకునకు సంప్రాప్తమైంది. ఇస్సాకునకు ఇద్దరు కవల పిల్లలు వారు యాకోబు మరియు ఏశావు. ఏశావు జ్యేష్ఠుడు, ఏశావే జేష్టుడైన ఇస్సాకు యొక్క ఆశీర్వాదపు వాగ్ధానమునకు వారసుడు. ఏమైనప్పటికీ, వారు జన్మించక మునుపే దేవుడు యాకోబును తన తండ్రి యొక్క స్వాస్థ్యమునకు వారసునిగా నిర్ణయించియుండెను. యాకోబు దేవుని స్వాధీనములో విషయాలను ఉంచవలసిన దానికి బదులు యాకోబు మోసపూరితంగా దేవుని వాగార్ధనము స్వంతంత్రించుకొన నిర్ణయించెను. సృష్టి అంతటిలోని ప్రధముడైన యేసుక్రీస్తు ద్వారా దేవుడు మనకు ఆశీర్వాదాలను అనుగ్రహించువాడై యున్నాడు.

**గురి, ఆశయాలు :** (GOALS) :-

**జ్ఞానము :** (KNOWLEDGE) :

యేసుక్రీస్తు నామము ద్వారా ఆయన స్వాస్థ్యమును, ఆశీర్వాదమును ఆధిక్యతను ఇచ్చువాడని గ్రహించవలెను.

ఏశావు వలె దేవుని ఆశీర్వాదాలను పోగొట్టుకొంటున్నామని గుర్తించుట.

**తీరు, విధము :** (ATTITUDE) :-

దేవుని పిల్లలుగా పిలువబడడము మనకివ్వబడిన ఆధిఖ్యత, ఘనత.

ఆయన కుటుంబీకులముగా తన కోర్కెను నెరవేర్చే వారిగా వుండాలి.

**కార్యాలు :** (ACTIONS) :-

యేసుక్రీస్తు మన రాజుగా ఎంచి నిజమైన క్రైస్తవ్యాన్ని కలిగి యుండుట.

పరిశుద్ధలమని, రాజులైన యాజక సమూహమని, దేవుని సొత్తయిన ప్రజలమని ఎరిగి అతాగు నడుచుకొనుట.

చీకటిలో నుండి ఆశ్చర్యకరమైన తన వెలుగులోనికి మార్చబడియున్నామని ఆయనను స్తుతించవలయును.

**జ్ఞాపకముంచుకోవలసిన వాక్య బాగాలు :**

యోహాను 1 : 12-13 " తన్ను ఎందరంగీకరించిరో వారికందరికి అనగా తన నామమందు విశ్వాసముంచిన వారికి దేవుని పిల్లలగుటకు ఆయన అధికారమును గ్రహించెను. వారు దేవుని వలన పుట్టిన వారే గాని రక్తము వలనైనను, శరీరేచ్ఛల వలనైనను, మారుషేచ్ఛ వలనైనను పుట్టివారు కారు".

**ధ్యానము కొరకైన లేఖన బాగాలు :**

మలాకీ 1 : 2-5 రోమా 9 : 10-16, ఎఫెసీ 1 : 11-14,

1 పేతురు 1 : 3-4, హెబ్రి 12 : 16-17, 1 పేతురు 2 : 9

**పాఠమునందలి ప్రశ్నలు :**

1. ఎందుకు ఇస్సాకు తన భార్య నిమిత్తము దేవునికి ప్రార్థించాడు ?
   (ఆది 25 : 21)
2. ఇస్సాకునకు కుమారులు పుట్టినపుడు అతని వయస్సు ఎంత ?
   (ఆది 25 : 26)
3. ఇస్సాకు ప్రార్థనకు దేవుడెలా స్పందిచాడు ?
   (ఆది 25 : 21)
4. తన గర్భములో వున్న శిశువులను గూర్చి రిబ్కా దేవుని ప్రార్థించినపుడు దేవుడు ఏమన్నాడు?
   (ఆది 25 : 23)
5. ఇస్సాకు పెద్ద కుమారుడెవరు ? చిన్న కుమారుడెవరు ?
   (ఆది 25 : 25-26)
6. ఆ ఇద్దరు కవల పిల్లల మధ్య వున్న వ్యత్యాసము ఏమిటి ?
   (ఆది 25 : 27-28)
7. బయటి ప్రపంచములోనికి వచ్చినపుడు ఏశావు యొక్క స్థితి ఏమిటి ?
   (ఆది 25 : 29-32)
8. ఏశావు తన తమ్ముడైన యాకోబును ఏమి అడిగాడు ?
   (ఆది 25 : 30)
9. ఏశావు అడిగినది ఇవ్వడానికి యాకోబు ఏమి కోరాడు ?
   (ఆది 25 : 31)
10. జ్యేష్టత్వమనగా ఏమిటి ?
   (ఆది 25 : 31)
11. జ్యేష్టత్వమునకు ఎవరు వారసుడని దేవుడు వాగ్ధానము చేశారు ?
   (ఆది 25 : 23)
12. జ్యేష్టత్వము వలన ఏశావుకు గల హక్కులు ఏమిటి ?
13. జ్యేష్టత్వము పట్ల ఏశావు యొక్క తీరు ఏమిటి ?
14. ఆ ఇద్దరు సోదరులలో జ్యేష్టత్వము పొందినది ఎవరు ? ఎలాగు ?
   (ఆది 25 : 31-34)

**<u>చర్చనీయాంశాలు :</u>**

1. కవల పిల్లలు గర్భములో వున్నప్పుడు రిబ్కా ఎదుర్కొన్నటువంటి కష్టమైన పరిస్థితులు ఎదుర్కొన్నపుడు మనము చేసే మొట్టమొదటి పని ఏమిటి ?

   (ఆది 25 : 21-22) (1 యోహాను 5 : 14-15)
2. అసాధ్యమైన వాటి కొరకు అడుగుకొను నిమిత్తము దేవుని యొద్దకు వెళ్లగలమని మనకు ఎలాగు తెలియును ?

   (ఆది 25 : 21, 26)
3. దేవుడు సమకూర్చేవి ఆయన వలన పొందుకొనుటలో భాగంగా వేచి యుండవలసిన దానికి బదులుగా మనము ఎలాగు చేయుచుంటాము ?

   (ఆది 25 : 31)
4. యుక్తిగా, మోసపూరితంగా పొందడము తప్పా లేక ఒప్పా ?
5. క్రైస్తవులుగా మనము కలిగియున్న జ్యేష్టత్వము ఏమిటి ?

   (యోహాను 1 : 12)
6. జ్యేష్టత్వమును విక్రయించడమనగా అర్థమేమటి ?

   (ఆది 25 : 33)
7. క్రైస్తవులముగా ఎలాగు మనము మన ఆత్మీయ జ్యేష్టత్వాన్ని విక్రయించుచున్నాము ?

   (హెబ్రి 11 : 24-26)
8. ఎలాగు ఒక తన జ్యేష్టత్వమును తృణీకరించును ?

   (హెబ్రి 12 : 16-17)

## 9. యేసేపు ఐగుప్తునకు అమ్మబడును

## ఆది 37 : 3-11, 18-34, 39 : 1-6

**ఆదికాండము 37**

3. మరియు యేసేపు ఇశ్రాయేలు వృద్ధాప్యమందు పుట్టిన కుమారుడు గనుక తన కుమారులందరి కంటే ఎక్కువగా తనను ప్రేమించి అతనికి కొరకు విచిత్రమైన నిలువు టంగీ కుట్టించెను.

4. అతని సహోదరులు తమ తండ్రి అతనిని తమ అందరి కంటే ఎక్కువగా ప్రేమించుట చూచినప్పుడు వారు అతని మీద పగబట్టి అతనిని క్షేమ సమాచారమైనను అడగలేక పోయిరి.

5. యేసేపు ఒక కల కని తన సహోదరులతో అది తెలియ చెప్పగా వారు అతని మీద మరి పగపట్టిరి.

6. అతడు వారిని - చూచి నేను కనిన ఈ కలను మీరు దయ చేసి వినుడి.

7. అదేమనగా మనము చేనిలో పనులు కట్టుచుంటిమి ; నా పన లేచి నిలుచుండగా మీ పనలు నా పనను చుట్టుకొని నా పనకు సాష్టాంగ పడెనని చెప్పెను.

8. అందుకని సహోదరులు - నీవు నిశ్చయముగా మమ్మునేలెదవా? మా మీద నీవు అధికారి వగుదువా అని అతనితో చెప్పి, అతని కలలను బట్టియు అతని మాటలను బట్టియు అతని మీద మరింత పగబెట్టిరి.

11. అతని సహోదరులు అతని యందు అసూయపడిరి. అయితే అతని తండ్రి ఆ మాట జ్ఞాపక ముంచుకొనెను.

18. అతడు దగ్గరకు రాకమునుపు వారు దూరము నుండి అతని చూసి చంపుటకు దురాలోచన చేసిరి.

19. వారు - ఇదిగో ఈ కలలు కనువాడు వచ్చుచున్నాడు.

20. వీని చంపి యిక్కడనున్న ఒక గుంటలో పారవేసి, దుష్టమృగము తినివేసినని చెప్పుదము, అప్పుడు వీని కలలేమగునో చూతము రండని ఒకనితో ఒకడు మాటలాడుకొనిరి.

21. రూబేను ఆ మాట విని - మనము వానిని చంపరాదని చెప్పి వారి చేతులలో పడకుండ అతని విడిపించెను.

22. ఎట్లనగా రూబేను అతని తండ్రికి అతని నప్పగించుటకై వారి చేతులలో పడకుండా అతని విడిపింప దలచి - రక్తము చిందింపకుడి ; అతనికి హాని ఏమియు చేయక అడవిలోనున్న యీ గుంటలో అతని పడద్రోయుడని వారితో చెప్పెను.

23. యేసేపు తన సహోదరులు యొద్దకు వచ్చినపుడు వారు యేసేపు అంగీని అతడు తొడుగుకొని యుండిన ఆ విచిత్రమైన నిలువు టంగీని తీసివేసి.

24. అతని పట్టుకొని ఆ గుంటలో పడద్రోసిరి. ఆ గుంట వట్టిది. అందులో నీళ్ళులేవు.

25. వారు భోజనము చేయ కూర్చుండి, కన్నులెత్తి చూడగా ఐగుప్తునకు తీసుకొని పోవుటకు గుగ్గిలము మస్తకియు భోళమును మోయుచున్న ఒంటెలతో ఇష్మాయేలేయులైన మార్గస్థులు గిలాదు నుండి వచ్చుచుండిరి.

26. అప్పుడు యూదా మనము మన సహోదరుని చంపి వాని మరణమును దాచి పెట్టినందు వలన ఏమి ప్రయోజనము?

27. ఈ ఇష్మాలేలీయులకు వానిని అమ్మివేయుదము రండి, వాడు మన సహోదరుడు మన రక్త సంబంధిగదా, వానికి హానియేమియు చేయరాదని తన సహోదరులతో చెప్పెను. అందుకతని సహోదరులు సమ్మతించిరి.
28. మిద్యానీయులైన వర్తకులు ఆ మీదుగా వెళ్ళుచుండగా, వారు ఆ గుటలో నుండి యేసేపును పైకి తీసి ఆ ఇష్మాయేలీయులకు ఇరువది తులముల వెండికి అతనిని అమ్మివేసిరి వారు యేసేపును ఐగుప్తునకు తీసికొనిపోయిరి.
29. రూబేను ఆ గుంటకు తిరిగివచ్చినప్పుడు యేసేపు గుంటలో లేక పోగా అతడు తన బట్టలు చింపుకొని
30. తన సహోదరుల యొద్దకు తిరిగి వెళ్ళి - చిన్నవాడు లేడే ; అయ్యో నెనెక్కడికి పోదుననగా
31. వారు యేసేపు అంగీని తీసికొని, ఒక మేక పిల్లను చంపి, దాని రక్తములో ఆ అంగీ ముంచి
32. ఆ విచిత్రమైన నిలువు టంగీని పంపగా వారు తండ్రి యొద్దకు దానిని తెచ్చి - ఇది మాకు దొరుకెను, ఇది నీ కుమారుని అంగీ అవునో కాదో గురుతు పట్టుమని చెప్పిరి.
33. అతడు దానిని గురుతుపట్టి - ఈ అంగీ నా కుమారునిదే, దుష్ట మృగము వానిని తినివేసెను ; యేసేపు నిశ్చయముగా చీల్చ బడెననెను.
34. యాకోబు తన బట్టలు చింపుకుని తన నడుమున గోనెపట్టుకట్టుకొని అనేక దినములు తన కుమారుని నిమిత్తము అంగలార్చుచుండగా

**ఆదికాండము 39**

1. యేసేపును ఐగుప్తునకు తీసుకొని వచ్చినపుడు ఫరో యొక్క ఉద్యోగస్థుడును రాజ సంరక్షక సేనాధిపతియునైన పోతిఫరనునొక ఐగుప్తీయుడు, అక్కడికి అతని తీసుకొని వచ్చిన ఇష్మాయేలేయుల యొద్ద నతని కొనెను.
2. యెహోవా యేసేపునకు తోడైయుండెను గనుక అతడు వర్ధిలుచు తన యజమానుడగు ఆ ఐగుప్తీయుని యింటనుండెను.
3. యెహోవా అతనికి తోడై యుండెననియు, అతడు చేసిన దంతయు అతని చేతిలో యెహోవా సఫలము చేసెననియు అతని యజమానుడు చూచినపుడు.
4. యేసేపు మీద అతనికి కటాక్షము కలిగెను గనుక అతని యొద్ద పరిచర్య చేయువాడెయెను. మరియు అతడు తన ఇంటి మీద విచారణ కర్తగా అతని నియమించి తనకు కలిగిన దంతయు అతని చేతి కప్పగించెను.
5. అతడు తన యింటి మీదను తనకు కలిగినదంతటి మీదను అతని విచారణ కర్తగా నియమించి కాలము మొదలుకొని యెహోవా యేసేపు నిమిత్తము ఆ ఐగుప్తీయుని యింటిని ఆశీర్వదించెను. యెహోవా ఆశీర్వాదము ఇంటిలో నేమి పొలములో నేమి అతనికి కలిగిన సమస్తము మీదను వుండెను.
6. అతడు తనకు కలిగిదంతయు యేసేపు చేతి కప్పగించి తాను ఆహారము తినుట తప్ప తన కేమి వున్నదో ఏమి లేదో విచారించేవాడు, కాడు యేసేపు రూపవంతుడును సుందరుడై యుండెను.

## 9. యేసేపు ఐగుప్తునకు అమ్మబడుట
## (ఆదికాండము 37 : 3-11, 18-34, 39 : 1-6)
## ధ్యానాంశపు - ప్రశ్నావళి

**పరిచయం :** (INTRODUCTION) :- యాకోబు (ఇశ్రాయేలు అని కూడా అందురు) - కానాను విడిచి పెటి తన తాతయైన అబ్రహము నివశించి యుండిన హారాను ప్రాంతములో భార్య కొరకు తన బంధువుల మధ్య ఉండెను. రాహేలును భార్యగా చేసుకొనడానికి తన మేనమామయైన లాబాను యొద్ద ఏడు సం॥ల సేవ చేసెను (రాహేలు లాభాను యొక్క కుమార్తె). అయితే లాబాను యాకోబును మోసముతో రాహేలుకు బదులుగా తన పెద్ద కుమార్తై అయిన లేయాను ఇచ్చి పెండ్లి చేశాడు. రాహేలు ప్రేమించినందున మరి ఏడు సం॥లు సేవచేసి రాహేలును కూడా పెండ్లి చేసుకొన్నాడు యాకాబు. ఆ ఇద్దరి సోదరీల ఇద్దరు దాసులు కూడా యాకోబుకు భార్యలుగా యుండిరి. ఇప్పుడు యాకోబుకు నలుగురు భార్యలు. ఇద్దరు దాసీలు ఇద్దరిద్దరు పిల్లలను, లేయా ఆరుగురుని కనియుండిరి. కానీ రాహేలు మాత్రము గొడ్రాలై యుండెను. అప్పుడు దేవుడు రాహేలును జ్ఞాపకము చేసుకొని యేసేపును, బెన్యామినును దయచేసెను. యాకోబు పండ్రెండు మంది కుమారులలో యేసేపు మరియు బెన్యామిను కనిష్టులు. వారిద్దరిని యాకోబు ప్రియముగా చూచుచుండెను. ఎందుకనగా వారు రాహేలు యొక్క కుమారులు. దాని ఫలితంగా అనా యాకోబు వారిద్దరి ప్రేమగా చూచుచున్న ఫలితంగా, తన సహోదరులు యేసేపు మీద పగబట్టి ఐగుప్తీయులకు బానిసగా అమ్మివేసిరి. యేసేపు ఐగుప్తునకు బానిసగా అమ్మబడినట్లు యేసుక్రీస్తు కూడా మనలను బట్టి బానిసయాయెను. యేసేపు యేసుక్రీస్తునకు ముంగుర్తు.

**గురి, ఆశయాలు :** (GOALS) :-

**జ్ఞానము :** (KNOWLEDGE) :-

పాపము యొక్క ఫలితము అందరికీ మాములేనని చూచుట. కొన్నిసార్లు దుష్టుడు మంచి వారిని కష్టాల పాలు చేస్తాడని గ్రహిచుట. అయితే దేవుడు ఎన్నడు విడిచి పెట్టే వాడు కాదు అని జ్ఞాపక ముంచుకోవాలి. యేసేపును తన సోదరులు తిరస్కరించినట్లుగా యేసు కూడా స్వజనుల మధ్య తిరస్కరించబడినని జ్ఞాపకముంచుకొనుట.

**తీరు, విధము :** (ATTITUDE) :-

ఒక తీరము నుండి మరొక తరానికి విస్తరించే పాపము పట్ల పశ్చాత్తాప పడుట.

దేవుని యందు విశ్వసముంచుట. యేసు భరించిన వేదనను విస్తరిస్తూ దేవుని వాగ్ధానముల చేత ఇతరులను ప్రోత్సహించుట.

**కార్యాలు :** (ACTIONS) :- పాపము మోసము, ద్వేషము, పగ, కుట్ర నుండి మరలుట, అనేకులు క్రీస్తు వారగునట్లు దయను చూపుట.

**జ్ఞాపకముంచుకోవలసిన వాక్య భాగం :-**

యెహోషువా 1 : 9 " నేను నీ కాజ్ఞ ఇచ్చియున్నాను గదా, నిబ్బరము కలిగి ధైర్యముగా వుండుము, దిగులు పడకుము, జడియకుము, నీవు నడుచు మార్గ మంతటిలో నీ దేవుడైన యెహోవా నీకు తోడై యుండును".

**ధ్యానము కొరకైన లేఖన బాగాలు :-**

యెహోషువా 1 : 9, కీర్తనలు 18 : 1-3, 34 : 18, 46 : 1-3, గలతీ 6 : 7-8

**పాఠము నందలి ప్రశ్నలు :-**

1. ఇశ్రాయేలు ఎవరు ?
   (ఆది 37 : 3 )
2. తన తండ్రియైన యాకోబు వారి కంటే ఎక్కువగా యేసేపును ప్రేమించుచున్నాడని యేసేపు సోదరులు ఎలా తెలుసుకొనిరి ?
   (ఆది 37 : 3-4)
3. యేసేపు యొక్క సోదరులు ఎందుకు అతనిని ద్వేషించిరి ?
   (ఆది 37 : 2-4)
4. యేసేపు కనిన మొదటి కల ఏమిటని తన సహోదరులతో చెప్పాడు ?
   (ఆది 37 : 5-7)
5. అతని కలను వినిన తరువాత ఎందుకు యేసేపును అతని సోదరులు ద్వేషించిరి ?
   (ఆది 37 : 5, 8)
6. యేసేపు కనిన రెండవ కల యొక్క బావమేమిటి ?
   (ఆది 37 : 9-11)
7. యాకోబు యేసేపు యొక్క కలను నమ్మాడా ?
   (ఆది 37 : 10-11)
8. యేసేపు దూరములో వుండగా ఏమి చేయవలెనని అతని సోదరులు పధకము వేసిరి ?
   (ఆది 37 : 18)
9. తన సోదరులు యేసేపును చంపకుండా రూబేను ఏ విధంగా రక్షించాడు ?
   (ఆది 37 : 21-22)
10. యేసేపు తన సోదరులతో కూడా భోజనమునకు కూర్చున్నప్పుడు వారు ఏమి చేశారు ?
    (ఆది 37 : 25)
11. తన సోదరులకు యూదా యొక్క సలహా ఏమిటి ?
    (ఆది 37 : 26-27)
12. ఇష్మాయేలు ఎంత వెల చెల్లించి యేసేపును కొన్నారు ?
    (ఆది 37 : 28)
13. రూబేను తన సోదరుల యొద్దకు తిరిగి వచ్చి ఏమన్నాడు ? దేని గురించి ?
    (ఆది 37 : 29-30, 34)
14. వారు చేసిన తప్పును కప్పి పుచ్చుకోవడానికి ఏమి జరిగెనని చెప్పి వారు యాకోబును మోసము చేసిరి ?
    (ఆది 37 : 31)

15. వారు ఎందుకు తన తండ్రిని మోసము చేశారు ? ఇంతకు మునుపు యాకోబు ఎవరినైనా మోసగించాడా ?
    (ఆది 37 : 32)
16. యాకోబు చేసిన దానికి తిరిగి ఎలాగు పంటను కోయుచున్నాడు ?
    (గలతీ 6 : 7-8)
17. తన కుమారుడు చనిపోయాడని యాకోబు నమ్మాడా ?
    (ఆది 37 : 33-34)
18. ఏ విధంగా దేవుడు యేసేపు జీవితాన్ని కాపాడినాడు ?
    (ఆది 37 : 18-22)
19. యేసేపు ఎక్కడికి కొని పోబడ్డాడు ? అతనిని కొనినది ఎవరు ?
    (ఆది 39 : 1)
20. దేవుడు ఐగుప్తులో యేసేపును విడిచిపెడ్డాడా ?
    (ఆది 39 : 2-3) (లేదు)
    (కీర్తనలు 34 : 17-18, 46 : 1-3, యెహోషువా 1 : 9 చూడండి)
21. యేసేపు పట్ల పోతీఫరు ఎలా వ్యవహరించాడు ?
    (ఆది 39 : 3-6)

**<u>చర్చనీయాంశాలు :-</u>**

1. అనుకూలత గృహములోను, స్నేహితులలోను, సమాజములోను ఎట్టి సమస్యలకు దారి తీస్తుంది?
   (ఆది 37 : 3-4) (యాకోబు 2 : 1-4)
2. ప్రేమించడమును బట్టి ఎదురయ్యే సమస్యలకు మన స్పందన ఏమిటి ?
   (ఫిలిప్పీ 2 : 5-11)
3. పాపము మన జీవితములో ప్రవేశిస్తే ఏమి జరుగుతుంది ?
   (కొలస్సీ 3 : 13, ఎఫెసీ 4 : 26 -27)
4. భయంకరమైన పాపము ఎందుకు మోసము చేస్తుంది ?
   (ఆది 37 : 31-32)
5. ఇతరుల నుండి అపోహలకు మనము గురైనపుడు మన స్పందన ఏమిటి ?
   (ఆది 37 : 21 - 22)
6. యేసేపు అనేక కష్టాలలో గుండా వెళ్లినప్పటికి, ఆది 39 :2 చెప్పుతుంది దేవుడు యేసేపుకు తోడై యుండెనని, కష్ట సమయాల్లో ఎలాగు మనకు దేవుడు తోడుగా ఉంటాడు ?
   (కీర్తనలు 34 : 18 )
7. దేవునితో నడిచే వారి జీవితములో నుండి మనము గమనించదగినది ఏమిటి ?
   (ఆది 39 : 3-6)
8. ఏ విధంగా యేసేపు జీవితము యేసుక్రీస్తు జీవితమునకు ముంగుర్తు అయిఉన్నది ?
9. దేవుడు ఎలాగు మన జీవితాలను సంరక్షిస్తాడు ?
   (ఎఫెసి 2 :8-9)

## 10. యేసేపు తాను తన సహోదరులకు అగపరచుకొనుట
## (ఆది 42-45 అధ్యాయాలు)

**ఆదికాండము 42**

1. ధాన్యము ఐగుప్తులో నున్నదని యాకోబు తెలిసికొనినప్పుడు - మీరెల ఒకరి ముఖము ఒకరు చూచుచున్నారని తన కుమారుతో అనెను.
2. మరియు అతడు - చూడుడి ఐగుప్తులో ధ్యానమున్నదని వింటిని, మనము చావక బ్రతుకునట్లు మీరు అక్కడికి వెళ్ళి మన కొరకు అక్కడ నుండి ధాన్యము కొనుక్కొని రండని చెప్పగా
3. యోసేపు పది మంది అన్నలు ఐగుప్తులో ధాన్యము కొనబోయిరి.
4. ఆయనను - ఇతనికి హాని సంభవించునేమో అని యాకోబు యోసేపు తమ్ముడగు బెన్యామీనును అతని అన్నలతో పంపినవాడు కాడు.
6. అప్పుడు యోసేపు ఆ దేశమంతటి మీద అధికారియై యుండెను. అతడే ఆ దేశ ప్రజలందరికినీ ధాన్యమమ్మకము చేయువాడు గనుక యోసేపు సహోదరులు వచ్చి ముఖములు నేలను మోపి అతనికి వందనము చేసిరి.
7. యోసేపు తన సహోదరులను చూచి వారిని గురుతుపట్టి వారికి అన్యునివలె కనబడి, వారితో కఠినముగా మాటలాడి, - మీరెక్కడ నుండి వచ్చితిరని అడిగెను. అందుకు వారు - ఆహారము కొనుటకు కనాను దేశము నుండి వచ్చితిమనిరి.
8. యోసేపు తన సహోదరులను గురుతు పట్టెను గాని వారతని గురుతు పట్టలేదు.
9. యోసేపు వారిని గూర్చి తాను కనిన కలలు జ్ఞాపకము చేసికొని - మీరు వేగుల వారు, ఈ దేశము గుట్టు తెలిసికొన వచ్చితిరని వారితో ననగా,
10. వారు - లేదు ప్రభువా, నీ దాసులమైన మేము ఆహారము కొనుటకే వచ్చితిమి.
11. మేమందరము ఒక్క మనుష్యుని కుమారులము ; మేము యాదార్ధవంతులమే గాని నీ దాసులమైన మేము వేగులవారము కామని అతనితో చెప్పిరి.
12. అయితే అతడు - లేదు, ఈ దేశము గుట్టు తెలిసికొనుటకై వచ్చితిరని వారితో అనెను.
13. అందుకు వారు - నీ దాసులమైన మేము పండ్రెండు మంది సహోదరులము, కనాను దేశములో నున్న ఒక్క మనుష్యుని కుమారులము ;ఇదిగో కనిషులుడు మా తండ్రి యొద్దవున్నాడు ఒకడు లేడు అని ఉత్తరమిచ్చిరి.
14. అయితే యోసేపు - మీరు వేగుల వారని నేను మీతో చెప్పిన మాట నిజమే.
17. వారిని మూడు దినములు చెరసాలలో వేయించెను.
18. మూడవ దినమున యోసేపు వారిని చూచి - నేను దేవునికి భయపడువాడను ; మీరు బ్రదుకునట్లు దీని చేయుడి
19. మీరు యధార్ధవంతులైతిరా మీ సహోదరులలో ఒకడు ఈ చెరసాలలో బంధింపడబవలెను ; మీరు వెళ్ళి మీ కుటుంబముల కరవు తీరుటకు ధాన్యము తీసుకొని పోవుడి
20. మీ తమ్ముని నా యొద్దకు తీసికొని రండి ; అట్లు మీ మాటలు సత్యమైనట్లు కనబడును గనుక మీరు చావరని చెప్పెను. వారట్లు చేసిరి.

**ఆదికాండము 43**

1. ఆ దేశమందు కరువు భారముగా వుండెను గనుక

2. వారు ఐగుప్తు నుండి తెచ్చిన దాన్యము తినివేసిన తరువాత వారు తండ్రి - మీరు మరలా వెళ్లి మన కొరకు కొంచెము ఆహారము కొనుడని వారితో అనగా

3. యూదా అతని చూచి - ఆ మనుష్యుడు మీ తమ్ముడు మీతో వుంటేనే గాని మీరు నా ముఖము చూడకూడదని మాతో గట్టిగా చెప్పెను.

4. కాబట్టి నీవు మా తమ్ముని మాతో కూడ పంపిన యెడల మేము వెళ్లి నీ కొరకు ఆహారము కొందుము. నీవు వాని పంపనొల్లని యెడల మేము వెళ్లము

9. నేను అతని గూర్చి పూట పడుదును. నీవు అతని గూర్చి నన్ను అడుగవలెను ; నేను అతని తిరిగి నీ యొద్ధకు తీసికొని వచ్చి నీ యెదుట నిలవబెట్టని యెడల ఆ నింద నా మీద యెల్లపుడును వుండును.

11. వారి తండ్రియైన ఇశ్రాయేలు వారితో - అట్లయిన మీరీలాగు చేయుడి ఈ దేశమందు ప్రసిద్దములైనవి అనగా కొంచెము మస్తకి కొంచెము తేనె సుగంధ ద్రవ్యములు బోళము పిస్తా చకాయలు బాదము కాయలు మీగోనెలలో వేసికొని ఆ మనుష్యునికి కానుకగా తీసికొని పోవుడి

13. మీ తమ్ముని తీసుకుని లేచి ఆ మనుష్యుని యొద్దకు తిరిగి వెళ్ళుడి

14. ఆ మనుష్యుడు మీ ఇతర సహొదరుని బెన్యామీనను మీ కప్పగించునట్లు సర్వాశక్తుడైన దేవుడు ఆ మనుష్యుని యెదుట మిమ్మును కరుణించును గాక నేను పుత్ర హీనుడైన యుండవలసిన యెడల పుత్ర హీనుడగుదునని వారితో చెప్పెను.

15. ఆ మనుష్యులు ఆ కానుకను తీసికొని చేతులతో రెట్టింపు రూకలను తమ వెంట బెన్యామీనును తీసికొని లేచి ఐగుప్తునకు వెళ్లి యోసేపు యెదుట నిలిచిరి.

16. యేసేపు వారితో నున్న బెన్యామీనును చూచి తన గృహ నిర్వాహకునితో - ఈ మనుష్యులను ఇంటికి తీసికొని పోయి ఒక వేటను కోసి వంట సిద్దము చేయించుము మద్యాహ్నమందు ఈ మనుష్యులు నాతో భోజనము చేయుదురని చెప్పెను.

17. యేసేపు చెప్పినట్లు అతడు చేసి ఆ మనుష్యులను యేసేపు ఇంటికి తీసికొని పోయెను.

24. ఆ మనుష్యుడు వారిని యేసేపు ఇంటికి తీసికొని వచ్చి వారికి నీళ్లియ్యగా వారు కాళ్ళు కడుగుకొనిరి.

26. యేసేపు ఇంటికి వచ్చినపుడు వారు తమ చేతులలో నున్న కానుకను ఇంటిలోనికి తెచ్చి అతనికిచ్చి అతనికి నేలను సాగిలపడిరి.

34. మరియు అతడు తన యెదుట నుండి వారికి వంతు లెత్తి పంపెను. బెన్యామీను వంతు వారందరి వంతుల కంటె అయిదంతలు గొప్పది వారు విందు ఆరగించి అతనితో కలసి సంతుష్టిగా త్రాగిరి.

**ఆదికాండము 44**

1. యేసేపు ఆ మనుష్యుల గోనెలు పట్టినంత ఆహార పదార్థములతో వాటిని నింపి ఎవరి రూకలు వారి గోనె మూతిలో పెట్టుమనియు

2. కనిష్టుని గోనె మూతిలో తన వెండి గిన్నెను అతని ధాన్యపు రూకలను పెట్టుమనియు తన గృహ నిర్వాహకునికి ఆజ్ఞాపింపగా యేసేపు చెప్పిన మాట చొప్పున అతడు చేసెను.

18. యూదా అతని సమీపించి - ఏలిన వాడా ఒక మనవి ; ఒక మాట యేలిన వారితో తమ దాసుని చెప్పుకొననిమ్ము ; తమ కోపము తమ దాసుని మీద రవులుకొననీయకుము ; తమరు ఫరో అంతవారు గదా

30. కావున తమ దాసుడైన నా తండ్రి యొద్దకు నేను వెళ్ళినప్పుడు ఈ చిన్నవాడు మా యొద్ద లేని యెడల.

31. అతని ప్రాణము ఇతని ప్రాణముతో పెనవేసికొని యున్నది గనుక ఈ చిన్నవాడు మా యొద్ద లేకపోవుట అతడు చూడగానే చనిపోవును అట్లు తమ దాసులమైన మేము నెరసిన వెంట్రుకలు గల తమ దాసుడైన మా తండ్రిని మృతుల లోకములోనికి దు:ఖముతో దిగిపోవునట్లు చేయుదుము

32. తమ దాసుడనైన

33. నేను ఈ చిన్న వానిని గూర్చి నా తండ్రికి పూటపడి - నీ యొద్దకు నేనతని తీసికొని రాని యెడల నా తండ్రి దృష్టి యందు ఆ నింద నా మీద ఎల్లప్పుడు ఉండునని చెప్పితిని, కాబట్టి తమ దాసుడనైన నన్ను ఈ చిన్న వానికి ప్రతిగా ఏలిన వారికి దాసునిగా ఉండనిచ్చి ఈ చిన్నవాని తన సహోదరులతో వెళ్ళనిమ్ము.

**ఆదికాండము 45**

1. అప్పుడు యేసేపు తన యొద్ద నిలిచిన వారందరి యెదుట తన్ను తాను అణచుకొనజాలక - నా యొద్ద నుండి ప్రతి మనుష్యుని వెలుపలికి పంపివేయుడని బిగ్గరగా చెప్పెను. యేసేపు తన సహోదరులకు తన్ను తాను తెలియచేసికొనినప్పుడు ఎవరును అతని యెద్ద నిలిచియుండలేదు.
2. అతడు ఎలుగెత్తి యేడ్వగా ఐగుప్తీయులును ఫరో ఇంటి వారును వినిరి.
3. అప్పుడు యేసేపు - నేను యేసేపును ; నా తండ్రి యింక బ్రదికియున్నాడా అని అడిగినప్పుడు అతని సహోదరులు అతని సముఖమందు తొందరపడి అతనికి ఉత్తరము ఇయ్యలేకపోయిరి.
4. అంతట యేసేపు - నా దగ్గరకు రండని తన సహోదరులతో చెప్పినప్పుడు వారు అతని దగ్గరకు వచ్చిరి. అప్పుడతడు - ఐగుప్తునకు వెళ్లునట్లు మీరు అమ్మివేసిన మీ సహోదరుడైన యేసేపును నేనే.
5. అయినను నేనిక్కడికి వచ్చునట్లు మీరు నన్ను అమ్మివేసినందుకు దు:ఖపడకుడి ; అది మీకు సంతాపము పుట్టింపనియ్యకుడి ; ప్రాణ రక్షణ కొరకు దేవుడు మీకు ముందుగా నన్ను పంపించెను.
6. రెండు సంవత్సరముల నుండి, కరవు దేశములోనున్నది. సేద్యమైనను కోతయైనను లేని సంవత్సరములు ఇంక అయిదు వచ్చును. మిమ్మును ఆశ్చర్యముగ రక్షించి దేశములో మిమ్మును శేషముగా నిలుపుటకును.
7. ప్రాణముతో కాపాడుటకును దేవుడు మీకు ముందుగా నన్ను పంపించెను.
8. కాబట్టి దేవుడే గాని మీరు నన్నిక్కడికి పంపలేదు ; ఆయన నన్ను ఫరోకు తండ్రి గాను ఐగుప్తు దేశమంతటి మీద ఏలిక గాను నియమించెను.
9. మీరు త్వరగా నా తండ్రి యొద్దకు వెళ్ళి అతనితో - నీ కుమారుడైన యేసేపు - దేవుడు నన్ను ఐగుప్తు దేశమంతటికి ప్రభువుగా నియమించెను. నా యొద్దకు రమ్ము, అక్కడ ఉండవద్దు.

## 10. యేసేపు తనకు తాను తన సహోదరులకు అగపరుచుకొనుట

## (ఆది 42 - 45 అధ్యాయాలు)

## ధ్యానాంశపు - ప్రశ్నావళి

**పరిచయం :** (INTRODUCTION) :- యేసేపు ఫరో యొక్క కల బావము ఏడు సంవత్సరాలు కూడా కరువును జయిస్తాడని ఐగుప్తులో కరువులో కూడా ధనము సమృద్ధిగా వుంటుందని చెప్పిన తరువాత ఫరో యేసేపును ఐగుప్తు దేశమంతటి మీద అధికారినిగా నియమించాడు. దేశములాదంతటను కరువు తాండవ మాడుచుండుట దాన్యము కొరకు విచారించగా ఐగుప్తులో సమృద్ధిగా ఉందని తెలుసుకొని దాన్యము కొనుగోలు చేయు నిమిత్తము కానాను నుండి యేసేపు సోదరులు ఐగుప్తునకు వచ్చిరి. నీతి మంతుడైన యేసేపును బట్టి ఐగుప్తులో సమృద్ధి. యేసేపు నాయకత్వాన్ని దీవించడములో భాగంగా ఐగుప్తులో సమృద్ధి ఏమైనప్పటికి ఆ సమయములో యేసేపు తన్ను తాను తన సోదరులకు బయలు పరచుకొన్నాడు. ఐగుప్తులో కరువు లేకుండా చేయడానికి దేవుడు యేసేపును ఉంచినట్లుగా దేశములోనికి దాస్యేరికము నుండి విముక్తి కలుగచేయుటకు గాను యేసుక్రీస్తు పంపబడియుండెను.

**గురి, ఆశయాలు :** (GOALS) :-

**జ్ఞానము :** (KNOWLEDGE) :- సహోదరులైనప్పటికి యేసేపును బానిసత్వములోనికి అమ్మివేసినట్లు చేయుదురని గుర్తించుట. బానిసలైనప్పటి దేవుడు వాడుకొంటాడు.

దేవుని కంటే పెద్దదైన సమస్యలేదని ఎరుగుట. శోధనలలో కూడా తనకు మహిమ తెచ్చుకొంటాడు.

యేసేపు జీవితము మరియు యేసుక్రీస్తు జీవితములోని సమాంతరతను గమనించుట.

**తీరు, విధము :** (ATTITUDE) :- తెగిపోయిన సంబంధాలను తిరిగి ఐక్య పరచగలడని దేవుని యందు విశ్వాసముంచుట.

ప్రజలందరి వైపు వారు శత్రువులైనప్పటికి దేవుని నేత్రములతో మనము వారికి బహుమానంగా వున్నామని చూడవలెను.

**కార్యాలు :** (ACTIONS) :- ఇతరుల అపరాధములను క్షమించేవారిగా వుండాలి ఎందుకనగా దేవుడు మన పాపములను క్షమించాడు, దేవునితో తెగిపోయిన సంబంధాన్ని తిరిగి నెలకొల్పాడు, అదే విధంగా ఇతరులతో వున్న భేదాలను విస్మరించి ఐక్యంగా వుండవలెను.

**జ్ఞాపకముంచుకోవలసిన వాక్య భాగాలు :-**

ఆది కాండం 50 : 20 " మీరు నాకు కీడు చేయునుద్దేశించితిరి గాని నేటి దినమున జరుగుచున్నట్లు, అనగా బహుప్రజలను బ్రతికించునట్లుగా అది మేలుకే దేవుడు ఉద్దేశించెను".

యిర్మియా 29 :11 " నేను మిమ్మును గూర్చి ఉద్దేశించిన సంగతులను నేనెరుగుదును. రాబోవు కాలమందు మీకు నిరీక్షణ కలుగునట్లుగా అవి సమాదానకరమైన ఉద్దేశ్యములే గాని హానికరమైనవి కావు".

2 తిమోతి 3 : 12 "క్రీస్తు యేసునందు సద్భక్తితో బ్రతుకునుద్దేశించువారందరూ హింస పొందుదురు".

**ద్యానము కొరకైన లేఖన భాగాలు :-**

యిర్మియా 20 : 11, మత్తయి 5 : 10 -12, 2 కొరింథీ 4 : 8-11

**పాఠము నందలి ప్రశ్నలు :**

1. ఎందుకు యాకోబు తన కుమారులను ఐగుప్తునకు పంపాడు ?
   (ఆది 42 : 1-2)
2. ఎందుకని తన సోదరులు యేసేపును గుర్తుపట్టలేకపోయిరి ?
   (ఆది 42 : 8)
3. తిరిగి మీ ఇండ్లకు వెళ్ళి ఏమి తీసుకొని రమ్మని యేసేపు వారిని ఆజ్ఞాపించాడు ?
   (ఆది 42 : 20 )
4. తన సోదరులతో బెన్యామినను పంపించడానికి తన తండ్రియైన యాకోబు అంగీకరించాడా ?
   (ఆది 43 : 1-9)
5. తన సోదరులు బెన్యామీనను తీసుకొని వెళ్ళినపుడు, బెన్యామీను యేసేపు వ్యవహించిన ప్రత్యేకమైన తీరు ఏమిటి ?
   (ఆది 43 : 34)
6. తన సోదరులు తమ ఇండ్లకు తిరుగు ప్రయాణాన్ని ప్రారంబించగా ఏమి జరిగింది ?
   (ఆది 43 : 2, 44 : 1-17)
7. బెన్యామీను పట్ల తన సోదరుల యొక్క స్పందన ఏమిటి ? ఇది ఏమి బయలు పరచుచున్నది?
   (ఆది 44 : 18-33)
8. యేసేపు పెద్దగా ఏడ్వడానికి కారణమైన యూదా యొక్క మాట ఏమిటి ?
   (ఆది 44 : 18-33)
9. తాను యేసేపునని తెలియ చేసుకొన్న తరువాత తన సోదరులు ఎలా స్పందించారు ?
   (ఆది 45 : 3 )
10. యేసేపు తాను తెలియచేసుకున్న తరువాత, మీరు భయపడవద్దు అని ఎందుకు తన సోదరులకు చెప్పాడు ?
    (ఆది 45 : 5-7)
11. యేసేపును ఐగుప్తునకు బానిసగా అమ్మబడడానికి దేవుడు అనుమతి ఇవ్వడములో దేవుని యొక్క ఉద్దేశ్యము ఏమిటి ?
    (ఆది 45 : 5-7)
12. యేసేపు తన తండ్రి ఏమని వర్తమానము పంపాడు ?
    (ఆది 45 : 9)

**<u>చర్చనీయాంశాలు :</u>**

1. కరువు, యేసేపు యొక్క బానిసత్వము లాంటి పరీక్షల ప్రయోజనము ఏమిటి ?
   (ఆది 44 : -18-33)
2. యేసేపు ఎదుర్కొన్న శోధనలను గురించి మనము నేర్చుకొనేది ఏమిటి ?
   (ఆది 45 : 3)
3. యూదా యేసేపు ఎదుట ఎలాగు నిలబడియున్నాడు ?
   (ఆది 44 : 18-33)
4. తన సహోదరుల పట్ల యేసేపు ఎలాగు వ్యవహరించాడు ?
   (ఆది 45 : 5-8)
5. తన మహిమార్థమై మన జీవితములో దేవుడెలాగు పరీక్షలను ఉపయోగిస్తాడు ?
6. క్షమాపణను గురించి ఈ పాఠములో మనము ఏమి నేర్చుకొనగలము?
7. యేసేపు తన సహోదరులను "దగ్గరకు రండి " అని ఆహ్వానించడమును బట్టి మన పట్ల దేవుని పిలుపుకు ఎలాగు అన్వయించుకొనవచ్చును ?
   (ఆది 45 : 4, మత్తయి 11 : 28 -30)
8. తెగిపోయిన సంబంధాన్ని దేవుడు తిరిగి ఎలాగు తెలుపుతాడు ?
   (ఆది 45 : 4-8) (రోమా 8 : 28)
9. దేవుని భవిష్యత్ కార్యాలను చూచుటకు సాధ్యము చేయునది ఏమిటి ?
   (ఆది 45 : 7-8) (దేవుని స్వాధీనమందు ఉండుట)
10. ఏ సంబంధాన్ని దేవునితో కలిగియుండాలి ? పగిలిపోయిన విశ్వాసాన్ని తిరిగి ఎలాగు కట్టగలము? క్షమాపణ, ప్రేమ మరియు కృప చూపుటకు నీకు అవసరమైన మెట్లు ఏమిటి ?

## 11. మోషె పిలుపు నిర్గమ 3 : 1 - 4 ; 19 - 20
## 4 : 1 - 5 ; 10 - 17

**నిర్గమకాండము 3**

1. మోషె మిద్యాను యాజకుడైన యిత్రో అను తన మామ మందను మేపుచు, ఆ మందను ఆరణ్యము అవతలకు తోలుకొని దేవుని పర్వతమైన హోరేబుకు వచ్చెను.
2. ఒక పొద నడిమిని అగ్నిజ్వాలలో యెహోవా దూత అతనికి ప్రత్యక్ష మాయెను. అతడు చూచినప్పుడు అగ్ని వలన ఆ పొదమండుచుండెను గాని పొదకాలిపోలేదు.
3. అప్పుడు మోషే - ఆ పొద యేల కాలిపోలేదో నేను ఆ తట్టు వెళ్లి యీ గొప్పవింత చూచెదననుకొనెను.
4. దానిని చూచుటకు అతడు ఆ తట్టు వచ్చుట యెహోవా చూచెను. దేవుడు ఆ పొద నడుమ నుండి మోషే- మోషే అని అతనిని పిలిచెను. అందుకతడు - చిత్తము ప్రభువా అనెను.
5. అందుకాయన - దగ్గరకు రావద్దు నీ పాదముల నుండి నీ చెప్పులు విడువుము, నీవు నిలిచియున్న స్థలము పరిశుద్ధ ప్రదేశము అనెను.
6. మరియు ఆయన - నేను నీ తండ్రి, దేవుడను, అబ్రాహాము దేవుడను ఇస్సాకు దేవుడను యాకోబు దేవుడను అని చెప్పగా మోషే తన ముఖమును కప్పుకొని దేవునివైపు చూడ వెరచెను.
7. మరియు యెహోవా ఇట్లనెను - నేను ఐగుప్తులోనున్న నా ప్రజల బాధను నిశ్చయముగా చూచితిని, పనులలో తమ్మును కష్ట పెట్టువారిని బట్టి వారు పెట్టిన మొరను వింటిని, వారి దు:ఖములు నాకు తెలిసే యున్నవి.
8. కాబట్టి ఐగుప్తీయుల చేతిలో నుండి వారిని విడిపించుటకును. ఆ దేశములో నుండి విశాలమైన మంచి దేశమునకు అనగా కనానీయులకు హిత్తీయులకు అమ్మోరీయులకు పెరిజ్జీయులకు హివ్వీయులకు యెబూసీయులకు నివాస స్థానమై. పాలు తేనెను ప్రవహించు దేశమునకు వారిని నడిపించుటకు దిగివచ్చి యున్నాను.
9. ఇశ్రాయేలీయుల మొర నిజముగా నా యొద్దకు చేరినది, ఐగుప్తీయులు వారిని పెట్టుచున్న హింస చూచితిని.
10. కాగా రమ్ము, నిన్ను ఫరో యొద్దకు పంపెదను; ఇశ్రాయేలీయులైన నా ప్రజలను నీవు ఐగుప్తులో నుండి తోడుకొని పోవలెననెను.
11. అందుకు మోషే - నేను ఫరో యొద్దకు వెళ్లుటకును ఇశ్రాయేలీయులను ఐగుప్తులో నుండి తోడుకొని పోవుటకును ఎంతటి వాడనని దేవునితో అనగా
12. ఆయన - నిశ్చయముగా నేను నీకు తోడైయుందును. నేను నిన్ను పంపితిననుటకు ఇది నీకు సూచన ; నీవు ఆ ప్రజలను ఐగుప్తులో నుండి తోడుకొని వచ్చిన తరువాత మీరు ఈ పర్వతము మీద దేవుని సేవించెదరనెను.
13. మోషె - చిత్తగింపుము ; నేను ఇశ్రాయేలీయుల యొద్దకు వెళ్లి వారిని చూచి - మీ పితరుల దేవుడు మీ యొద్దకు నన్ను పంపెనని వారితో చెప్పగా వారు - ఆయన పేరేమి అని అడిగిన యెడల వారితోనేనేమి చెప్పవలెనని దేవుని నడిగెను.
14. అందుకు దేవుడు - నేను వున్నవాడను అను వాడనైయున్నానని మోషెతో చెప్పెను. మరియు ఆయన - ఉండునను వాడు నీ యొద్దకు నన్ను పంపెనని నీవు ఇశ్రాయేలీయులతో చెప్పవలెననెను.
19. ఐగుప్తు రాజు మహాబలముతో మీ మీదికి వచ్చి మిమ్ము పోనియ్యడని నేనెరుగుదును
20. కానీ, నేను నా చెయ్యి చాపి ఐగుప్తు మధ్యమున నేను చేయ దలచియున్న నా అద్భుతములన్నిటిని చూపి దాని పాడుచేసెదను. అటు తరువాత అతడు మిమ్ము పంపివేయును.

**నిర్గమకాండము 4**

1. అందుకు మోషె - చిత్తగించుము ; వారు నన్ను నమ్మరు నా మాట వినరు - యెహోవా నీకు ప్రత్యక్షము కాలేదందురు అని ఉత్తరమియ్యగా ;
2. యెహొవా - నీ చేతిలోనిది ఏమిటి అని అతని నడిగెను అందుకతడు - కఱ్ఱ అనెను అప్పుడాయన
3. నేలను దాని పడవేయవలెను; అతడు దాని నేల పడవేయగానే అది పామాయెను మోషె దాని నుండి పారిపోయెను.
4. అప్పుడు యెహొవా - నీ చెయ్యి చాపి దాని తోక పట్టుకొనుమనగా, అతడు తన చెయ్యి చాపిరానిపెట్టుకొనగానే అది అతని చేతిలో కఱ్ఱ ఆయెను?
5. ఆయన - దాని చేత వారు తమ పితరుల దేవుడైన యెహొవా అనగా అబ్రాహాము దేవుడు ఇస్సాకు దేవుడు యాకోబు దేవుడు నీకు ప్రత్యక్షమాయెనని నమ్ముదురనెను.
10. అప్పుడు మోషె ప్రభువా, ఇంతకు మునుపైనను, నీవు నీ దాసునితో మాటలాడినప్పటి నుండియైనను, నేను మాట నేర్పరిని కాను, నేను నోటి మాంద్యము నాలుక మాంద్యము గలవాడనని యెహొవాతో చెప్పగా
11. యెహొవా మానవునకు నోరిచ్చిన వాడు ఎవడు ? మూగ వానినే గాని చెవిటి వానినే గాని దృష్టి గలవానినేనగాని గ్రుడ్డి వానినేగాని పుట్టించిన వాడెవడు ? యెహొవానైన నేనే గదా !
12. కాబట్టి వెళ్ళుము, నేను నీ నోటికి తోడైయుండి నీవు ఏమి పలుకవలసినది నీకు బోధించెదనని అతనితో చెపెను.
13. అందుకతడు - అయ్యో ప్రభువా , నీవు పంపతలంచినవానినే పంపుమనగా !
14. ఆయన మోషె మీద కోపపడి - లేవీయుడగు నీ అన్నయైన అహరోను లేడా ? అతడు బాగుగా మాటలాడగలడని నేనెరుగుదును ఇదిగో అతడు నిన్ను ఎదుర్కొన వచ్చుచున్నాడు, అతడు నిన్ను చూచి తన హృదయమందు సంతోషించును ;
15. నీవు అతనితో మాటలాడి అతని నోటికి మాటలు అందించవలెను నేను నీ నోటికి అతని నోటికి తోడైయుండి, మీరు చేయవలసిన దానిని మీకు భోదించెదను ?
16. అతడే నీకు బదులు జనులతో మాటలాడును, అతడే నీకు నోరుగా నుండును నీవు అతనికి దేవుడవుగా వుందువు
17. ఈ కఱ్ఱను చేతపట్టుకొని దానితో ఆ సూచక క్రియలు చేయవలెనని చెప్పెను.

## 11. మోషెకు పిలుపు
## (నిర్గమ 3 : 1-14, 19-20, 4 : 1-5, 10-17)
## ధ్యానాంశపు - ప్రశ్నావళి

**పరిచయం :** (INTRODUCTION) :- యేసేపు తరము గతించిపోయిన తరువాత, యేసేపును ఎరుగని వేరొక రాజు ఐగుప్తును ఏలనారంభించెను. కరువు కారణము చేత యాకోబు సంతతి వారు యేసేపు హయాములోనే ఐగుప్తునకు పోయి కాపురముండిరి. వీరు ఐగుప్తీయులను మించునంతగా విస్తరించి యుండిరి. ఇశ్రాయేలీయులు ఈ విధంగా విస్తరించడము ఫరో చరాచి వారిని బానిసత్వములోనికి తీసుకొనిరి. 430 సం॥ల దాస్యరికములో, ఇశ్రాయేలీయులు తాము చేయుచున్న వెట్టి వెట్టి పనులను బట్టి నిట్టూర్పులు విడుచుచూ మొర్ర పెట్టుచుండగా, ఆ మొర దేవుని యొద్దకు చేరెను. వారిని దాస్యరికములో నుండి బయటకు నడిపించుటకు దేవుడు ఒక వ్యక్తిని ఎన్నుకొన్నాడు అతని పేరు మోషే. మోషే కూడా పాపము యొక్క దాస్యములో వున్న ఈ చూదు ప్రజలను విడిపించడానికి వచ్చిన యేసుక్రీస్తును పోలియున్నాడు.

**గురి, ఆశయాలు :** (GOALS) :-
**జ్ఞానము :** (KNOWLEDGE):-
దేవుడు తన వాగ్ధానములను ఎన్నటికి మరిచిపోయేవాడు కాదు అని జ్ఞాపకముంచుకొనుట.
మన కేకను వింటాడని మన అవసరతలను చూచే వాడని ఎరుగు.
ఆయన దాస్యములో నుండి విడిపించి ఆయన పనికొరకు పిలుచునని ఎరుగుట.
పని చేయడానికి కలిగిన సామర్ధ్యము దేవుని నుండి వచ్చినదని తెలుసుకొనుట.

**తీరు, విధము :** (ATTITUDE) :-
మనము చేయలేనివి కూడ ఆయన చేయగలవాడు, చేయించగలిగే వాడని నమ్మక ముంచుట.
అనుమానాలకు జవాబునిచ్చువాడని ఏ పరిస్థితులలో వున్న కూడా మనకు మనము ప్రోత్సహించుకొనవలెను.
ఆయన ఒక్కడే మనకు సేవ చేయ అర్హత గలవాడు.

**కార్యాలు :** (ACTIONS) :- ఆయన పని అద్భుతమైనది. ఆయన వాగార్ధనాలను జ్ఞాపక ముంచుకొనుట, ప్రతివాదన, దురాశ, ఫిర్యాదు లేకుండా ఆయన మాట విని ఆయన పిలుపుకు స్పందించాలి.

**జ్ఞాపకముంచుకోవలసిన వాక్య బాగాలు :-**
1 తిమోతి 4 : 12 “ నీ యౌవనమును బట్టి ఎవడును నిన్ను తృణీకరింపనియ్యకుము గాని, మాటలోను, ప్రవర్తనలోను, ప్రేమలోను, విశ్వసములోను, పవిత్రలోను, విశ్వాసులకు మాదిరిగా ఉండుము”.
2 తిమోతి 1 : 7 “ మన దేవుడు మనకు శక్తియు ప్రేమయు ఇంద్రియ నిగ్రహము గల ఆత్మనే యిచ్చెను గాని పిరికి తనము గల ఆత్మను ఇయ్యలేదు”.

**ధ్యానము కొరకైన లేఖన బాగాలు :-**

కీర్తనలు : 18 : 28-31, 23 : 1-6, యెషయా 41 : 10
మత్తయి 6 : 25-32, లూకా 12 : 22 - 29, ఆపోలకా 4 : 13,
ఫిలిప్పీ 4 : 6-7, హెబ్రీ 11 : 23-29.

**పాఠమునందలి ప్రశ్నలు :-**

1. మిద్యాను ప్రాంతములో మోషె ఏమి చేయుచుండెను ?
   (నిర్గమ 3 : 1)
2. దేవుని పర్వతమైన హోరేబుకు దగ్గరలో మోషె ఏమి చూశాడు ?
   (నిర్గమ 3 : 2 )
3. మంట పరిశోధనలో ఏమి చేయవలెనని మోషె నిర్ణయించుకొన్నాడు ?
   (నిర్గమ 3 : 2-3)
4. పొదలో నుండి మోషె అని పిలిచినది ఎవరు ?
   (నిర్గమ 3 : 4 దేవుడు)
5. మోషె పొద దగ్గరకు వచ్చినపుడు దేవుడు మోషెకు ఏమి చెప్పాడు ?
   (నిర్గమ 3 : 5)
6. దేవుడు ఎలాగు తన్ను తాను గుర్తు చేశాడు ?
   (నిర్గమ 3 : 6)
7. పొదలో నుండి మాట్లాడుచున్నపుడు మోషె ఏమి చేశాడు ? ఎందుకు ?
   (నిర్గమ 3 : 6)
8. దాస్యరికములోని తన ప్రజల యొక్క మొర్రను వినిన ఫలితంగా దేవుడు చేసిన వాగ్ధానము ఏమిటి?
   (నిర్గమ 3 : 7-8)
9. ఇశ్రాయేలు ప్రజల యొక్క ఏడుపును గురించి దేవుడు చెప్పినదేమిటి ?
   (నిర్గమ 3 : 7-9)
10. ప్రజల ఏడుపునకు స్పందనలో బాగంగా ఏమి చేయమని దేవుడు మోషెకు ఆజ్ఞాపించాడు ?
    (నిర్గమ 3 : 10)
11. ఐగుప్తునకు వెళ్ళుటకు మోషె చెప్పిన మొదటి అభ్యంతరము ఏమిటి ?
    (నిర్గమ 3 : 11)
12. మోషె అభ్యంతరానికి దేవుడిచ్చిన జవాబు ఏమిటి ?
    (నిర్గమ 3 : 12)
13. తన నామమును గూర్చి ఏమని ప్రజలకు ప్రకటించమని దేవుడు మోషెకు చెప్పాడు ?
    (నిర్గమ 3 : 14)
14. ఐగుప్తీయులతో వచ్చే సమస్యల గురించి ఏమి చేయుదునని దేవుడు వాగ్దానము చేశాడు ?
    (నిర్గమ 3 : 19-20)

15. ప్రజలను ఒప్పించడానికి దేవుని ప్రత్యక్షతను గూర్చి దేవుడు మోషెకు ఇచ్చిన గురుతు ఏమిటి ?
(నిర్గమ 4 : 3-4) (నిర్గమ 4 : 6-7)
16. దేవుడు అడిగిన దానిని తాను చేయలేదని మోషె చూపిన సాకు ఏమిటి ?
(నిర్గమ 4 : 10)
17. దానికి దేవుడు ఎలాగు సమాధానమిచ్చాడు ?
(నిర్గమ 4 : 11-12) (1 కొరింటీ 1 : 27)
18. తన బాధ్యత నుండి తప్పుకోవడానికి మోషె చెప్పిన చివరి సాకు ఏమిటి ?
(నిర్గమ 4 : 13)
19. మోషె యొక్క అవిశ్వాసము, అవిధేయతను బట్టి దేవుని యొక్క స్పందన ఏమిటి ?
(నిర్గమ 4 : 14)
20. ఇంకా దేవుడు తన కృపను మోషెకు చూపాడా ?
(నిర్గమ 4 : 14-16) (చూపాడు)

**<u>చర్చనీయాంశాలు :</u>**

1. దేవుడు తన పని కొరకు, తన వర్తమానాన్ని ప్రకటించుట దేవుడెవరిని వాడుకొన సమర్థుడనే విషయాన్ని గూర్చి మోషె మనకు భోధించునది ఏమిటి ?
(1 కొరింటీ 1 : 27-29)
2. సర్వశక్తిమంతుడైన దేవుని సముఖమునకు దగ్గరలో వున్నప్పుడు మన సహజ స్పందన ఏమిటి ?
(నిర్గమ 3 : 6)
3. బాదపడే ప్రజలను గూర్చి దేవుడు జాగ్రత్త తీసుకొంటాడా ?
(నిర్గమ 3 : 7-9)
4. తన ప్రజలు దాస్యరికములో వున్నప్పుడు వారి పట్ల దేవుని యొక్క అత్యవసర స్పందన ఏమిటి ?
(నిర్గమ 3 : 10)
5. మోషె అడిగినట్టుగా నేనైమైయున్నాను అనే ప్రశ్నకు కారణము ఏమిటి ? ఎందుకు మన పట్ల మనకు అనుమానము ?
(నిర్గమ 3 : 11)
6. ఏదో ఒక సాకుతో దేవుని పిలుపును తిరస్కరిస్తే జరిగే ఫలితము ఏమిటి ?
(నిర్గమ 4 : 13)
7. దేవుని పేరులో వున్న వ్యత్యాసము లేక భావము ఏమిటి ?
(నిర్గమ 3 : 14, ప్రకటన 1 : 4,8)
8. మోషె సాకునకు జవాబు ఇవ్వడములో బాగంగా "మానవునికి నోరు ఇచ్చినది ఎవరు? అని దేవుడు ప్రశ్న వేయడములోని అర్థము ఏమిటి ?
(నిర్గమ 4 :11 , కీర్తనలు 20 :7)
9. ఎందుకు మోషెపై దేవుడు కోపపడ్డాడు ?
(నిర్గమ 4 : 14)
10. దేవుని గురించి ఈ పాఠములో మనము నేర్చుకొనేది ఏమిటి ?

## 12. ఐగుప్తు నుండి నిర్గమనము

## నిర్గమ 5, 7 - 12

**నిర్గమ కాండము 5**

1. తరువాత మోషె అహరోనులు వచ్చి ఫరోను చూచి - ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా - అరణ్యములో నాకు ఉత్సవము చేయుటకు నా జనమును పోనిమ్మని ఆజ్ఞాపించుచున్నాడనిరి.
2. ఫరో - నేను అతని మాట విని ఇశ్రాయేలీయులను పోనిచ్చుటకు యెహోవా ఎవడు ? నేను యెహోవాను ఎరుగను, ఇశ్రాయేలీయులను పోనీయననెను.

**నిర్గమ కాండము 7**

10. కాబట్టి మోషే అహరోనులు ఫరో యొద్దకు వెళ్లి యెహోవా తమ కాజ్ఞాపించినట్లు చేసిరి. అహరోను ఫరో యెదుటను అతని సేవకుల యెదుటను తన కర్రను పడవేయగానే అది సర్పమాయెను.
11. అప్పుడు ఫరో తన విద్వాంసులను మంత్రజ్ఞులను పిలిపించెను. ఐగుప్తు శకున గాండ్రుకూడ తమ మంత్రముల చేత ఆలాగే చేసిరి.
12. వారిలో ప్రతివాడును తన కర్రను పడవేసినప్పుడు అవి సర్పమాయెను గాని అహరోను కర్ర వారి కర్రలను మ్రింగివేయగా
13. యెహోవా చెప్పినట్టు ఫరో హృదయము కఠినమాయెను గనుక అతడు వారి మాట వినకపోయెను.
14. తరువాత యెహోవా మోషెతో ఇట్లనెను - ఫరో హృదయము కఠినమైనది అతడు ఈ ప్రజలను పోనియ్యనొల్లడాయెను.
15. ప్రొద్దున నీవు ఫరో యొద్దకు వెళ్లుము, ఇదిగో అతడు ఏటిదరికి పోవును. నీవు అతనిని ఎదుర్కొనుటకు ఏటి యొడ్డున నిలిచి పాముగా చేయబడిన కర్రను చేతపట్టుకొని
20. యెహోవా ఆజ్ఞాపించినట్లు మోషె అహరోనులు చేసిరి. అతడు ఫరో యెదుటను అతని సేవకుల యెదుటను తన కర్రను పైకెత్తి ఏటి నీళ్లను కొట్టగా ఏటి నీళ్లన్నియు రక్తముగా మార్చబడెను.
21. ఏటిలోని చేపలు చచ్చెను. ఏరు కంపుకొట్టెను ; ఐగుప్తీయులు ఏటి నీళ్లు త్రాగలేక పోయిరి. ఐగుప్తు దేశమంతట రక్తము వుండెను.
22. ఐగుప్తు శకునగాండ్రు కూడా తమ మంత్రముల వలన అట్లు చేయగా యెహోవా చెప్పినట్లు ఫరో హృదయము కఠినమాయెను, అతడు మోషె అహరోనుల మాట వినకపోయెను.

**నిర్గమ కాండము 8**

1. యెహోవా ఏటిని కొట్టి యేడు దినములైన తరువాత యెహోవా మోషెతో ఇట్లనెను - నీవు ఫరో యొద్దకు వెళ్లి అతనితో నన్ను సేవించుటకు నా జనులను పోనిమ్ము
2. నీవు వారిని పోనియ్యనొల్లని యెడల ఇదిగో నేను నీ పొలిమేరలన్నిటిని కప్పల చేత బాధించెదను.
6. అహరోను ఐగుప్తు జలముల మీద తన చెయ్యి చాపెను ; అప్పుడు కప్పలు ఎక్కి వచ్చి ఐగుప్తు దేశమును కప్పెను.
7. శకునగాండ్రు కూడా తమ మంత్రముల వలన ఆలాగు చేసి ఐగుప్తు దేశము మీదికి కప్పలను రాజేసిరి.

8. అప్పుడు ఫరో మోషె అహరోనులను పిలిపించి - నాయొద్ద నుండి నా జనుల యొద్ద నుండి ఈ కప్పలను తొలగించుమని యెహోవాను వేడుకొనుడి, అప్పుడు యెహోవాకు బలి అర్పించుటకు ఈ ప్రజలను అగత్యాముగా పోనిచ్చెదననెను.

12. మోషె అహరోనులు ఫరో యొద్ద నుండి బయలు వెళ్లినప్పుడు యెహోవా ఫరో మీదికి రాజేసిన కప్పల విషయములో మోషె అతని కొరకు మొర పెట్టగా

13. యెహోవా మోషె మాట చొప్పున చేసెను. గనుక ఇండ్లలో నేమి వెలుపలనేమి పొలములలో నేమి కప్పలు ఉండకుండ చచ్చిపోయెను.

14. జనులు వాటిని కుప్పలుగా చేసినప్పుడు భూమి కంపుకొట్టెను.

15. ఫరో ఉపశమనము కలుగుట చూచి యెహోవా సెలవిచ్చినట్లు తన హృదయమును కఠినపరచుకొని వారి మాట వినక పోయెను.

16. అందుకు యెహోవా మోషెతో నీవు నీ కర్ర చాపి ఈ దేశపు ధూళిని కొట్టుము, అది ఐగుప్తు దేశమందంతటను పేలగునని అహరోనుతో చెప్పుమనగా వారు అట్లు చేసిరి.

17. అహరోను తన కర్రను పట్టుకొని చెయ్యి చాపి ఆ దేశపు ధూళిని కొట్టినప్పుడు పేలు మనుష్యుల మీదను జంతువుల మీదను ఉండెను. ఐగుప్తు దేశమందంతటను ఆ దేశపు ధూళి అంతయు పేలాయెను.

18. శకున గాండ్రు కూడ పేలను పుట్టించవలెనని తమ మంత్రముల చేత అట్లు చేసిరి. గాని అది వారి వలన కాకపోయెను. పేలు మనుష్యులు మీదను జంతువుల మీదను ఉండగా.

19. శకున గాండ్రు - ఇది దైవశక్తి అని ఫరోతో చెప్పిరి. అయితే యెహోవా చెప్పినట్లు ఫరో హృదయము కఠినమాయెను. అతడు వారి మాట వినకపోయెను.

<u>**నిర్గమ కాండము 11**</u>

1. మరియు యెహోవా మోషెతో ఇట్లనెను - ఫరో మీదికిని ఐగుప్తుమీదికిని ఇంకొక తెగులను రప్పించెదను. అటు తరువాత అతడు ఇక్కడ నుండి మిమ్మును పోనివచ్చును. అతడు మిమ్మును పోనిచ్చునపుడు ఇక్కడ నుండి మిమ్మును బొత్తిగా వెళ్లగొట్టును.

4. మోషె ఫరోతో ఇట్లనెను - యెహోవా సెలవిచ్చిన దేమనగా - మధ్యరాత్రి నేను ఐగుప్తు దేశములోనికి బయలు వెళ్లెదను.

5. అప్పుడు సింహాసనము మీద కూర్చున్న ఫరో తొలిపిల్ల మొదలుకొని తిరుగలి విసురుదాసి తొలిపిల్ల వరకు ఐగుప్తు దేశమందలి తొలి పిల్లలందరును - చచ్చెదరు ; జంతువులలోను తొలిపిల్లలన్నియు చచ్చును

6. అప్పుడు ఐగుప్తు దేశమందంత మహా ఘోష పుట్టును, అట్టి ఘోష అంతకు ముందు పుట్టలేదు, అట్టిది ఇక భూమి మీద వెలుగిచ్చుటకును పగటిని రాత్రిని ఏలుటకును వెలుగును చీకటిని వేరు మీదట పుట్టదు

7. యెహోవా ఐగుప్తీయులను ఇశ్రాయేలీయులను వేరు పరచునని మీకు తెలియుండునట్లు మనుష్యుల మీద గాని జంతువుల మీద గాని ఇశ్రాయేలీయులలో ఎవరి మీదనైనను ఒక కుక్కయు తన నాలుక ఆడించదు.

8. అప్పుడు నీ సేవకులైన వీరందరు నా యొద్దకు వచ్చి నాకు నమస్కారము చేసి - నీవును, నిన్ను ఆశ్రయించియున్న ఈ ప్రజలందరును బయలు వెళ్లుడని చెప్పుదురు. ఆ తరువాత నేను వెళ్లు దువనెను, మోషె అలాగు చెప్పి ఫరో యొద్దనుండి అత్యా గ్రహముతో వెళ్లిపోయెను.

**<u>నిర్గమ కాండము 12</u>**

21. కాబట్టి మోషె ఇశ్రాయేలీయుల పెద్దల నందరిని పిలిపించి వారితో ఇట్లనెను - మీరు మీ కుటుంబముల చొప్పున మందలో నుండి పిల్లను తీసికొని పస్కా పశువును వధించుడి
22. మరియు హిస్సోపు కుంచె తీసికొని పళ్లెములో నున్న రక్తములో దాని ముంచి ద్వార బంధపు పైకమ్మికిని రెండు నిలువు కమ్ములకును పళ్లెములోకి రక్తమును తాకింపవలెను. తరువాత మీలోనెవరును ఉదయము వరకుతన ఇంటి ద్వారము నుండి బయలు వెళ్లకుండదు.
23. యెహోవా ఐగుప్తీయులను హతము చేయుటకు దేశ సంచారము చేయుచు, ద్వారబంధువు పైకమ్మి మీదను రెండు నిలువు కమ్ములమీదను వున్న రక్తమును చూచి యెహోవా ఆ తలుపును దాటి పోవును ; మిమ్ము హతము చేయుటకు మీ యిండ్లలోనికి సంహరకుని చొరనియ్యడు
29. అర్ధరాత్రివేళ జరిగిన దేమనగా ; సింహాసనము మీద కూర్చున్న ఫరో మొదలుకొని చెరసాలలోనున్న ఖైదీ యొక్క తొలి పిల్ల వరకు ఐగుప్తు దేశమందలి తొలి పిల్లల నందరిని పశువుల తొలిపిల్లలనన్నిటిని యెహోవా హతము చేసెను.
30. ఆ రాత్రి ఫరోయు అతని సేవకులందరును ఐగుప్తీయులందరును లేచినప్పుడు వమును లేని ఇల్లు ఒకటైన లేకపోయినందున ఐగుప్తులో మహాఘోష పుట్టెను.
31. ఆ రాత్రివేళ ఫరో మోషె అహరోనులను పిలిపించి వారితో - మీరును ఇశ్రాయేలీయులను లేచి నా ప్రజల మధ్య నుండి బయలు వెళ్ళుడి ; మీరు చెప్పినట్లు పోయి యెహోవాను సేవించుడి.
32. మీరు చెప్పినట్లు మీ మందలను మీ పశువులను తీసికొని పోవుడి ; నన్ను దీవించుడని చెప్పెను.
33. ఐగుప్తీయులు - మనమందరము చచ్చిన వారమనుకొని తమ దేశములో నుండి ప్రజలను పంపుటకు త్వరపడి వారిని బల వంతము చేసిరి !
34. కాబట్టి ప్రజలు తమ పిండి ముద్దను తీసికొని అది పులియక మునుపే పిండి పిసుకు తొట్లలో దానిని మూటకట్టుకొని తమ భుజముల మీద పెట్టుకొని పోయిరి.
35. ఇశ్రాయేలీయులు మోషె మాట చొప్పున చేసి ఐగుప్తీయుల యొద్ద వెండి నగలను బంగారు నగలను వస్త్రములను అడిగి తీసికొనిరి.
36. యెహోవా ప్రజల యెడల ఐగుప్తీయులకు కటాక్షము కలుగచేసెను. గనుక వారు వారికి కావలసిన వాటిని ఇచ్చిరి. అట్లు వారు ఐగుప్తీయులను దోచుకొనిరి.

## 12. ఐగుప్తు నుండి నిర్గమము

## (నిర్గమ 5 : 7-12)

## ధ్యానాంశపు - ప్రశ్నావళి

**పరిచయం :** (INTRODUCTION) :- యాకోబు తన కుటుంబముతో సహా యేసేపుతోకలసి నివశించుటకు ఐగుప్తునకు వచ్చినప్పటి నుండి 430 సం॥రాలు గతించినవి (నిర్గమ 12 : 40-41) ఐగుప్తీయులు బానిసత్వములో వెట్టి చాకిరికి గురిచేసిరి కారణము వారిని ఎక్కువగా బాధించడము. వారి వెట్టి చాకిరిలో పెట్టిన మొరకు జవాబుగా ఫరో నుండి ఐగుప్తు నుండి వారికి విడుదల కలుగచేయడానికి దేవుడు మోషెను పంపాడు. ఏమైనప్పటికి, ఫరో తన మొండి వైఖరి వలన వారితో వెట్టి చాకిరి చేయుంచుకొనడములో ఆనందించాడు మరియు వారిని తిరస్కరించాడు వారు దేవుని ప్రజలుగా వారిని వదిలి వేశాడు. దేవుని ఎరుగని ఐగుప్తీయుల దాస్యరికము నుండి ఇశ్రాయేలీయులను విడిపించుటలో దేవుడు ఎంతో నమ్మకత్వాన్ని చూపాడు. పస్కా గొర్రె పిల్ల ద్వారా ఆయను ఏసును గుర్తు చేయుచున్నాడు. పస్కా గొర్రెపిల్ల ఇశ్రాయేలీయులకు విమోచన కలిగించినట్లు యేసుక్రీస్తు మనందరి పాప దాస్యము నుండి విడిపించే పస్కా గొర్రె పిల్లయై యున్నాడు.

**గురి, ఆశయాలు :** (GOALS) :-

**జ్ఞానము :** (KNOWLEDGE):-

దేవుడు సంపూర్ణ శక్తి గలవాడైయున్నాడు. ఆయనకు వ్యతిరేకంగా ఏ శక్తియు నిలబడదు అని గ్రహించుట
దేవుడు తన యొక్క తీర్పు వాగ్ధానాలు మరియు విడుదల కలుగచేయువాడని గుర్తించుట.
యేసు రక్తము ద్వారా మన పాపములను కడిగి చేయువాడు.

**తీరు, విధము :** (ATTITUDE) :-

ఆయన యొక్క కఠినమైన శిక్షకు గురగునట్లు కఠిన హృదయాలు కలిగియున్నారు. దేవుని వ్యతిరేకంగా చేసే పనిని బట్టి పశ్చాత్తాప పడుట. రక్షణ కొరకు పస్కా గొర్రె పిల్ల పట్ల విశ్వాసముంచుట.

**కార్యాలు :** (ACTIONS) :-

దేవుని చిల్లమునకు విధేయులగుట, కష్టాలలో సహనంగా వుండి దేవుడు చేసే దాని కొరకు ఎదురు చూచుట.

దేవుడు ఏమి చేయమని అడిగినా అది చేయడానికి విధేయులగుట.

**జ్ఞాపకముంచుకోవలసిన వాక్య బాగాలు :-**

రోమా 8 : 28 "దేవుని ప్రేమించువారికి అనగా ఆయన సంకల్పము చొప్పున పిలువబడిన వారికి, మేలు కలుగుటకై సమస్తమును సమ కూడి జరుగుచున్నదని యెరుగుదుము".

**ధ్యానము కొరకైన లేఖన బాగాలు :-**

కీర్తనలు : 22 : 4-5, యిర్మియా 18 : 1-10, యోహాను 1 : 29,
రోమా 9 : 14-21, 2 కొరింధీ 5 : 14-15, 17-19, ఎఫెసీ 1 : 7,
1 పేతురు 1 : 18-19, ప్రకటన 1 : 5-6

**<u>పాఠము నందలి ప్రశ్నలు :</u>**

1. ఐగుప్తు నుండి తన ప్రజలను విడిచి పెట్టమని మోషె, ఆహారోనులు అడిగినపుడు ఫరో ఏమి చెప్పాడు ?

    (నిర్గమ 5 : 2)

2. ఆహరోను తన కర్రను నేలపై పడవేసినపుడు అది సర్పంగా మారినపుడు ఏమి జరిగింది ?

    (నిర్గమ 7 : 11-12)

3. సర్పంగా మారిన సంఘటన ఫరో ఇశ్రాయేలీయులను పంపించడానికి కారణమాయెనా ?

    (నిర్గమ 7 : 13 )  (లేదు)

4. ఐగుప్తు పైకి దేవుడు పంపిన మొదటి రెండు తెగుళ్ళు ఏమిటి ?

    (నిర్గమ 7-8 అధ్యాయాలు)

5. ఫరో యొక్క మాంత్రికులు మోషె, అహరోనులు చేసినట్లు నీళ్లను రక్తముగా మార్చడము కప్పలను రప్పింప చేయడమును వారి మాంత్రిక విద్య వలన చేయగలిగారా ?

    (నిర్గమ 7-8 అధ్యాయాలు)  (చేయగలిగారు)

6. ఇది ఎలాగు ఫరోను ప్రభావితము చేసింది ?

    (నిర్గమ 7 : 22, 8:15)

7. మూడవ ఈగల తెగులుకు ఫరో యొక్క మాంత్రికులు ఎలా స్పందించారు ?

    (నిర్గమ 8 : 16-19)

8. ఐగుప్తు పైకి వచ్చిన ఆరవ తెగులు ఏమిటి ?

    (నిర్గమ 8-11 అధ్యాయాలు)

9. ఈ తెగుళ్ళు ఒక్కొక్క దానికి ఫరో ఎలా స్పందించాడు ?

    (నిర్గమ 8-11 అధ్యాయాలు)

10. ఫరో ఇశ్రాయేలీయులను పంపడము తరువాత ఐగుప్తు పైకి వచ్చిన చివరి తెగులు ఏమిటి ?

    (నిర్గమ 11వ అధ్యాయము) (తొలిచూలు కుమారులు సంహరణ)

11. సంహారపు దూతకు ఇశ్రాయేలీయుల ఆజ్ఞ ఏమిటి ?

    (నిర్గమ 12 : 1-11, 21-23)

12. చివరి తెగులు తొలిచూలు మగలు పిల్లలు సంహరించబడడమును బట్టి ఫరో యొక్క స్పందన ఏమిటి ?

    (నిర్గమ 12 : 31-33)

**<u>చర్చనీయాంశాలు :</u>**

1. దేవుడు ఎందుకు ఐగుప్తీయులను శిక్షించాడు ?
   (నిర్గమ 9 : 30 చూపండి)
2. దేవుని యొక్క తీర్పులో మన అనుభవము ఎలాగు వున్నది ?
3. ఇతర దేవతల కంటే మన దేవుని శక్తిని గూర్చి ఈ పాఠములో మనము ఏమి నేర్చుకొనగలము?
4. హృదయాలు కఠినమవ్వడానికి కారణాలు ఏమిటి ?
   (నిర్గమ 8 : 8, 15)
5. మన హృదయాలు ఎప్పుడు కఠినమవుతాయి ? దేవుడు ఎప్పుడు హృదయాలను కఠినపరుస్తాడు?
   (నిర్గమ 8 : 8, 15)
6. అవిశ్వాసి జీవితము ఎలాగు దాస్యమునకు అప్పగించబడుతుంది?
7. యేసుక్రీస్తు ద్వారా రక్షణకు నిర్గమ 12 : 21లోని పస్కా గొర్రెపిల్ల ఎలాగు ప్రతినిధిగా వున్నది ?
   (1 కొరింది 5 : 7, ఎఫెసీ 1 : 7), (1 పేతురు 1 : 18 -19, ప్రకటన 1 : 5-6)
8. క్రూరులైన ఐగుప్తీయుల నుండి దేవుడు తన ప్రజలకు విడుదల కలుగచేశాడు. విశ్వాసిగా మన జీవితములో క్రూరమైన పరిస్థితుల నుండి ఏ విధంగా దేవుడు విడుదల చేస్తాడు ?
   (గలతీ 5 : 1 చూడండి)

## 13. ఎర్ర సముద్రమును దాటుట

**నిర్గమ కాండము 14**

5. ప్రజలు పారిపోయినట్లు ఐగుప్తు రాజునకు తెలుపబడినప్పుడు ఫరో హృదయమును అతని సేవకుల హృదయమును ప్రజలకు విరోధముగా త్రిప్పబడి - మన మెందుకీలాగు చేసితిమి ? మన సేనలో ఉండకుండ ఇశ్రాయేలీయులను ఎందుకు పోనిచ్చితిమి అని చెప్పుకొనిరి.

6. అంతట అతడు తన రధమును సిద్ద పరచుకొని, తన జనమును తనతో కూడా తీసికొని పోయెను.

7. మరియు అతడు శ్రేష్టమైన ఆరువందల రధములను ఐగుప్తు రధములనన్నిటిని వాటిలో ప్రతిదాని మీద అధిపతులను తోడుకొని పోయెను.

8. యెహోవా ఐగుప్తు రాజైన ఫరో హృదయమును కఠిన పరపగా అతడు ఇశ్రాయేలీయులను తరిమెను. అట్లు ఇశ్రాయేలీయులు బలిమి చేత బయలు వెళ్ళు చుండిరి.

10. ఫరో సమీపించుచుండగా ఇశ్రాయేలీయులు కన్నులెత్తి ఐగుప్తీయులు తమ వెనుక వచ్చుట చూచి మిక్కిలి భయపడి యెహోవాకు మొర్ర పెట్టిరి.

11. అంతట వారు మోషెతో - ఐగుప్తులో సమాధులు లేవని ఈ యరణ్యములో చచ్చుటకు మమ్మును రప్పించితివా ? మమ్మును ఐగుప్తులో నుండి బయటికి రప్పించి మమ్మును ఇట్లు చేయనేల ?

12. మా జోలికి రావద్దు, ఐగుప్తీయులకు దాసులమగుదమని ఐగుప్తులో మేము నీతో చెప్పిన మాట యిదే గదా ! మేము ఈ అరణ్యమందు చచ్చుట కంటే ఐగుప్తీయులకు దాసుల మగుటయే మేలని చెప్పిరి.

13. అందుకు మోషె - భయపడుకుడి యెహోవా మీకు నేడు కలుగచేయు రక్షణను మీరు ఊరక నిలిచుండి చూడుడి : మీరు నేడు చూచిన ఐగుప్తీయులను ఇక మీదట మరి ఎన్నడును చూడరు.

14. యెహోవా మీ పక్షమున యుద్దము చేయును, మీరు ఊరకయే యుండవలెనని ప్రజలతో చెప్పెను.

15. అంతలో యెహోవా మోషెతో - నీవేల నాకు మొర పెట్టుచున్నావు ? సాగిపోవుడి అని ఇశ్రాయేలీయులతో చెప్పుము

16. నీవు నీ కర్రను ఎత్తి ఆ సముద్రము వైపు నీ చెయ్యి చాపి దాని పాయలుగా చేయుము అప్పుడు ఇశ్రాయేలీయులు సముద్రము మధ్యను ఆరిన నేలమీద నడిచి పోవుదురు

18. నేను ఫరో వలనను అతని రధముల వలనను అతిని గుర్రపు రౌతుల వలనను మహిమ తెచ్చుకొనునప్పుడు నేను యెహోవానని ఐగుప్తీయులు తెలిసికొందురనెను.

19. అప్పుడు ఇశ్రాయేలీయుల యెదుట సమూహమునకు ముందుగా నడిచిన దేవదూత వారి వెనుకకుపోయి వారిని వెంబడించెను ఆ మేఘ స్తంభము వారి యెదుట నుండి పోయి వారి వెనుక నిలిచెను.

20. అది ఐగుప్తీయుల సేనకు ఇశ్రాయేలీయుల సేనకు నడుమ ప్రవేశించెను ; అది మేఘము గనుక వారికి చీకటి కలిగెను గాని, రాత్రి అది వీరికి వెలుగిచ్చును గనుక ఆ రాత్రి అంతయు ఐగుప్తీయుల సేన ఇశ్రాయేలీయులను సమీపింపలేదు.

21. మోషె సముద్రమువైపు తన చెయ్యి చాపగా యెహోవా ఆ రాత్రి అంతయు బలమైన తూర్పు గాలి చేత సముద్రమును తొలగించి దానిని ఆరిన నేలగా చేసెను.

22. నీళ్ళు విభజింపబడుగా ఇశ్రాయేలీయులు సముద్రము మధ్యను ఆరిన నేలమీద నడిచిపోయిరి. ఆ నీళ్ళు వారి కుడి, యెడమ ప్రక్కలను వారికి గోడవలె నుండెను.
23. ఐగుప్తీయులను ఫరో గుర్రములును రథములును రైతులును వారిని తరిమి సముద్ర మధ్యమున చేరిరి.
24. అయితే వేకువ జామున యెహోవా ఆ అగ్ని మేఘమయమైన స్తంభము నుండి ఐగుప్తీయుల దండు వైపు చూచి ఐగుప్తీయుల దండును కలవరపరిచ
25. వారి రథ చక్రములు ఊడిపడినట్లు చేయగా వారు బహు కష్టపడి తోలుచుండిరి. అప్పుడు ఐగుప్తీయులు - ఇశ్రాయేలీయుల ఎదుట నుండి పారిపోదము రండి ; యెహోవా వారి పక్షమున మనతో యుద్ధము చేయుచున్నాడని చెప్పుకొనిరి.
26. అంతలో యెహోవా మోషెతో - ఐగుప్తీయుల మీదికిని వారి రథముల మీదికిని వారి రౌతుల మీదికిని నీళ్ళు తిరిగి వచ్చునట్లు సముద్రము మీద నీ చెయ్యి చాపుమనెను
27. మోషె సముద్రము మీద తన చెయ్యి చాపగా ప్రొద్దు పొడిచినప్పుడు సముద్రము అధిక బలముతో తిరిగి పార్లెను గనుక ఐగుప్తీయులు అది చూచి వెనుకకు పారిపోయిరి. అప్పుడు యెహోవా సముద్రము మధ్యను ఐగుప్తీయులను నాశము చేసెను.
28. నీళ్ళు తిరిగి వచ్చి ఆ రథములను రౌతులను వారి వెనుక సముద్రములోనికి వచ్చిన ఫరో యొక్క సర్వ సేవను కప్పివేసెను ; వారిలో ఒక్కడైనను మిగిలి యుండలేదు.
29. అయితే ఇశ్రాయేలీయులు ఆరిన నేలను సముద్రము మధ్యనున్నప్పుడు ఆ నీళ్ళు వారి కుడి యెడమ ప్రక్కలను గోడవలె నుండెను.
30. ఆ దినమున యెహోవా ఐగుప్తీయుల చేతిలో నుండి ఇశ్రాయేలీయులను రక్షించెను. ఇశ్రాయేలీయులు చచ్చిన ఐగుప్తీయులను సముద్ర తీరమున చూచిరి.
31. యెహోవా ఐగుప్తీయులకు చేసిన గొప్ప కార్యమును ఇశ్రాయేలీయులు భయపడి చూచిరి గనుక ఆ ప్రజలు యెహోవా యందును ఆయన సేవకుడైన మోషె యందును నమ్మకముంచిరి.

**<u>నిర్గమ కాండము 15</u>**

1. అప్పుడు మోషెయు ఇశ్రాయేలీయులను యెహోవాను గూర్చి ఈ కీర్తన పాడిరి - యెహోవాను గూర్చి గానము చేసెను ఆయన మిగుల అతిశయించి జయించెను గుర్రమును దాని రౌతును ఆయన సముద్రములో పడద్రోసెను.
2. యెహోవాయే నా బలము నా గానము ఆయన నాకు రక్షణయు ఆయెను. ఆయన నా దేవుడు ఆయనను వర్ణించెదను ఆయన నా పితరుల దేవుడు ఆయన మహిమనుతించెదను.
3. యెహోవా యుద్ధ శూరుడు యెహోవా అని ఆయనకు పేరు.
4. ఆయన ఫరో రథములను అతని సేనను సముద్రములో పడద్రోసెను అతని అధిపతులలో శ్రేష్ఠులు ఎర్ర సముద్రములో మునిగిపోయిరి.

## 13. ఎర్ర సముద్రమును దాటుట
## (నిర్గమ 14, 15 అధ్యాయాలు)
## ధ్యానాంశపు - ప్రశ్నావళి

**పరిచయం :** (INTRODUCTION) :- ఐగుప్తు 430 సం॥ల బానిసల విషయము పూర్తయిన తరువాత, ఫరో తప్పు చేసినట్లుగా నిర్ణయించుకొనెను. ఐగుప్తులో వెట్టి చాకిరి పని చేయు తన పనివారందరు దాటి పోవుటకు అనుమతి ఇచ్చెనని. ఇశ్రాయేలీయుల స్థానములో ఐగుప్తీయులు ఉండవలసియున్నది. అది వారికి అనుమతిగా లేదు. కావున మరలా ఇశ్రాయేలీయులను తీసుకొని రావలెనని ఫరో నిర్ణయించి ఇశ్రాయేలీయులను పట్టుకొనుటకు గాను ఫరో సైన్యమును పంపెను. ఫరో సైన్యము ఇశ్రాయేలీయును పట్టు కొనులుకు వెంటబడి తరుము చుండగా ఎర్ర సైన్యము అడ్డు వచ్చింది. అద్భుతంగా ఎర్ర సముద్రము పాయలైంది ఇశ్రాయేలీయులు సురక్షితముగా సముద్రమును దాటిరి. ఫరో సైన్యము కూడా దాటు చుండగా సముద్రము కలిసి పోవడము వలన ఫరో సైన్యము మునిగిపోయింది.

**గురి, ఆశయాలు :** (GOALS) :-

**జ్ఞానము :** (KNOWLEDGE) :-

అసాధ్యమైన పరిస్థితుల నుండి విడిపించగల శక్తి గల వాడను మన దేవుడు అని గ్రహించుట.

ఆయన రక్షకుడు, తన ప్రజల పక్షంగా ఆయన యుద్దము చేయువాడని గుర్తుంచుకొనుట.

**తీరు, విధము :** (ATTITUDE) :-

సముద్రమును రెండు పాయలుగా చేసిన దేవుని యందు విశ్వాసముంచుట ఆయన కొరకు నిలబడుట.

దేవుని శక్తియందు నమ్మకముంచుట.

**కార్యాలు :** (ACTIONS) :-

దేవుడు నిన్ను నడిపించునపుడు ఆయనను వెంబడించవలెను.

దేవుని యొక్క గొప్ప తనమును బట్టి, ఆయన యొక్క రక్షణను బట్టి ఆయనను స్తుతించవలయును.

**గుర్తుంచుకోవలసిన వాక్య బాగాలు :-**

కీర్తనలు 118 : 6-8 " యెహోవా నా పక్షమున నున్నాడు నేను భయపడును, నరులు నాకేమి చేయగలరు. యెహోవా నా పక్షము వహించి నాకు సహకారియై యున్నాడు. నా శత్రువుల విషయమైన నా కోరిక నేరవేరుట చేచెదను. మనుష్యులను నమ్ముకొనుట కంటే యెహోవాను ఆశ్రయించుట మేలు".

యెషయా 43 : 2 " నీవు జలములలో బడి దాటునప్పుడు నేను నీకు తోడై యుందును. నదులలో బడి వెళ్ళునపుడు అవి నీ మీద పొర్లి పారవు. నీవు అగ్ని మధ్యను నడుచునపుడు కాలిపోవు, జ్వాలలు నిన్ను కాల్చవు".

**ధ్యానము కొరకైన లేఖన బాగాలు :-**

ఎజ్రా 8 : 31, కీర్తనలు 91 : 118, సామెతలు 3 : 5 -6, యెష 43 : 1-4

**<u>పాఠము నందలి ప్రశ్నలు :-</u>**

1. ఫరో మరియు అతని ఉద్యోగస్తులు మనస్సు మార్చుకొని ఇశ్రాయేలీయులను పట్టుకొనుటకు గాను వెంబడించుటకు గల కారణము ఏమిటి ?

   (నిర్గమ 14 : 5)

2. ఇశ్రాయేలీయులను పట్టుకొనుటకు ఫరో ఎవరిని తీసుకొని వెళ్ళాడు ?

   (నిర్గమ 14 : 6-7)

3. ఐగుప్తీయులు తరుముట చూచి ఇశ్రాయేలీయులు ఏమి చేశారు ? ఎందుకు ?

   (నిర్గమ 14 : 10-12)

4. ఇశ్రాయేలీయులు భయపడుచున్నపుడు మోషే ఏమన్నాడు ?

   (నిర్గమ 14 : 13-14)

5. దేవుడు మోషేను ఏమి చేయమని చెప్పాడు ?

   (నిర్గమ 14 : 15)

6. ఇశ్రాయేలీయులను దేవుడు ఐగుప్తు సైన్యము నుండి ఎలా కాపాడాడు ?

   (నిర్గమ 14 : 19-20)

7. ఎలాగు ఇశ్రాయేలీయులు సముద్రమును దాటిరి ?

   (నిర్గమ 14 : 21-22)

8. ఐగుప్తు వారికి వ్యతిరేకంగా పోరాడి దేవుడు ఎలాగు ఇశ్రాయేలీయులను సంరక్షించాడు ?

   (నిర్గమ 14 : 24 -25)

9. దేవుడు ఇశ్రాయేలీయుల పక్షంగా యుద్ధం చేయడము చూసి ఐగుప్తీయులు ఏమన్నారు?

   (నిర్గమ 14 : 25)

10. ఐగుప్తీయులు ఎలాగు చనిపోయిరి ?

    (నిర్గమ 14 : 26 -28)

11. శక్తివంతమైన విడుదలకు ఇశ్రాయేలీయులు ఎలా స్పందించారు ?

    (నిర్గమ 14 : 31, 15 : 1-3)

12. వారు పాడిన పాట ఏమిటి ?

    (నిర్గమ 15 : 1-3)

**<u>చర్చనీయాంశాలు :</u>**

1. దేవుడెలాగు మన పక్షంగా యుద్ధము చేస్తాడు ?
   (నిర్గమ 14 : 14)
2. దేవుని మీద ఆధారపడడానికి మన స్వశక్తి మీద ఆధారపడుటకు మధ్య గల వ్యత్యాసము ఏమిటి?
3. దేవుడు రక్షించిన విధమును మనము మరచిపోవచ్చా ?
   (నిర్గమ 14 : 11-12)
4. సమస్యలు వచ్చినప్పుడు ఇశ్రాయేలీయుల వలె మనము భయపడవలెనా ?
   (నిర్గమ 14 : 10-13)
5. దేవుడు చేసిన అద్భుతాలను మన జీవితాలలో మనము ఏ విధంగా మర్చిపోతుంటాము ?
6. ఈ పాఠములో మోషె వలె ఎలాగు మనము విశ్వాసముంచగలము ?
   (నిర్గమ 14 : 13)
7. ఐగుప్తీయుల వలె ఎందరో దేవుని గురించి తెలియనివారు వున్నారు వారికి మనము ఎలాగు ఆయనను తెలియచేయగలం ?
   (నిర్గమ 14 : 18)
8. ఎందుకు దేవుడు కొన్ని సార్లు మన పట్ల కఠినంగా వ్యవహరిస్తాడు ?
9. ఫరో సైన్యము నుండి తప్పింపబడిన తరువాత ఇశ్రాయేలీయులు దేవుని విశ్వాసముంచారు. నీ జీవితము అద్భుతాలు జరగడము చూని నీవు దేవుని యందు విశ్వాసముంచుచున్నావా ?
10. మనస్తుతికి దేవుడు ఎందుకు యోగ్యుడు ?
   (నిర్గమ 15 : 1-3)
11. దేవుడు యుద్ధ సైనికుడని ఎలాగు ఈ పాఠము మనకు భోధించుచున్నది ?
   (నిర్గమ 15 :3)
12. ఇశ్రాయేలీయులను కాపాడిన దేవుడు నిన్ను కూడా కాపాడగలడని నమ్ముచున్నాడా ?

## 14. పది ఆజ్ఞలు - బంగారు దూడ

## నిర్గమ 24, 32

**నిర్గమ కాండము 24**

12. అప్పుడు యెహోవా మోషెతో ఇట్లనెను - నీవు కొండయొక్కి నా యొద్దకు వచ్చి అచ్చట నుండుము; నీవు వారికి బోధించునట్లు నేను వ్రాసిన ఆజ్ఞలను ధర్మశాస్త్రములను రాతి పలకలను నీకిచ్చెదననగా

15. మోషె కొండమీదికి ఎక్కినపుడు ఆ మేఘము కొండను కమ్మెను.

16. యెహోవా మహిమ సీనాయి కొండమీద నిలిచెను, మేఘము ఆరు దినములు దాని కమ్ముకొనెను; ఏడవ దినమున ఆయన ఆ మేఘములో నుండి మోషెను పిలిచినప్పుడు

17. యెహోవా మహిమ ఆ కొండ శిఖరము మీద దహించు అగ్నివలె ఇశ్రాయేలీయుల కన్నులకు కనబడెను.

18. అప్పుడు మెషె ఆ మేఘములో ప్రవేశించి కొండమీదికి ఎక్కెను. మోషె కొండ మీద రేయింబగళ్ళు నలుబది దినములుండెను.

**నిర్గమ కాండము 32**

1. మోషె కొండ దిగకుండ తడవు చేయుట ప్రజలు చూచినప్పుడు ఆ ప్రజలు అహరోను నొద్దకు కూడివచ్చి - లెమ్ము, మా ముందర నడుచుటకు ఒక దేవతను మా కొరకు చేయుము ఐగుప్తులో నుండి మమ్మును రప్పించిన ఆ మోషే అనువాడు ఏ మాయెనో మాకు తెలియదని అతనితో చెప్పిరి.

2. అందుకు అహరోను - మీ భార్యలను మీ కుమారులకు మీ కుమార్తెలకు చెవులనున్న బంగారు పోగులను తీసి నా యొద్దకు తెండని వారితో చెప్పగా,

3. ప్రజలందరు తమ చెవులనున్న బంగారు పోగులను తీసి అహరోను నొద్దకు తెచ్చిరి.

4. అతడు వారి యెద్ద వాటిని తీసికొని పాగరతో రూపమును ఏర్పరచి దానిని పోత పోసిన దూడగా చేసెను. అప్పుడు వారు - ఓ ఇశ్రాయేలూ, ఐగుప్తు దేశములో నుండి నిన్ను రప్పించిన నీ దేవుడు ఇదే అనిరి.

5. అహరోను అది చూచి దాని యెదుట ఒక బలి పీఠము కట్టించెను. మరియు అహరోను - రేపు యెహోవాకు పండుగ జరుగునని చాటింపగా,

6. మరునాడు వారు ఉదయమున లేచి దహన బలులను సమాధాన బలుల నర్పించిరి. అప్పుడు జమలు తినుటకును త్రాగుటకును కూర్చుండి ఆడుటకు లేచిరి.

7. కాగా యెహోవా మోషెతో ఇట్లనెను - నీవు దిగి వెళ్ళుము ; ఐగుప్తు దేశము నుండి నీవు రప్పించిన నీ ప్రజలు చెడిపోయిరి.

8. నేను వారికి నియమించిన త్రోవ నుండి త్వరగా తొలగిపోయి తమ కొరకు పోత పోసిన దూడను చేసికొని దానికి సాగిలపడి బలినర్పించి - ఓయి ఇశ్రాయేలు, ఐగుప్తు దేశము నుండి నిన్ను రప్పించిన నీ దేవుడు ఇదే అని చెప్పు కొనిరనెను.

9. మరియు యెహోవా ఇట్లనెను - నేను ఈ ప్రజలను చూచియున్నాను, ఇదిగో వారు లోబడునొల్లని ప్రజలు.

10. కావున నీవు ఊర కుండుము ; నా కోపము వారి మీద యుండును, నేను వారిని కాల్చివేసి నిన్ను గొప్ప జనముగా చేసెదనని మోషేతో చెప్పగా,

11. మోషే తన దేవుడైన యెహోవాను బ్రతిమాలుకొని - యెహోవా నీవు మహాశక్తి వలన బాహుబలము వలన ఐగుప్తు దేశములో నుండి రప్పించిన నీ ప్రజల మీద నీ కోపము మండనేల?

12. ఆయన కొండలలో వారిని చంపునట్లును భూమి మీద నుండి వారిని నశింపచేయునట్లును కీడు కొరకే వారిని తీసికొని పోయెనని ఐగుప్తీయులు ఏల చెప్పుకొనవలెను ? నీ కోపాగ్ని నుండి మళ్ళుకొని నీవు నీ ప్రజలకు ఈ కీడు చేయక దాని గూర్చి సంతాపపడుము.

13. నీ సేవకులైన అబ్రాహామును ఇస్సాకును ఇశ్రాయేలును జ్ఞాపకము చేసికొనుము నీవు వారితో - ఆకాశ నక్షత్రముల వలె మీ సంతానము అభివృద్ధి చేసి నేను చెప్పిన ఈ సమస్త భూమిని మీ సంతానమున కిచ్చెదననియు వారు నిరంతరము దానికి హక్కు దారులగుదురనియు వారితో నీతోడని ప్రమాణము చేసి చెప్పితివనెను.

14. అంతట యెహోవా తన ప్రజలకు చేసెదనని చెప్పిన కీడుని గూర్చి సంతాపపడెను.

15. మోషే శాసనములు గల రెండు పలకలను చేత పట్టుకొని కొండ దిగి వచ్చెను. ఆ పలకలు ఇరు ప్రక్కలను వ్రాయబడినవి ; అవి ఈ ప్రక్కను ఆ ప్రక్కను వ్రాయబడియుండెను.

16. ఆ పలకలు దేవుడు చేసినవి ; ఆ పలకల మీద చెక్కబడిన వ్రాత దేవుని చే వ్రాత.

19. అతడు పాళెమునకు సమీపింపగా, ఆ దూడను వారు నాట్యమాడుటను చూచెను. అందుకు మోషే కోపము మండెను ; అతడు కొండ దిగువను తన చేతులలో నుండి ఆ పలకలను పడవేసి వాటిని పగులకొట్టెను.

20. మరియు అతడు వారు చేసిన ఆ దూడను తీసికొని అగ్నితో కాల్చి పొడి చేసి నీళ్ల మీద చల్లి ఇశ్రాయేలీయుల చేత దాని త్రాగించెను.

21. అప్పుడు మోషే - నీవు ఈ ప్రజల మీదికి ఈ గొప్ప పాపము రప్పించునట్లు వారు నిన్ను ఏమి చేసిరని అహరోనును అడుగగా

22. అహరోను - నా యేలినవాడా, నీ కోపము మండ నియ్యకుము. ఈ ప్రజలు దుర్మార్గులను మాట నీ వెరుగుదువు.

23. వారు - మాకు ముందునడుచుటకు ఒక దేవతను చేయుము, ఐగుప్తులో నుండి మమ్మును రప్పించినవాడగు ఈ మోషే యే మాయెనో మాకు తెలియదనిరి.

24. అందుకు నేను - ఎవరి యొద్ద బంగారము ఉన్నదో వారు దానిని ఊడదీసి తెండని చెప్పితిని. నేను దాని అగ్నిలో వేయగా ఈ దూడ యాయెననెను.

25. ప్రజలు విచ్చలవిడిగా తిరుగుట మోషే చూచెను. వారి విరోధులలో వారికి ఎగతాళి కలుగునట్లు అహరోను విచ్చలవిడిగా తిరుగుటకు వారిని విడిచిపెట్టియుండును.

26. అందుకు మోషే పాళెము యొక్క ద్వారమున నిలిచి - యెహోవా పక్షమున నున్న వారందరు నా యొద్దకు రండి అనగా లేవీయులందరును అతని యొద్దకు కూడి వచ్చిరి.

27. అతడు వారిని చూచి - మీలో ప్రతివాడును తన కత్తిని తన నడుమున కట్టుకొని పాళెములో ద్వారము నుండి ద్వారమునకు వెళ్ళుచు, ప్రతివాడు తన సహోదరుని ప్రతివాడు తన చెలికానిని ప్రతివాడు తన పొరుగు వానిని చంపవలెనని ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా సెలవిచ్చుచున్నాడనెను.

28. లేవీయులు మోషె మాట చొప్పున చేయగా, ఆ దినమున ప్రజలలో ఇంచు మించు మూడు వేల మంది కూలిరి.

30. మరునాడు మోషె ప్రజలతో - మీరు గొప్ప పాపము చేసితిరి గనుక యెహోవా యొద్దకు కొండ ఎక్క వెళ్లెదను ఒక వేళ మీ పాపమునకు ప్రాయ చిత్తము చేయగలనేమో అనెను.

31. అప్పుడు మోషె యెహోవా యొద్దకు తిరిగి వెళ్లి అయ్యో యీ ప్రజలు గొప్ప పాపము చేసిరి. వారు బంగారు దేవతను తమ కొరకు చేసికొనిరి.

32. అయ్యో నీవు వారి పాపమును ఒక వేళ పరిహరించితివా ? లేని యెడల నీవు వ్రాసిన నీ గ్రంథములో నుండి నా పేరు తుడిచి వేయుమని బ్రతిమాలు కొనుచున్నాననెను.

33. అందుకు యెహోవా - యెవడు నా ఎదుట పాపము చేసెనో వాని నా గ్రంథములో నుండి తుడిచి వేయుదును.

34. కాబట్టి నీవు వెళ్లి నేను నీతో చెప్పిన చోటికి ప్రజలను నడిపింపుము. ఇదిగో నా దూత నీకు ముందుగా వెళ్ళును. నేను వచ్చు దినమున వారి పాపమును వారి మీదికి రపించెదనని మోషెతో చెప్పెను.

35. ఆహరోను కల్పించిన దూడను ప్రజలు చేయించినందున యెహోవా వారిని బాధపెట్టెను.

## 14. పది ఆజ్ఞలు - బంగారు దూడ
## (నిర్గమ కాండం 24, 32 అధ్యాయాలు)
## ధ్యానాంశపు - ప్రశ్నావళి

**పరిచయం :** (INTRODUCTION) :- ఐగుప్తు సైన్యము నుండి తప్పింపబడి ఎర్ర సముద్రమును దాటిన తరువాత దేవుడు వారిని ఎడారిలో గుండా నడిపించుచుండెను. పగలు మేగ స్థంభముగాను రాత్రి అగ్ని స్థంభముగాను వారికి తోడై యుండి నడిపించాడు. దేవుడు తన ప్రజలతో వున్నాడని ఇశ్రాయేలీయులు మరియు చుట్టూ వున్న దేశముల వారు స్పష్టంగా గ్రహించునట్లు అది జరిగెను. ఎక్కడైతే మోషె కాలుచున్న పొదను చూశాడో అక్కడికి అనగా సీనాయి కొండ యొద్దకు వచ్చినప్పుడు దేవునితో గడపటానికి మోషె పర్వతమున కెక్కి పోయెను. మరియు అక్కడ 40 దినాలు గడిపాడు. ఆ సమయములో దేవుడు మోషెకు ఇశ్రాయేలీయు కొరకు గాను ఆజ్ఞలను ఇచ్చియుండెను. అయితే వారు మోషె కొరకు ఎదురు చూడకుండా వారి చేతులతో దూడను తయారుచేసికొని ఇదే మనలను ఐగుప్తులో నుండి బయటకు రప్పించినది. అని దానిని ఆరాదించు చుండిరి. మోషె కొండ పై నుండి దిగి వచ్చి వారి పరిస్థితిని చూసి ఎంతో మనస్తాపము చెంది వారి పాప ప్రాయశ్చిత్తార్ధమై దేవునిని వేడుకొనెను. అదే విధంగా క్రీస్తు కూడా మానవులందరి పాప ప్రాయశ్చిత్తార్థమై తండ్రిని వేడుకొన్నాడు.

**గురి, ఆశయాలు :** (GOALS) :-

**జ్ఞానము :** (KNOWLEDGE):-

దేవుడున్నాడని, ఆయన పరిశుద్దుడని గుర్తించుట. ఆయన తన ప్రజల కొరకు తృష్ణ కలిగియున్నాడని గ్రహించుట, దేవుని నుండి తిరగి స్వప్టమును ఆరాదించడము ద్వారా పాపములో వున్నామని రూఢీయగుట. ఆయన ధర్మ శాస్త్రమును మరియు తన కుమారుడైన క్రీస్తును అనుగ్రహించియున్నాడని తెలుసుకొనుట.

**తీరు, విధము :** (ATTITUDE) :-

మానవ కల్పిత దేవుళ్ల కొరకు తలుపు తెరువక పశ్చాత్తాపముతో దేవుని కొరకు హృదయ ద్వారమును తీయుట.

స్వచిత్తమును ఆధారము చేసుకొనక దేవుని నీతి మత్వమును పొందు నిమిత్తము దేవుని చిత్త ప్రకారంగా చేయుట.

**కార్యాలు :** (ACTIONS):-

ప్రజలకు దేవుని వాక్యమును అందించుటలో సేవకుడైన నాయకునిగా ఉండుట. పాపము చేసిన వారి ప్రాయశ్చిత్తము కొరకు అవసరమైన దేవుని వాక్యమును అందించుట.

**జ్ఞాపకముంచుకోవలసిన వాక్య బాగాలు :-**

నిర్గమ 20 : 2-3 " నీ దేవుడైన యెహోవాను నేనే, నేనే దాసుల గృహమైన ఐగుప్తు దేశములో నుండి నిన్ను వెలుపలికి రప్పించితిని, నేను తప్ప వేరొక దేవుడు నీకు ఉండకూడదు".

**ధ్యానము కొరకైన లేఖన భాగాలు :-**

నిర్గమ 20 : 2-6, 34 : 14, కీర్తనలు 106 : 19-23, యెష 44 : 13-19,
యిర్మియా 10 : 1-6, 1 కొరింథీ 10 : 1-11, యాకోబు 4 : 4,
1 యెహాను 2 : 15 -17

**పాఠము నందలి ప్రశ్నలు :**

1. పర్వతము పైకి రమ్మని దేవుడు ఎందుకు మోషెను పిలిచాడు ?
   (నిర్గమ 24 : 12)
2. ఆజ్ఞలను వ్రాసి, జారీ చేసినది ఎవరు ?
   (నిర్గమ 24 : 12, 31 : 18, 32 : 16)
3. ఇశ్రాయేలీయు సీనాయి పర్వతము పై భాగమున దేనిని చూసిరి ?
   (నిర్గమ 24 : 15-17)
4. మోషె దేవునితో పాటు సీనాయి పర్వతము పైన ఎన్ని దినాలు ఉన్నాడు ?
   (నిర్గమ 24 : 18) (40 దినాలు)
5. మోషె సినాయి పర్వతము నుండి దిగి రావడము ఆలస్యమవుటను బట్టి ఇశ్రాయేలీయులు అహరోనుతో ఏమి చెప్పారు ?
   (నిర్గమ 32 :1)
6. ప్రజల యొక్క అభ్యర్ధన మేరకు అహరోను ఏమి చేశాడు ?
   (నిర్గమ 32 : 3-4) (బంగారు దూడను తయారుచేశాడు)
7. ఆ దూడనుద్దేశించి ఇశ్రాయేలీయులు ఏమన్నారు ?
   (నిర్గమ 32 : 4)
8. ప్రజలు బంగారు దూడను ఆరాదించుటను బట్టి అహరోను చేసిన ఆరోపణ ఏమిటి ?
   (నిర్గమ 32 : 5)
9. దూడను ఆరాదించినందుకు దేవుడు ఎలా స్పందించాడు ?
   (నిర్గమ 32 : 7-10)
10. ఇశ్రాయేలీయులనుద్దేశించి దేవుడు మోషెతో మాట్లాడినపుడు మోషె స్పందన ఏమిటి ?
    (నిర్గమ 32 : 11)
11. ఇశ్రాయేలీయులపై వచ్చే దేవుని శిక్ష విషయములో దేవుని యెదుట మోషె ఎలా ప్రాదేయపడ్డాడు?
    (నిర్గమ 32 : 11-13)
12. ప్రజలు దూడను తయారుచేయడం చూసి మోషె ఏమి చేశాడు?
    (నిర్గమ 32 : 19-20)
13. వారిని అట్టి ఘోర పాపములోనికి నడిపించినది ఎవరు ?
    (నిర్గమ 32 : 21) (అహరోను)

14. ఎందుకు ఈ దూడను తయారుచేశావు అని అడిగినందుకు అహరోను ఇచ్చిన సమాధానము ఏమిటి?

(నిర్గమ 32 : 22-24)

15. ఈ సమయములో ప్రజలు ఎలా నాట్యము ఆడారు?

(నిర్గమ 32 : 25)

16. 3000ల మంది ప్రజలు ఆ దినాన ఎలాగు చనిపోయారు ?

(నిర్గమ 32 : 25)

17. ప్రజల యొక్క అపరిశుద్ధతను పోగట్టడానికి మోషె ఎలాగు ప్రయత్నించారు?

18. ప్రజలను క్షమించుమని మోషె వేడుకొన్నప్పుడు దేవుడు ఎలాగు జవాబిచ్చాడు ?

(నిర్గమ 32 : 30-34)

**చర్చనీయాంశాలు :**

1. దేవుడు ఎందుకు మనకు పది ఆజ్ఞలు ఇచ్చాడు ?

(నిర్గమ 24 : 12)

2. దేవుని కోపము కలిగించుటకు ఏ విధంగా మనము విగ్రహాలను తయారు చేయుచున్నాము?

(నిర్గమ 32 : 10)

3. మన అవిధేయతకు గల కొన్ని మార్గాలు ఏమిటి ?

4. నేను రోషము గల దేవడను అని చెప్పాడు అనగా దాని అర్థమేమిటి ?

(నిర్గమ 20 : 5)

5. మానవ కల్పిత దేవతలు వారిని ఐగుప్తులో నుండి వెలుపలికి రప్పించారా ?

(నిర్గమ 32 : 7-9)

6. ఈ పాఠములోని అహరోను వలె మనమెలాగున్నాము ?

7. ఈ పాఠములోని మోషె వలె మనము ఉన్నామా ?

8. నీవు వ్రాసిన గ్రంథములో నుండి నా పేరు తుడిచి వేయుమని మోషె అన్నాడు ? ఆ పుస్తకము ఏమిటి?

(నిర్గమ 32 : 32, రోమా 9 : 3, 10 : 1 చూడండి)